అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 09-11-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 259

Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar

12 పేజీలు + టాబ్లాయిడ్ 8 పేజీలు | వెల : 6.50

కారు గుర్తు కే ఓటేద్దాం

జై తెలంగాణ! జై జై తెలంగాణ!

తెలంగాణకు హరిత హారం | రైతుబంధు | రైతు బీమా | మిషన్ కాకతీయ

ధాన్యం కొనుగోలు | పంట రుణ మాఫీ | ఆసరా పెన్షన్లు | దళిత బంధు | డబుల్ బెడ్రూం ఇండ్లు | అమ్మ ఒడి | భరోసా కేంద్రాలు

ఆరు కిలోల సన్న బియ్యం | గొర్రెల పంపిణి పథకం | చేప పిల్లల పంపిణి | కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు | నేతన్న బీమా

బంజారా భవన్ | షీ టీమ్స్ | అన్నపూర్ణ కాంటీన్లు (రూ. 5 భోజనం) | కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ | బతుకమ్మ చీరలు, రంజాన్ & క్రిస్మస్ కానుకలు

ఆదివాసీ భవన్ | వైకుంఠధామాలు | కంటి వెలుగు | బస్తీ దవాఖానలు | పల్లె దవాఖానలు | ఆరోగ్య లక్ష్మి

కేసీఆర్ కిట్లు | 36 ఎస్ఆర్‌డిపి ప్రాజెక్టులు | ప్రతి జిల్లాకు 1 ప్రభుత్వ మెడికల్ కాలేజీ | ధరణి | హైదరాబాద్ మెట్రో రైల్

మేడారం జాతర, బతుకమ్మ, బోనాలు - రాష్ట్ర పండుగలుగా గుర్తింపు | టీఎస్ఐపాస్ | మన ఊరు – మన బడి | రెసిడెన్షియల్ పాఠశాలలు

ముఖ్యమంత్రి అల్పాహార పథకం | తెలంగాణ విదేశీవిద్య స్కాలర్‌షిప్‌లు | పట్టణ ప్రగతి | పల్లె ప్రగతి | టీఎస్‌బీపాస్

పోడు భూములకు పట్టాలు | ఎస్టీ రిజర్వేషన్లు 10%కి పెంపు | గ్రామపంచాయతీలుగా తండాలు | టీ - ప్రైడ్

24x7 కరెంటు | అర్బన్ ఫారెస్ట్ పార్కులు | పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ | తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం | డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం

మిషన్ భగీరథ | టీ - సాట్ | 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు | తెలంగాణ డయాగ్నొస్టిక్స్

125 అడుగుల అంబేద్కర్ విగ్రహం | మాతా శిశు ఆసుపత్రులు | ఎస్ఎన్‌డిపి

ప్రపంచ వ్యాక్సిన్ రాజధాని | సమీకృత వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్లు

చేనేత మిత్ర | యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం

దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానం | టీ హబ్ | టీ ఫైబర్

అమరవీరుల స్థూపం | ద్వితీయ శ్రేణి నగరాల్లో ఐటీ టవర్లు

హైదరాబాద్ ఫార్మా సిటీ | టీఎస్ఐసి | టీ వర్క్స్ | ఎస్‌టిపి లు

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ | వీ హబ్ | రిచ్



తొమ్మిదేండ్లు ప్రగతిపథంలో ముందుకు నడిచినం..
వెనకడుగు వేయకుండా ఇప్పుడూ ముందుకే నడుద్దాం..
అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దాం.

నిజమైన సంక్షేమం కొరకు ఈ కృషిని కొనసాగనిద్దం.

మెడికల్ డివైసెస్ పార్క్ | టాస్క్ | ఇమేజ్ టవర్ | పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ | సీడ్ పార్క్, బండ మైలారం | హైదరాబాద్ – ఏఐపిహెచ్ వరల్డ్ గ్రీన్ సిటీ - 2022

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ | అపారెల్ పార్క్, సిరిసిల్ల | మెగా ఫుడ్ పార్క్ , బుగ్గపాడు | భారతదేశపు టెక్నాలజీ, ఆవిష్కరణల రాజధాని | లాజిస్టిక్స్ పార్క్ , బాటసింగారం

మడికొండ టెక్స్‌టైల్ పార్క్ , వరంగల్ | ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్స్ | ఏరోస్పేస్ పార్క్ , ఆదిభట్ల | రైస్ బౌల్ ఆఫ్ ఇండియా | పచ్చదనం పెంపులో దేశంలోనే నెంబర్ 1

హైదరాబాద్ - ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్ (ఆర్బర్ డే ఫౌండేషన్) | గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ , దండు మల్కాపూర్ | అత్యధిక తలసరి విద్యుత్ వినియోగం ఉన్న రాష్ట్రం

అత్యధిక GSDP వృద్ధి రేటు కలిగిన రాష్ట్రం | అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రం | ఐదు తెలంగాణ నిర్మాణాలకు గ్రీన్ ఆపిల్ అవార్డులు | EoDBలో 3వ స్థానంలో తెలంగాణ

టాయ్స్ పార్క్ | దేశ GDPకి అత్యధిక తలసరి సహకారం | దేశంలోనే 2వ అతిపెద్ద పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిదారు

హైదరాబాద్ - దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరం - మెర్సెర్ సంస్థచే వరుసగా 5 సార్లు ఎంపిక

లైఫ్ సైన్సెస్ హబ్ ఆఫ్ ఇండియా | 100% ODF గ్రామాలు | భారతదేశంలో అత్యుత్తమ గ్రామీణ అభివృద్ధి నమూనా

కారు గుర్తు కే ఓటెయ్యండి

భారత రాష్ట్ర సమితి



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 61,200	▼	160
22 క్యారెట్లు	- 56,100	▼	150
కిలో వెండి	- 76,500	▼	1000



చికెన్ ధరలు హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 99
రిటైల్ (లైవ్)	రూ. 121
స్కిన్‌తో	రూ. 175
స్కిన్‌లెస్	రూ. 200

నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ నామినేషన్

నవతెలంగాణ బ్యూరో -హైదరాబాద్

గజ్వేల్, కామారెడ్డి రెండు చోట్ల నేడు బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 10:45కు ఎరవెల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి ఛాపర్లో బయలుదేరి 10.55కు గజ్వేల్ టౌన్ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ దగ్గర ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌పై ల్యాండింగ్ అవుతారు. అనంతరం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. మధ్యాహ్నం 1:40 గంటలకు కామారెడ్డికి బయలుదేరుతారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల మధ్య కామారెడ్డిలో రెండు నామినేషన్ సెట్లను వేయనున్నారు. అనంతరం సాయంత్రం కామారెడ్డిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి సీఎం ప్రసంగించనున్నారు.

బిజినెస్

అదానీ కొలంబో ప్రాజెక్టుకు అమెరికా నిధులు

- డీఎఫ్‌సీ నుంచి రూ.4600 కోట్లు


న్యూఢిల్లీ : అదానీ గ్రూపు శ్రీలంకలో చేపడుతున్న పోర్ట్ ప్రాజెక్టుకు అమెరికన్ సంస్థ భారీగా నిధులు అందించనుంది. కొలంబోలోని అదానీ సంస్థ అభివృద్ధి చేస్తోన్న నౌకాశ్రయానికి 533 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.4600 కోట్లు) రుణం ఇవ్వడానికి ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీఎఫ్‌సీ) ముందుకు వచ్చింది. శ్రీలంకకు చెందిన జాన్ కీల్స్ హోల్డింగ్స్, శ్రీలంక పోర్ట్స్ అథారిటీ కలిసి 'కొలంబో వెస్ట్ ఇంటర్నేషనల్ టెర్మినల్, అదానీ పోర్ట్స్ కన్సారియంగా ఏర్పాడి ఈ పోర్టును అభివృద్ధి చేస్తున్నాయి. అదానీ గ్రూప్ చేపట్టిన ఓ ప్రాజెక్టుకు అమెరికా నిధులు రావడం ఇదే తొలిసారి.

కావేరి సీడ్స్‌కు బంఫర్ లాభాలు

హైదరాబాద్ : ప్రముఖ విత్తన కంపెనీ కావేరీ సీడ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 13.77 శాతం వృద్ధితో రూ.96.12 కోట్ల రెవెన్యూ సాధించినట్లు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.84.40 కోట్ల రెవెన్యూ ప్రకటించింది. ఇదే సమయంలో రూ.2.72 కోట్లుగా ఉన్న నికర లాభాలు.. గడిచిన క్యూ2లో 2.94 రెట్లు పెరిగి రూ.10.72 కోట్లకు చేరాయి. 2023-24 తొలి ఆరు మాసాల్లో కంపెనీ రెవెన్యూ 5.75 శాతం పెరిగి రూ.863.42 కోట్లుగా.. 14.45 శాతం వృద్ధితో రూ.278.56 కోట్ల లాభాలు ఆర్జించింది. అన్ని రకాల ప్రధాన విత్తన విభాగాల్లో మెరుగైన వృద్ధిని సాధించామని కావేరీ సీడ్స్ సీఎండీ జీవి భాస్కర్ రావు పేర్కొన్నారు.

kaveri seeds

లివ్‌ఎస్‌పైటికి రూ.37 కోట్ల నిధులు



హైదరాబాద్ : కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ ఆధారిత సాఫ్ట్‌వేర్ సంస్థ లివ్‌ఎస్‌పైటి విజయవంతంగా తాజాగా మరో 2.5 మిలియన్ డాలర్లు సమీకరించడం ద్వారా మొత్తంగా రూ.4.5 మిలియన్ డాలర్ల నిధులు అందుకున్నట్లయ్యిందని వెల్లడించింది. ఈ నిధులు అమెరికా కేంద్రంగా పని చేస్తున్న ఎస్‌వి క్వాడ్ అండ్ ఇన్వెంటస్ కాపిటల్‌ను పొందినట్లు పేర్కొంది. ఈ నిధులతో మరింత విస్తరణ చేపట్టనున్నట్లు వెల్లడించింది. ఈ పెట్టుబడులు నిర్మాణ రంగంలోని తమ సాఫ్ట్‌వేర్ సంస్థ విలువను ప్రతిబింబిస్తున్నాయని లివ్‌ఎస్‌పైటి సిఇఒ కార్తిక్ తుము పేర్కొన్నారు.

భారత్‌లో ఎలన్ మస్క్ ఇంటర్నెట్ సేవలకు అనుమతి..!

న్యూఢిల్లీ : టెస్లా, ట్విట్టర్ అధినేత ఎలన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించే స్టార్ లింక్‌కు భారత్‌లో త్వరలోనే అనుమతులు లభించే అవకాశం ఉందని సమాచారం. దేశంలో శాటిలైట్ ఆధారిత వాయిస్, డేటా కమ్యూనికేషన్ సేవల ప్రారంభం కోసం స్టార్ లింక్ ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తోంది. ఆసంస్థ కేంద్రానికి సమర్పించిన డేటా స్టోరేజీ, ట్రాన్స్‌ఫర్ వంటి అంశాల్లో స్టార్ లింక్ ఇచ్చిన వివరణలకు ప్రభుత్వం సంతృప్తి చెందిందని రిపోర్టులు వస్తున్నాయి. స్టార్ లింక్‌కు ఒకవేళ అనుమతులు మంజూరు అయితే రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ సంస్థలు త్వరలో అందించనున్న శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు తీవ్ర పోటీ నెలకొననుంది.

యమహా వాహనాలపై దీపావళి డిస్కౌంట్లు

న్యూఢిల్లీ : ప్రముఖ ద్విచక్ర వాహన కంపెనీ యమహా మోటార్ ఇండియా దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు ప్రకటించింది. తమ 150సిసి ఎఫ్‌జడ్ శ్రేణీ, 125సిసి ఎఫ్‌ఎల్ హైబ్రిడ్ స్కూటర్లపై తగ్గింపును కల్పిస్తున్నట్లు పేర్కొంది. మోటార్ సైకిళ్లపై రూ.3వేల నుంచి రూ.5వేల వరకు డిస్కౌంట్‌ను, స్కూటర్లపై రూ.3,000 రాయితీని ఇస్తున్నట్లు వెల్లడించింది.

కెనన్ నుంచి కొత్త లెన్స్..

న్యూఢిల్లీ: కెనన్ తన ఉత్పత్తుల పోర్టుపోలియోను మరింత విస్తరించింది. తాజాగా ఆర్‌ఎఫ్ మౌంట్‌లో ప్రొఫెషనల్ స్టాండర్డ్ జూమ్ కలిగిన ఆర్‌ఎఫ్24-105ఎంఎం ఎఫ్/2.8ఎల్ ఐఎస్ యుఎస్‌ఎం జడ్‌ను విడుదల చేసింది. దీని ధరను రూ.2,95,495గా నిర్ణయించింది. ఫోకల్ లెంత్ 24-105 ఎంఎంగా ఉంది. మరో మోడల్ అల్ట్రా వైడ్ ఆంగల్ జూమ్ కలిగిన ఆర్‌ఎఫ్-ఎస్10-18ఎంఎం ఎఫ్/4.5-6.3 ఐఎస్ ఎస్‌టిఎంను కెనన్ విడుదల చేసింది. దీని ధరను రూ.33,595గా ప్రకటించింది.

పసిడి రూ.63 వేలకు చేరొచ్చు

- మోతిలాల్ ఓస్వాల్ అంచనా

ముంబయి : మధ్యస్థ కాలానికి భారత్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ.63,000కు చేరవచ్చని మోతిలాల్ ఓస్వాల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ఓ రిపోర్ట్‌లో అంచనా వేసింది. ఇందులో దీర్ఘకాల పెట్టుబడులకు సరైన సమయమని పేర్కొంది. భౌగోళిక ఆందోళనల కు తోడు సెంట్రల్ బ్యాంక్‌ల మానిటరీ పాలసీల కఠినతరంతో బంగారం ధరలు పెరగొచ్చని పేర్కొంది. రష్యా-ఉక్రెయిన్ ఉద్రిక్తలకు తోడు తాజాగా ఇజ్రాయిల్- హమాస్ ఆందోళనలు పసిడి ప్రియం కావడానికి దోహదం చేయనున్నాయని విశ్లేషించింది. అంతర్జాతీయంగా ఈ ఏడాది ప్రారంభంలో ఒక్క ఔన్స్ పసిడి 2,070 డాలర్ల గరిష్ట స్థాయికి చేరి.. మరో దశలో 1,800 డాలర్ల కనిష్ట స్థాయి వద్ద నమోదై.. ప్రస్తుతం 2,000 డాలర్లుగా పలుకుతుందని పేర్కొంది. బుధవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.160 తగ్గి రూ.61,200గా పలికింది.

కన్సల్టెన్సీల చేతికి కీలక ప్రాజెక్టులు

ఔట్‌సోర్సింగ్‌కు 500 కోట్ల విలువైన పనులు

- మోడీ ప్రభుత్వ నిర్వాకం
- 16 మంత్రిత్వ శాఖలదీ ఇదే తీరు

న్యూఢిల్లీ : నరేంద్ర మోడీ ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు గడచిన ఐదు సంవత్సరాల కాలంలో ఐదు వందల కోట్ల రూపాయల విలువైన కీలక ప్రాజెక్టులను కన్సల్టెన్సీలకు అప్పగించి చేతులు దులుపుకున్నాయి. కేంద్రంలోని 16 మంత్రిత్వ శాఖలు, విభాగాలు పరిపాలనకు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను ప్రముఖ బహుళజాతి కన్సల్టెన్సీ సంస్థలకు కట్టబెట్టాయని 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక తెలిపింది. సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన రికార్డులను పరిశీలించిన ఈ పత్రిక వాస్తవాలను బయటపెట్టింది.

2017 ఏప్రిల్ నుండి గత సంవత్సరం జూన్ వరకూ ప్రైస్‌వాటర్-హౌస్‌కూపర్స్ (పీడబ్ల్యూసీ), డెలాయిట్ టచ్ తోమత్సు లిమిటెడ్, ఎర్నస్ట్ అండ్ యంగ్ గ్లోబల్ లిమిటెడ్, కేపీఎంజీ ఇంటర్నేషనల్ లిమిటెడ్, అమెరికాకు చెందిన మెకిన్సే అండ్ కంపెనీలకు వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థలు రూ.500 కోట్ల విలువైన 308 కన్సల్టెన్సీ ప్రాజెక్టులు ఇచ్చాయని ఆ పత్రిక వివరించింది. కేంద్ర ప్రభుత్వంలో 59 మంత్రిత్వ శాఖలు ఉండగా వాటిలో 16 శాఖలు, వాటి ఆజమాయిషీలోని 50 సంస్థలు ఈ ప్రాజెక్టులను కన్సల్టెన్సీలకు అప్పగించాయి. వీటిలో పెట్రోలియం-సహజవాయువు, గ్రామీణాభివృద్ధి, పాలనా పరమైన సంస్కరణలు-ప్రజా ఫిర్యాదులు, పరిశ్రమలు-అంతర్గత వాణిజ్య అభివృద్ధి, బొగ్గు, ఎలక్ట్రానిక్స్-ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆరోగ్యం-కుటుంబ సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి -ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, రక్షణ, పౌర విమాన యానం, ప్రభుత్వ రంగ సంస్థలు, సంప్రదాయేతర ఇంధన వనరులు, విద్యుత్, రోడ్డు రవాణా- రహదారులు, పర్యావరణం, అడవులు - వాతా వరణ మార్పు, పర్యాటకం వంటి మంత్రిత్వ శాఖలు, విభాగాలు ఉన్నాయి.



ఏ కంపెనీకి ఎంత?

ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టులు పొందిన బడా కంపెనీల్లో అత్యధికంగా లబ్ధి పొందిన సంస్థ పీడబ్ల్యూసీ. ఇది రూ.156 కోట్ల విలువైన 92 కాంట్రాక్టులు సంపాదించింది. డెలాయిట్ కంపెనీ రూ.130.13 కోట్ల విలువైన 59 పనులు చేసింది. అయితే ఈ కాంట్రాక్టుల్లో నాలుగు కాంట్రాక్టులకు సంబంధించిన సొమ్ము వివరాలు తెలియలేదు. ఇక ఈ అండ్ వై సంస్థ రూ.88.05 కోట్ల విలువైన 87 కాంట్రాక్టులు దక్కించుకోగా వాటిలో ఐదింటికి సంబంధించిన సొమ్ము వివరాలు అందలేదు. కేపీఎంజీ కంపెనీ రూ.68.46 కోట్ల విలువైన 66 కాంట్రాక్టులు పొందింది. వీటిలో ఐదు కాంట్రాక్టులకు సంబంధించిన వివరాలు తెలియ లేదు. మెకిన్సే సంస్థ రూ.50.09 కోట్ల విలువైన మూడు కాంట్రాక్టులు చేజిక్కించు కుంది. పెట్రోలియం మంత్రిత్వ శాఖ, దాని పరిధిలోని నాలుగు పీఎస్‌యూల నుండి పెట్రోలియం రంగం అత్యధిక కాంట్రాక్టులు సంపాదించింది. వీటి విలువ రూ.170 కోట్లు. విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన తొమ్మిది సంస్థలు బహుళ జాతి కన్సల్టెన్సీ కంపెనీలకు రూ.166.41 కోట్ల విలువైన కాంట్రాక్టులు ఔట్‌సోర్సింగ్ ఇచ్చింది. ఆర్‌టీఐ చట్టంలోని 'వాణిజ్య రహస్యం' అనే కారణం చూపి సమాచారం అందించేందుకు ప్రభుత్వ రంగంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిరాకరించింది.

పర్యాటక మంత్రిత్వ శాఖ తన 'స్వదేశ్ దర్శన్ ఇనిషియేటివ్'లో భాగంగా కనీసం రూ.18 కోట్ల విలువైన పనిని ఒక్క ఈ అండ్ వై సంస్థకే అప్పగించింది. ఇదిలావుంటే నిటి ఆయోగ్ 2019-2021 మధ్య ఏడు కాంట్రాక్టుల్ని ఔట్‌సోర్సింగ్‌కు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ పథకాలను మదింపు చేసేందుకు ఇచ్చిన ఈ కాంట్రాక్టుల విలువ రూ.17.43 కోట్లు.



2015 నుండే ప్రారంభం

2015 నుండే నరేంద్ర మోడీ ప్రభుత్వం కన్సల్టెంట్లకు పనులు అప్పగించడం మొదలు పెట్టిందని అప్పట్లో పత్రికలు వార్తలు అందించాయి. మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్మార్ట్ సిటీస్, స్వచ్ఛ భారత్, స్కిల్ డెవల ప్‌మెంట్ వంటి కార్యక్రమాల కోసం కేంద్ర ప్రభుత్వం కన్సల్టెన్సీ సంస్థలకు కాంట్రాక్టులు కట్టబెట్టింది. ఈ సంస్థలకు మార్చితో అంతమైన సంవత్సరంలో రూ.500 కోట్లు ఫీజుగా సమర్పించారని సీనియర్ కన్సల్టెంట్లను ఉటంకిస్తూ 'ఎకనమిక్ టైమ్స్' పత్రిక 2015 జూలైలో తెలిపింది. సంవత్సర కాలంలో ప్రభుత్వ సంస్థలు ఇచ్చే కాంట్రాక్టుల విలువ రూ.750 కోట్లకు చేరుతుందని వారు అంచనా వేశారు. దాదాపు అన్ని ప్రభుత్వ ప్రాజెక్టులకు కన్సల్టెంట్లను ఏదో ఒక దశలో నియమించారు. కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ ఇదే తంతు కొనసాగింది.

ఎథిక్స్ కమిటీ సమావేశాన్ని వాయిదా వేయండి

9న అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్

- కమిటీ చైర్మెన్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ
- ప్రతిపక్ష సభ్యులు అసమ్మతి నోటు
- ఎవరూ లేనప్పుడు ముసాయిదా ఆమోదానికి యత్నం: మహువా
- కమిటీ ముసాయిదా నివేదిక ఏదీ సభ్యులకు అందలేదు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

టీఎంసీకి చెందిన మహువా మొయిత్రాపై 'క్యాష్ ఫర్ క్వెరీ' ఆరోపణలపై విచారణ చేస్తున్న లోక్‌సభ ఎథిక్స్ కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ ఎంపీ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, నవంబర్ 9న జరగాల్సిన తదుపరి సమావేశాన్ని వాయిదా వేయాలని కోరారు. ఈ మేరకు ప్యానెల్ చైర్మెన్ వినోద్ సోంకర్‌కు లేఖ ఆయన రాశారు.



నవంబర్ 9న అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేయబోతున్నానని, తదుపరి సమావేశాన్ని రీషెడ్యూల్ చేయాలని లేఖలో అభ్యర్థించారు. ఎథిక్స్ కమిటీ సమావేశం నవంబర్ 7న నిర్వహించాలని తొలుత షెడ్యూల్ చేశారు. అయితే దాన్ని 9కి వాయిదా వేశారు. కనుక తాను అదే రోజు నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో సమావేశ తేదీని మరో రోజుకు మార్చాలని కోరారు.

ఎవరూ లేనప్పుడు ముసాయిదా ఆమోదానికి ప్రయత్నం: మహువా

కాంగ్రెస్ సభ్యుడిని సమావేశానికి దూరంగా ఉంచి, నివేదికను మెజారిటీతో ఆమోదించడానికి కమిటీ సమావేశాన్ని వాయిదా వేసినట్లు టీఎంసీ ఎంపీ మహువా పేర్కొన్నారు. కమిటీ ముసాయిదా నివేదిక ఏదీ సభ్యులకు అందజేయలేదని, మెజారిటీతో నివేదికను ఆమోదించేందుకు బీజేపీ నేతలు తమ హాజరయ్యేలా అనువైన రోజు నాడే సమావేశం నిర్వహిస్తున్నారని ఆమె విమర్శించారు. "కాంగ్రెస్ ఎంపీ నామినేషన్ తేదీ రోజున సమావేశం నిర్వహిస్తే, ఆయన సమావేశానికి హాజరుకాలేరు" అని మహువా పేర్కొన్నారు.

ప్రతిపక్ష సభ్యుల అసమ్మతి నోటు

ప్రతిపక్ష సభ్యులు కమిటీకి అసమ్మతి నోట్లు సమర్పించాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వి.వైతిలింగం అసమ్మతి నోట్లు సమర్పించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

బీఎస్పీ ఎంపీ డానిష్ అలీ కూడా తన అసమ్మతి నోట్‌ను సమర్పించనున్నారు. 15 మంది సభ్యుల కమిటీలో బీజేపీ నుంచి ఏడుగురు, కాంగ్రెస్ నుంచి ముగ్గురు, బీఎస్పీ, శివసేన, వైసీపీ, సీపీఎం, జేడీయూ నుంచి ఒక్కొక్కరు చొప్పున సభ్యులుగా ఉన్నారు. మహువా ప్రయాణాలు, హోటల్ బస, టెలిఫోన్ కాల్స్ గురించి ఎథిక్స్ కమిటీ చైర్మన్ సోంకర్ వ్యక్తిగత, అసభ్యకరమైన ప్రశ్నలు అడిగారని ఆరోపిస్తూ నవంబర్ 2 సమావేశం నుండి ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

ఆర్టీఐ చట్ట ఉల్లంఘనే

(మొదటిపేజీ తరువాయి)

సమాచార కమిషనర్ సమరియా సీఐసీగా ముర్ము చేత ప్రమాణ స్వీకారం చేయించారు. 'కేంద్ర సమాచార కమిషనర్, సమాచార కమిషనర్ల ఎంపిక విషయంలో అన్ని ప్రజాస్వామ్య నిబంధనలు, ఆచారాలు, విధానాలు గాలికి విడిచిపెట్టారు. నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను" అంటూ అదే రోజు అధిర్ రంజన్ చౌదరి ముర్ముకు లేఖ రాశారు.

సహకరించండి

(మొదటిపేజీ తరువాయి)

తేదీ నాటికి బట్వాడా చేస్తామన్నారు. ఓటర్లకు పోల్ స్లిప్పుల్ని ఈనెల 10వ తేదీ తర్వాతి నుంచి ఇంటింటికీ తిరిగి అందచేస్తామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై 3.205 ఫిర్యాదులు అందాయనీ, వాటిలో 1,961 ఫిర్యాదుల్ని పరిష్కరించామని చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన ఇతర ఏర్పాట్లన్నింటినీ త్వరలో పూర్తిచేస్తామని అన్నారు.

రూ.525 కోట్ల సొత్తు స్వాధీనం

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీల్లో ఇప్పటి వరకు రూ.525.10 కోట్ల సొత్తును స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. దీనిలో రూ.179.86 కోట్ల నగదుతో పాటు అక్రమంగా తరలిస్తున్న మద్యం, మత్తు పదార్థాలు, బంగారం, వెండి, ఆభరణాలు, ఉచితాలు వంటి అనేక వస్తువులున్నాయని వివరించారు. తనిఖీలు ముమ్మరం చేస్తామన్నారు.

అంబులెన్సు లేక బైకుపై సోదరి మృతదేహం

లక్నో : అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ఒక యువకుడు సోదరి మృతదేహాన్ని బైకుపై తీసుకెళ్లాడు. ఉత్తరప్రదేశ్‌లోని ఆరయాలో ఈ సంఘటన చోటుచేసుకుంది. బుధవారం బిధునా ప్రాంతానికి చెందిన ఒక యువతి వాటర్ హీటర్ రాడ్డు వల్ల విద్యుదాఘాతానికి గురైంది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. పరిశీలించిన డాక్టర్లు ఆ యువతి చనిపోయిందని చెప్పారు.

పాత్రికేయుడి ఫోన్‌లో పెగాసస్ ?

- అదానీ అవకతవకలు బయట పెట్టింది ఆయనే :రాయిటర్స్

న్యూఢిల్లీ : పరిశోధనాత్మక వార్తలు, కథనాలు అందించే భారతీయ పాత్రికేయుడు ఆనంద్ మంగ్నాలే ఫోన్‌లో పెగాసస్ స్పైవేర్ అమర్చారా? అయి ఉండవచ్చునని ఓ ఫోరెన్సిక్ నిపుణుడిని ఉటంకిస్తూ రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. మంగ్నాలే ఫోన్‌లో అనుమానాస్పద వైఫల్యాలు కన్పించాయని, అవి గతంలో పెగాసస్ చొరబాట్లను పోలి ఉన్నాయని ఫోరెన్సిక్ సంస్థ 'ఐ వెరిఫై' రాయిటర్స్‌కు వివరించింది. 'నేను అత్యంత నమ్మకంతో చెప్పగలను. మంగ్నాలే ఫోన్‌పై పెగాసస్ దాడి జరిగింది' అని ఐ వెరిఫై వ్యవస్థాపకుడు రాకీ కోల్ చెప్పారు. 'ప్రభుత్వ ప్రేరేపిత వ్యక్తులు మీ ఐఫోన్లను లక్ష్యంగా చేసుకోవచ్చు' అంటూ గత నెల యాపిల్ సంస్థ నుండి హెచ్చరికలు అందుకున్న పాత్రికేయుల్లో మంగ్నాలే కూడా ఉన్నారు. అయితే ఏ దేశం దాడులను ప్రోత్సహిస్తుందో యాపిల్ సంస్థ చెప్పకపోయినప్పటికీ పలువురు ప్రతిపక్ష నేతలు, కొందరు పాత్రికేయుల ప్రొఫైల్స్‌ను లక్ష్యంగా చేసుకోవడాన్ని చూస్తే దాడులకు పాల్పడే వారి వెనుక కేంద్ర ప్రభుత్వమే ఉండవచ్చునన్న అనుమానాలు కలిగాయి.

మంగ్నాలే చెప్పిందేమిటి?

వ్యవస్థీకృత నేరాలు, అవినీతి వార్తల రిపోర్టింగ్ ప్రాజెక్టు (ఓసీసీఆర్‌పీ) నెట్‌వర్క్‌కు మంగ్నాలే దక్షిణాసియా సంపాదకుడు. పరిశోధనాత్మక వార్తలు అందించే పాత్రికేయులకు ఇది అంతర్జాతీయ నెట్‌వర్క్. ఓసీసీఆర్‌పీ కోసం పనిచేస్తున్న ఇతర పాత్రికేయులు రవి నాయర్, ఎన్‌బీఆర్ ఆర్కాడియోతో కలిసి మంగ్నాలే ఆగస్టులో అదానీ గ్రూపుపై వార్తా కథనాలు అందించారు. పారదర్శకత లేని మారిషస్ నిధులను ఉపయోగించి అదానీ గ్రూపు తన కంపెనీల విలువను భారీగా పెంచిందని వారు బయట పెట్టారు. ఇద్దరు మదుపుదారులు విదేశీ నిధుల ద్వారా అదానీ గ్రూపు కంపెనీలకు పెద్ద ఎత్తున సొమ్మును తరలించారని, ఇలా చేయడం స్టాక్ మార్కెట్ నిబంధనలకు విరుద్ధమని వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీతో ఉన్న సన్నిహిత సంబంధాల కారణంగా గ్రూపు ఛైర్మన్ గౌతమ్ అదానీ ప్రయోజనం పొందారని తెలిపారు. మంగ్నాలే ఫోన్‌లో పెగాసస్‌ను చొప్పించడం ఆమోదయోగ్యం కాదంటూ ఓసీసీఆర్‌పీ సహ వ్యవస్థాపకుడు డ్రా సులివాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాలువలో పడిన కారు.. ఐదుగురు మృతి

బెంగళూరు : కర్నాటకలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మాండ్య జిల్లాలోని పాండవ పుర సమీపంలోని విశ్వేశ్వరయ్య కాలువలో కారు పడిపోవడంతో వాహనంలో ప్రయాణిస్తున్న ఐదుగురు మరణించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సహాయ సిబ్బంది కాలువ నుంచి మృతదేహా లను వెలికితీశారు. మృతులందరూ తుముకూరు జిల్లాలోని తిప్తూర్‌కు చెందినవారని పోలీసులు వెల్లడించారు. మైసూర్‌లో జరిగిన ఓ ఫంక్షన్‌లో పాల్గొని తిరిగి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తూ కాలువలో పడిపోయింది.

FORMAT C-7

(For Political Parties to publish in the news papers, social media platforms & website of the party)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates.

(As per the Commissioner's directions issued in pursuance of the Order dated 13-02-2020 of the Hon'ble Supreme Court in Contempt petition (C) No.2192 of 2018 in WP (C) 536 OF 2011)

Name of Political Party : **BAHUJAN SAMAJ PARTY**
Name of Election : **Telangana State Legislative Assembly-2023**
Name of the Sate/UT : **TELANGANA**
(1) **Name of the Constituency : Munugode-93**
Name of the Candidate : **ANDOJU SHANKARA CHARY**

S.No.			1
1	Criminal antecedents		
	A	Name of the offence	341,290 R/W 34 IPC
	B	Case No.	446/2023
	C	Name of the Court	JFCM, Court Choutuppal
	D	Whether charges have been framed or not (Yes/No)	Yes
	E	Date of Conviction if any	No
	F	Details of punishment undergone, if any	NA
	G	Any other information Required to be given	NIL
2	The reasons for the selection of the candidate Selection shall be with reference to the qualifications achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more 100 words)		He is Social Worker and Educationalist
3	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)		This Candidate as good Reputation in the Society for his Social Service

Sd/-
SRIDHAR
National Treasurer
BAHUJAN SAMAJ PARTY

ఫార్మాట్ సి-1

(వార్తాపత్రికలు, టీవీలలో ప్రచురణ నిమిత్తం-అభ్యర్థుల కోసం ఉద్దేశించినది)

క్రిమినల్ కేసుల డిక్లరేషన్

(రిట్ పిటిషనల్ (సివిల్) నెం. 536 ఆఫ్ 2011 (Public Interest Foundation & others & Union Govt of India & Anr)లో సెప్టెంబర్ 25, 2018న ఆదరణీయ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి)

అభ్యర్థి పేరు, చిరునామా: వేముల వీరేశం S/o కొండయ్య, వయస్సు:46, గ్రామం& మండలం: నకిరేకల్, నల్లగొండ జిల్లా-తెలంగాణ.

రాజకీయ పార్టీ పేరు: భారత జాతీయ కాంగ్రెస్

(స్వతంత్రంగా పోటీచేసే అభ్యర్థులు ఇక్కడ "స్వతంత్ర అభ్యర్థి" అని రాయాలి)

ఎన్నిక పేరు:తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలు-2023

•నియోజకవర్గం పేరు:నకిరేకల్ నియోజకవర్గం (యస్.సి) -95

పైన తెలిపిన ఎన్నికలో ఒక అభ్యర్థిగా నేను వేముల వీరేశం (అభ్యర్థి పేరు), నా నేర చరిత్రకు సంబంధించి ప్రజలకు సమాచారం అందజేసే నిమిత్తం ఈ కింది వివరాలు ప్రకటిస్తున్నాను.

క్ర. సం	విచారణలో ఉన్న క్రిమినల్ కేసులు			క్రిమినల్ నేరాల్లో శిక్షపడిన నేరాల వివరాలు	
	కోర్టు పేరు	కేసు నంబరు, ప్రస్తుత స్థితి	సంబంధిత చట్టాలు, సెక్షన్లు, నేరం వివరాలు క్లుప్తంగా	కోర్టు పేరు, తీర్పు ప్రకటించిన తేది	నేరాల వివరాలు, విధించిన శిక్ష
1	J.F.C.M, కోర్టు నల్లగొండ జిల్లా	Cr.NO 194/2023	U/S 188,341,290 R/W 34 of I.P.C ప్రభుత్వం నుండి అనుమతి లేకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ NH-65 వాహనాల ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు	లేవు	లేవు
2	J.F.C.M, కోర్టు, నకిరేకల్, నల్లగొండ జిల్లా.	Cr.NO 128/2023,	U/S 290, 336, 143,341,188 R/W 149 of I.P.C తేది:01.06.2023న ముద్దాయి అనుమతి లేకుండా తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించి ట్రాఫిక్ అంతరాయం కలిగించి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన ఆరోపణలు	లేవు	లేవు
3	J.F.C.M, కోర్టు, నకిరేకల్, నల్లగొండ జిల్లా.	Cr.NO 63/2023,	U/S 143, 153, 504, 506, R/W 34 of I.P.C తేది:07.03.2023న ముద్దాయి తన సహచరులతో కలిసి హోళీ పండుగ సందర్భంగా నకిరేకల్ ఇందిరాగాంధీ బొమ్మ వద్ద ఒక వ్యక్తిని చూసి అసభ్యకరంగా తిట్టి, చంపుతానని బెదిరించిన ఆరోపణలు	లేవు	లేవు
4	J.F.C.M, కోర్టు, రామన్నపేట, యదాద్రిభువనగిరి జిల్లా.	Cr.NO 215/2021,	U/S 341, 188, 269, 34 of I.P.C తేది:14.10.2021న ముద్దాయి నెం.3 కోవిడ్ సమయంలో ప్రభుత్వ అనుమతి లేకుండా గుంపులుగా తిరుగుతూ బైక్ ర్యాలీ నిర్వహించిన ఆరోపణలు.	లేవు	లేవు
5	J.F.C.M, కోర్టు, నకిరేకల్, నల్లగొండ జిల్లా.	Cr.NO 128/2021,	U/S 420, 506, 509, R/W 34 of I.P.C తేది:05.05.2021 న ముద్దాయి అసభ్యకరంగా తిట్టి, అవమానపరిచి, వారికి నష్టం కలిగించిన ఆరోపణలు	లేవు	లేవు
6	J.F.C.M, కోర్టు, నకిరేకల్, నల్లగొండ జిల్లా.	Cr.NO 34/2020, C.C.NO 500/2020, విచారణలో ఉన్నది	U/S 143, 353, 188, 341,504, R/W 149 of I.P.C తేది:09.03.2020న ముద్దాయి నెం.1 తన సహచరులతో కలిసి హోళీ పండుగ సందర్భంగా అనుమతి లేకుండా DJ తో పాటలు పెట్టి వచ్చి పోయే వారికి ఇబ్బంది కలిగించిన ఆరోపణలు.	లేవు	లేవు
7	J.F.C.M, కోర్టు, గురజాల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్	Cr.NO 115/2009, విచారణలో ఉన్నది	U/S E.S Act తేది:03.07.2009న దాచేపల్లి పోలీసు వారి అనుమానాస్పదంగా ముగ్గురి ముద్దాయిలని ఆపి సోదా చేయగా వారి దగ్గర 2 సంచుల్లో పెట్టెలు మరియు స్టీల్ టిఫిన్ బాక్సు లల్లో బాంబులు కలిగి ఉన్నారని వాటిని సీజ్ చేసిన ఆరోపణలు	లేవు	లేవు
8	J.F.C.M, కోర్టు, గురజాల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్	Cr.NO 13/2005, విచారణలో ఉన్నది	U/S 147, 148, 302, 307,R/W 149 of I.P.C & Section 25, and 27 of Arms Act, and Section 8 (1) of APPS Act. తేది:08.02.2005న ముద్దాయిలు 1 నుండి 20 వరకు చట్ట వ్యతిరేకంగా సమూహంగా ఏర్పడి తుపాకులు కలిగియుండి, [illegible] గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర మృతుడు, D.V.N [illegible] ను ముద్దాయిలు నెం.1 నుండి 5 వరకు తుపాకులతో కాల్చగా అతను అక్కడికక్కడే చనిపోగా ఒక బుల్లెట్ E. [illegible] అనే ఆమె కుడి పొట్ట భాగంలోకి వెళ్ళింది.	లేవు	లేవు

తేది: 08-11-2023
స్థలం: నకిరేకల్

Sd/-
వేముల వీరేశం

అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 09-11-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 | సంచిక : 259 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | 12 పేజీలు + టాబ్లాయిడ్ 8 పేజీలు | వెల : 6.50

ఈ అడవికి కాపలా ఎర్రజెండా

భద్రాచలంలో విజయఢంకా మోగిస్తాం

- రామయ్యను వివక్షకు గురి చేసింది తోడు దొంగల పార్టీలే
- పోలవరం ఎత్తు తగ్గించాలని పోరాటాలు చేసింది కమ్యూనిస్టులే
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ధీటైన అభ్యర్థి కారం పుల్లయ్య
- మేం ఎవరితోనూ పొత్తులకు వెంపర్లాడలేదు
- భద్రాచలం మాదేనంటున్న కాంగ్రెస్సోళ్లకు ఓటమి తప్పదు
- పుల్లయ్య నామినేషన్ బహిరంగ సభలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-
భద్రాచలం రూరల్/దుమ్ముగూడెం

భద్రాచలం అసెంబ్లీ స్థానం సీపీఐ(ఎం)కి గౌరవ ప్రదమైన స్థానం అని, ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తామని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. బుధవారం భద్రాచలం అసెంబ్లీ స్థానానికి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారం పుల్లయ్య నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణంలో ఆ పార్టీ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఇందులో రాఘవులు, తమ్మినేని మాట్లాడారు.

దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి గాంచిన భద్రాద్రి రామయ్యను వివక్షకు గురి చేసింది తోడు దొంగల పార్టీలు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లేనని రాఘవులు అన్నారు. కారం పుల్లయ్య ఎమ్మెల్యేగా గెలిస్తే భద్రాచలం ప్రాంతంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సమస్యలను పరిష్కరించే సత్తా ఒక్క కమ్యూనిస్టులకు మాత్రమే ఉంటుందని తెలిపారు. భద్రాచలం పట్టణంలో రోజువారీగా ఉత్పత్తి అయ్యే చెత్తను వేయడానికి కనీసం డంపింగ్ యార్డు కూడా లేదన్నారు. ఈ దుస్థితికి కారణమైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. భద్రాచలం మండలం నుంచి విడిపోయిన ఐదు గ్రామ పంచాయతీలను భద్రాచలంలో కలపాలని, పోలవరం ఎత్తు తగ్గించాలని లేకపోతే భద్రాద్రి ముంపునకు గురి అవుతుందని పోరాటాలు చేసి జైళ్ల పాలయిన చరిత్ర సీపీఐ(ఎం)కి ఉందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీపీఐ(ఎం) బలమైన శక్తిగా ఉందని, ఇక్కడ పార్టీ అభ్యర్థుల గెలుపునకు వామపక్ష పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. సాగునీటి ప్రాజెక్టుల సాధన, దళిత గ్రామాల సమస్యల పరిష్కారం కోసం తమ్మినేని వీరభద్రం 3 నెలల పాటు పాదయాత్ర చేశారని రాఘవులు గుర్తు చేశారు.

భద్రాచలం అసెంబ్లీ స్థానానికి 10 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే 8 పర్యాయాలు సీపీఐ(ఎం) నుంచి కుంజా బొజ్జి, సున్నం రాజయ్య, ముర్ల ఎర్రయ్యరెడ్డి ప్రాతినిధ్యం వహించారని తమ్మినేని తెలిపారు. నాటి నుంచి నేటి వరకూ ప్రజలతో ఉంటూ ఇండ్ల స్థలాలు, పోడు భూముల పోరాటంలో అటవీ శాఖ అధికారుల కందకాలను ...11లో



నేడు సీఎం కేసీఆర్ నామినేషన్
వివరాలు 2లో..

మాయలో పడొద్దు

గిరిజనేతరులకు పోడు పట్టాల కోసం కేంద్రంతో పోరాడతాం

- ఇప్పటికే పోడు పట్టాలిచ్చాం
- ఇంటింటికి నీళ్లు, 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- ధరణిని వద్దంటున్న కాంగ్రెస్.. మళ్లీ దళారుల వ్యవస్థను తెస్తది..
- అభ్యర్థి గుణగణాలు, పార్టీ చరిత్ర తెలుసుకుని ఓటేయండి : ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

నవతెలంగాణ-కాగజ్‌నగర్/
ఆసిఫాబాద్/కాసిపేట

రాష్ట్రంలో ఇప్పటికే గిరిజనులకు వేల ఎకరాల పోడు భూములకు పట్టాలిచ్చామని, పోడు కేసులనూ ఎత్తేశామని, గిరిజనేతరులకు కూడా పోడు పట్టాలివ్వాలని అనుకుంటున్నా కేంద్రం అడ్డు పడుతోందని, ఎన్నికల తర్వాత దాని కోసం కేంద్రంతో పోరాడుతామని సీఎం కేసీఆర్ తెలిపారు. బుధవారం కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. పోడు రైతులకు పట్టాలివ్వడమే కాకుండా వారికి రైతుబంధు, రైతు బీమా అమలు చేస్తున్నామని తెలిపారు. గత పదేండ్లుగా అధికారంలో ఉండి గత ప్రభుత్వాలు చేయని ఎన్నో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు చేసి చూపించామన్నారు. 24 గంటల కరెంట్ అవసరం లేదని, ధరణిని తీసి బంగాళాఖాతంలో వేయాలని కాంగ్రెసోళ్లు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణిని తీసేస్తే మళ్లీ పైరవీకారుల వ్యవస్థ వస్తుందన్నారు. 30న జరిగే ఎన్నికల్లో అభ్యర్థి గుణగణాలతో పాటు ఆ అభ్యర్థి వెనుక ఉన్న పార్టీ చరిత్ర తెలుసుకొని ...11లో

రాష్ట్రాన్ని దోచుకున్నారు

బీజేపీకి ఓటేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్టే..

- ప్రధాని మోడీ మేడిగడ్డకు ఎందుకు వెళ్లలేదు?
- అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు : ఆదిలాబాద్, ఉట్నూర్ విజయభేరీ సభల్లో రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఉట్నూర్

ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చిన ప్రతి సారి కేసీఆర్ అవినీతిని ప్రస్తావిస్తారని, కానీ నిత్యం అవినీతి నెపం మోపి విపక్షాల పైకి ఈడీ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను పంపిస్తున్న మోడీ.. కేసీఆర్ అవినీతిని ఎందుకు పట్టించుకోవడం లేదని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనన్నారు. కేసీఆర్ కుటుంబంలో అందరికీ పదవులు ఉన్నాయని, మూడోసారి సీఎం అయితే తన మనువడిని కూడా మంత్రిని చేస్తారని ఎద్దేవా చేశారు. లక్ష కోట్లు దోచుకొని.. పేదల భూములు లాక్కొని, ఈ రాష్ట్రాన్ని అమ్ముకొని దేశం విడిచి పారిపోతారని విమర్శలు గుప్పించారు. ఆంధ్రా కాంట్రాక్టర్ల కమీషన్లకు కక్కుర్తిపడి నిర్మించిన కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని, అన్నారం పగిలిపోయిందని, సుందిళ్ల బ్యారేజీ ఎప్పుడు కొట్టుకుపోతుందో తెలియదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అవినీతి పాలనను అంతం చేసేందుకు ఈ ఎన్నికలు ఒక అవకాశమని, దాన్ని ఉపయోగించుకొని ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్, ఉట్నూర్ నియోజకవర్గాల్లో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభల్లో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి ...11లో



ఆందోళనకరం



పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులను తీవ్రంగా పరిగణించాలి

- సమాజాన్ని పీడిస్తూ లోతుగా పాతుకుపోయిన సమస్య ఇది : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : పని ప్రదేశాల్లో, కార్యాలయాల్లో ఏ రూపంలోనైనా లైంగిక వేధింపులు ఆందోళనకరమనీ, దీనిని తీవ్రంగా పరిగణించాలని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఓ పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. లైంగికవేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్వీస్ సెలక్షన్ బోర్డ్ (ఎస్ఎస్‌బీ) మాజీ ఉద్యోగికి పెన్షన్‌లో 50 శాతం కోత పెట్టాలన్న ఉత్తర్వులను రద్దుచేస్తూ గౌహతి హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు నిలిపివేసింది. 'ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పు పెద్ద తప్పిదం. దాన్ని కొట్టేస్తున్నాం. పని ప్రదేశంలో లైంగిక వేధింపులను తీవ్రంగా పరిగణించాలి. అలాంటి ...11లో

సహకరించండి

రాజకీయపార్టీలతో ఈసీ భేటీ

- 10వ తేదీ తర్వాత పోల్ స్లిప్‌ల పంపిణీ
- 33.43 లక్షల ఓటరు గుర్తింపు కార్డుల పంచేశాం
- 1961 ఫిర్యాదులు పరిష్కారం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు రాజకీయపార్టీలు సహకరించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ విజ్ఞప్తి చేశారు. బుధవారంనాడాయన వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఎన్నికల సంఘం అడిషనల్ సీఈఓ లోకేష్‌కుమార్, జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్, డిప్యూటీ సీఈఓ సత్యవాణి, సీపీఎం ప్రతినిధిగా నంద్యాల నర్సింహారెడ్డితో పాటు ఇతర పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తదితర అంశాలకు సంబంధించిన విధివిధానాలను అధికారులు వారికి తెలిపారు. నామినేషన్ల పరిశీలన సమయంలో అభ్యర్థితో పాటు రాతపూర్వకంగా ధృవీకరించిన ఎన్నికల ఏజెంట్, ప్రపోజర్‌తో పాటు మరో వ్యక్తిని అనుమతిస్తామని వివరించారు. నామినేషన్ల ఉపసంహరణ సమయంలో అభ్యర్థి స్వయంగా రావొచ్చనీ, సాధ్యం కానిపక్షంలో రాతపూర్వక అనుమతితో పోలింగ్ ఏజెంట్, ప్రపోజర్‌ను అనుమతిస్తామన్నారు. అన్ని రాజకీయపార్టీలు మూడు కాపీల ఎన్నికల మ్యానిఫెస్టోల్ని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించాలని చెప్పారు. సువిధ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు 10,760 అనుమతులు ఇచ్చామన్నారు. పత్రికలు, చానళ్లలో ప్రకటనల కోసం మూడు రోజుల ముందు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 43.21 లక్షల ఓటరు గుర్తింపు కార్డులు అప్రూవ్ అయ్యాయనీ, మొత్తంగా 45.6 లక్షల గుర్తింపు కార్డులు ముద్రించి, 33.43 లక్షల కార్డుల్ని పోస్టు ద్వారా పంపించేశామని వివరించారు. మిగిలిన కార్డుల్ని ఈనెల 15వ ...2లో

కేరళ మరో పిటిషన్

బిల్లుల పెండింగ్‌పై గవర్నర్ వైఖరికి నిరసన



న్యూఢిల్లీ : కేరళ అసెంబ్లీ ఆమోదించిన ముఖ్యమైన బిల్లులను మంజూరు చేయకుండా నిలుపుదల చేసిన గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ వైఖరిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రెండో పిటిషన్ దాఖలు చేసింది. బిల్లులపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని గవర్నర్‌ను ఆదేశించలేమన్న కేరళ హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ముఖ్యమైన బిల్లులను పెండింగ్‌లో ఉంచటంపై రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం విచారించనుండగా, గవర్నర్‌పై చీఫ్ సెక్రటరీ, లా సెక్రటరీ మరో పిటిషన్ వేశారు. గవర్నర్ తీరుపై న్యాయవాది పీవీ జీవేష్ గతంలో కేరళ హైకోర్టును ఆశ్రయించారు. గవర్నర్‌కు కోర్టు కాలపరిమితిని నిర్ణయించదని ...11లో


మరింత సంక్షోభంలోకి నెట్టేస్తున్నారు..

ఎరువుల సబ్సిడీ కుదింపుతో రైతాంగానికి నష్టం



- తక్షణమే ఉపసంహరించాలి: ఏఐకేఎస్ డిమాండ్

న్యూఢిల్లీ : గత నెల 26న జారీ చేసిన నోటిఫికేషన్‌లో ప్రకటించినట్టుగా ఎన్‌బీఎస్ పథకం కింద ఎరువులపై సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం ఇటీవల గణనీయంగా తగ్గించింది. రబీ పంట సీజను కోసం దేశవ్యాప్తంగా రైతాంగం సన్నద్ధమవుతున్న కీలక తరుణంలో ఈ నిర్ణయం వెలువడింది. అసలే ఎరువుల సంక్షోభంతో సతమతమవుతుండగా, తాజాగా ఎరువుల ...11లో



ఆర్టీఐ చట్ట ఉల్లంఘనే

సీఐసీ నియామకంపై రాష్ట్రపతికి కేంద్ర ఎనర్జీ శాఖ మాజీ కార్యదర్శి ఈఏఎస్ శర్మ లేఖ

న్యూఢిల్లీ : చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ (సీఐసీ)గా హీరాలాల్ సమరియా నియామకం వివాదం రేపింది. లోక్‌సభ ప్రతిపక్ష నేతకు తెలియకుండా సీఐసీని నియమించటం సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ప్రాథమిక ఉల్లంఘన అని ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఈఏఎస్ శర్మ ఆరోపించారు. ఈ మేరకు ఆయన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. ఇది సెక్షన్ 12(3)ని ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సభ్యుడు, ప్రధాని నేతృత్వంలోని హైపవర్ సెలక్షన్ కమిటీలో భాగమైన అధిర్ రంజన్ చౌదరి తనను "పూర్తిగా చీకటిలో ఉంచారు" అని ఆరోపిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాసిన తర్వాత.. ఈఏఎస్ శర్మ లేఖ పంపటం గమనార్హం. సోమవారం ప్రధాని మోడీ సమక్షంలో ...2లో

భావ ప్రకటనా స్వేచ్ఛకు ముప్పు

ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై నివేదిక




మిజోరంలో శాసనసభ ఎన్నికలు ముగిశాయి. ఛత్తీస్‌గఢ్‌లో తొలి విడతగా 20 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఆ రాష్ట్రంలో మిగిలిన 70 స్థానాలతో పాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ నెలలోనే ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే ఈ రాష్ట్రాల్లో భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రమాదంలో పడిందని 'ఫ్రీ స్పీచ్ కలెక్టివ్' అనే సంస్థ ఓ నివేదికలో ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఐదు రాష్ట్రాల్లో పాత్రికేయులు, ఆర్‌టీఐ కార్యకర్తలు పలు సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపింది. పాలక పార్టీలు తమ విమర్శకుల నోళ్లు నొక్కేందుకు, అసమ్మతిని అణచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వివరించింది.

న్యూఢిల్లీ : గత ఐదు సంవత్సరాలుగా ఎన్నికలు జరగనున్న మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణతోపాటు.. మిజోరం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో పాత్రికేయులు, ఆర్‌టీఐ కార్యకర్తలపై వేధింపులు, అరెస్టులు జరుగుతూనే ఉన్నాయి. అవినీతిని బయటపెట్టే వారిని, అధికారులను ప్రశ్నించే వారిని, వివాదాస్పద అంశాలపై వార్తలు అందించే వారిని కొన్ని సందర్భాల్లో హతమారుస్తున్నారు కూడా. ప్రభుత్వ విధానాలు లేదా చట్టపరమైన చర్యల ద్వారా పాత్రికేయులపై నిర్బంధాలు కొనసాగుతున్నాయి. రాజద్రోహం నుంచి పరువునష్టం వరకూ పాత్రికేయులపై లెక్కలేనన్ని కేసులు బనాయించి అక్రమంగా నిర్బంధిస్తున్నారు. దీంతో వారు భయంతో స్వీయ సెన్సార్‌షిప్ విధించుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. మధ్యప్రదేశ్‌లోని గుణ, శివపురి జిల్లాల్లో జలాం సింగ్ అనే విలేకరిపై ఏడు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసి గత రెండు నెలలుగా నిర్బంధంలో ఉంచారు. దీంతో తోటి పాత్రికేయులు భయాందోళనలకు లోనై పరిశోధనాత్మక జర్నలిజం నుంచి దూరమవుతున్నారు. వారంతట ...11లో


కొడంగల్ దంగల్..!



రేవంత్ వర్సెస్ పట్నం



- గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇరు పార్టీలు
- హైదరాబాద్ నుంచి చక్రం తిప్పుతున్న బీఆర్ఎస్ పెద్దలు
- గులాబీ వ్యూహాలకు చెక్ పెట్టేందుకు హస్తం ఎత్తుగడలు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర రాజకీయాల్లోనే కొడంగల్ నియోజకవర్గం హాట్ టాఫిక్‌గా మారింది. ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ప్రత్యర్థులకు చెక్ పెట్టేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఇక్కడి నుంచి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పోటీ చేయడమే ఇందుకు కారణం. బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బరిలో ఉన్నారు. దాంతో ఇరుపార్టీలు గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. రేవంత్‌ను కొడంగల్‌కే పరిమితం చేయాలని, అతన్ని ఎలాగైనా ఓడించాలని బీఆర్ఎస్ భావిస్తుంటే.. ఓడిన చోటే గెలిచి తన సత్తా చాటాలని రేవంత్ భావిస్తున్నారు. దాంతో కొడంగల్ దంగల్ రసవత్తరంగా మారింది.

రేవంత్‌రెడ్డి గతంలో కొడంగల్ నుంచి ప్రాతినిధ్యం వహించినా.. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. దాంతో ఈసారి ఎలాగైనా తన పట్టు నిలుపుకోవడం కోసం కొడంగల్‌పై రేవంత్ ఫోకస్ పెట్టారు. సీఎం కేసీఆర్‌పై కామారెడ్డిలో పోటీ చేస్తున్నప్పటికీ కొడంగల్‌పైనే ఎక్కువగా ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. అలాగే బీఆర్ఎస్ సైతం కొడంగల్‌పై పట్టు కోసం తీవ్రంగా శ్రమిస్తోంది. గత ఫలితాలనే పునరావృతం చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇక్కడ పట్నం నరేందర్‌రెడ్డి పోటీలో ఉన్నప్పటికీ ఈ ఎన్నికను బీఆర్ఎస్ పెద్దలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మంత్రి కేటీఆర్ హైదరాబాద్ నుంచి కొడంగల్ రాజకీయాలను పరిశీలిస్తూ.. ఎప్పటికప్పుడు లోకల్ నాయకులకు గైడ్‌లైన్స్ ఇస్తున్నారు. అభ్యర్థి సభల్లో మాట్లాడాల్సిన అంశాలను సైతం తెలంగాణ భవన్ నుంచే స్క్రిప్ట్ పంపుతున్నట్టు ...11లో

కార్యశూరులుగా ఆలోచించి, ఆలోచనా ధీరులుగా వ్యవహరించే వారితోనే విప్లవాలు వస్తాయి - క్యామె నెక్రూమ్

సంపాదకీయం

రాజకీయ దాగుడుమూతలు

రాష్ట్రంలోని కాళేశ్వరం ప్రాజెక్టు ఎన్నికల ఎజెండాగా మారిపోయింది. రూ.లక్షల కోట్ల ప్రజాధనం గంగపాలైదంటూ విపక్షాలు, సాగునీటిరంగ నిపుణులు బీఆర్ఎస్ సర్కారుపై ఒంటికాలిపై లేస్తున్నారు. దీన్నే అవకాశంగా తీసుకున్న కేంద్రంలోని బీజేపీ, ఎన్‌డిఎస్ఏ రిపోర్టును అడ్డం పెట్టుకుని ప్రాజెక్టు పనికిరాదంటూ శ్రీరంగనీతులు వల్లిస్తున్నది. అనుమతులన్నీ ఇచ్చిన మోడీ సర్కారు ఇప్పుడు యూటర్న్ తీసుకోవడంలో అర్థమేంటి? అనాడేమో ఇంజినీరింగ్ అద్భుతంగా అభివర్ణించారు సీడబ్ల్యూసీ చైర్మెన్, కేసీఆర్‌ది అవినీతి కుటుంబమంటూ ఇప్పుడు కేంద్ర జలశక్తిశాఖ అమాత్యులు షేకావత్ నీతులు ఒలకబోస్తున్నారు. అప్పుడేమో పొగడ్తల్లో ముంచి, ఇప్పుడేందుకు గంగవెర్రులు? భుజంభుజం కలిపి భాయి భాయి అనుకున్నప్పుడు ఒక లెక్క, ఎన్నికల్లో మరోలెక్కా!? ఇదేమీ చోద్యం.

> **గోరుచుట్టుపై రోకలిపోటు అన్నట్టుగా గతేడాది మేడిగడ్డ పంపుహౌజ్ గోదావరి వరద నీటిలో మునిగింది. తాజాగా అసలు ప్రాజెక్టు భవిష్యత్తే ప్రశ్నార్థమయ్యే పరిస్థితి. ఈ దుస్థితి తలెత్తడానికి అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రెండింటి బాధ్యత కాదా? ఒకరిపై మరోకరు అరోపణలు, విమర్శలు చేసుకోవడం ద్వారా జనం దృష్టిని మళ్లించాలనుకుంటున్నారా? ఎన్నికల నేపథ్యంలో రాజకీయ దాగుడుమూతలా?. ఈ రెండు ప్రభుత్వాలు 'నువ్వు కొట్టినట్టు చెయ్యి, నేను ఏడ్చినట్టు చేస్తా' అనే పద్ధతిలో వ్యవహరిస్తున్నాయి.**

మంచిని మంచి అనే చెప్పాలి. చెడుని చెడనే అనాలి. సత్యం ఉనికిలో ఉండాల్సిందే. ఆదిశగా అందరూ నడవాల్సిందే. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఎన్‌డీఎస్ఏ ఎలాంటి విచారణ లేకుండానే, కేవలం రెండు రోజుల పరిశీలనతోనే తుది నిర్ణయానికి వచ్చిందంటూ కేసీఆర్ సర్కారు అగ్గి మీద గుగ్గిలం అవుతున్నది. సమగ్ర వివరాలతో గట్టిగానే కేంద్రానికి లేఖ రాసింది.



ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ, మెయింటెనెన్స్‌లో ఏ ఒక్కదాన్ని పాటించలేదంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్‌డిఎస్ఏ తప్పు బట్టింది. కాళేశ్వరం పిల్లర్ల కింద బేస్‌మెంటు నిర్మాణం సరిగ్గా జరగలేదనీ, అందుకే ఇసుక కొట్టుకుపోయి పగుళ్లు, బుంగలు వస్తున్నాయనేది తాత్కాలిక అంచనా. అలాగే సాంకేతిక వైఫల్యాలూ ఎన్నో. కాఫర్‌డ్యామ్, రింగ్‌మెయిన్ నిర్మాణం తర్వాతగానీ కచ్చితమైన లోపాలను గుర్తించలేమని రాష్ట్ర సాగునీటిశాఖ వాదన. ఈ ప్రాజెక్టుకు కేంద్ర జల్‌శక్తి శాఖ సాంకేతిక సలహాకమిటీ 2018, జూన్ ఆరున గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీన్ని డ్యామ్ సేఫ్టీ జాబితాలో చేర్చింది ఈ ఏడాది జులై పన్నెండునే. గత మూడేండ్లుగా వరుసగా వచ్చిన వరదల మూలాన నిర్వహణ చేయలేకపోయామంటున్న సాగునీటిశాఖ, నివేదికలు చూడకుండానే నిందలు మోపడమేంటని కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నది. ఇన్స్‌ఫెక్షన్, కంప్లేషన్ క్వాలిటీ, థర్డ్‌పార్టీ, భౌగోళిక సమాచారం, వర్షాకాలం ముందు, తర్వాత నది కొలతలను చూపించే స్ట్రక్చరల్ డ్రాయింగ్‌ల సమాచారం ఇవ్వలేదని ఎన్‌డిఎస్ఏ ఆరోపణ. రాజకీయ దురుద్దేశ్యంతోనే మేడిగడ్డ నివేదికను ఎన్నికల సమయంలో మోడీ సర్కారు ఇచ్చిందంటూ సీఎం కేసీఆర్ తనయుడు, మంత్రి కేటీఆర్ సెలవిస్తున్నాడు. అంతేగాక రూ.1.26 లక్షల కోట్లతో నిర్మించిన ఈ ప్రాజెక్టు మూడు వరదకాలాలను తట్టుకుని నిలబడిదంటూ సమర్థించుకుంటున్నారు కూడా.

ఇందుకు 1980లో ప్రకాశం బ్యారేజీ, పశ్చిబెంగాల్‌లోని ఫర్కా బ్యారేజీలోనూ ఇదే జరిగిందంటూ కేటీఆర్ ఎదురుదాడికి దిగారు. పోలవరంలో ఢయాఫ్రం వాల్ విఫలమైతే, రెండేండ్లుగా రిపోర్టు ఎందుకివ్వలేదంటూ ప్రశ్నిస్తున్నారు. బ్యారేజీని తెలియాడే నిర్మాణంగా డిజైన్ చేశారు. కానీ స్థిరమైన కట్టడంగా నిర్మించారు. వీటిని పరిశీలిస్తే ప్లానింగ్ చేసినట్టుగా డిజైన్ లేకపోవడం, డిజైన్ చేసినట్టుగా నిర్మాణం చేయకపోవడం సమస్యకు మూలంగా కనిపిస్తున్నది. గడిచిన నాలుగేండ్లల్లో మేడిగడ్డ నుంచి 154 టీఎంసీలు ఎత్తిపోస్తే, అందులో దాదాపు 100 టీఎంసీలు వినియోగంలోకి రాలేదు. దీనికి కారణాలు స్పష్టంగా కండ్లముందే ఉన్నాయి. గోదావరి నదిపై గొలుసుకట్టు నమూనాలో బ్యారేజీలను నిర్మించారు. మేడిగడ్డ, దానిపైభాగంలో అన్నారం, ఆ దానిపైన సుందిళ్ల, దాన్నుండి శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్‌లోకి నీటిని ఎత్తిపోయడం, ఈలోపు గోదావరి నదికి వరదరావడంతో మేడిగడ్డ బ్యారేజీ నుంచి ఎత్తి పోసిన నీళ్లు, వరద ప్రవాహంతో కలిసి ఎల్లంపల్లి రిజర్వాయర్ నుంచి కిందికి ప్రవహించి, మేడిగడ్డ మీదుగా సముద్రంలోకి వెళ్లిపోవడం జరిగింది.

గోరుచుట్టుపై రోకలిపోటు అన్నట్టుగా గతేడాది మేడిగడ్డ పంపుహౌజ్ గోదావరి వరద నీటిలో మునిగింది. తాజాగా అసలు ప్రాజెక్టు భవిష్యత్తే ప్రశ్నార్థమయ్యే పరిస్థితి. ఈ దుస్థితి తలెత్తడానికి అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రెండింటి బాధ్యత కాదా? ఒకరిపై మరోకరు అరోపణలు, విమర్శలు చేసుకో వడం ద్వారా జనం దృష్టిని మళ్లించాలనుకుంటున్నారా? ఎన్నికల నేపథ్యంలో రాజకీయ దాగుడుమూతలా?. ఈ రెండు ప్రభుత్వాలు 'నువ్వు కొట్టినట్టు చెయ్యి, నేను ఏడ్చినట్టు చేస్తా' అనే పద్ధతిలో వ్యవహరిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా ఎన్నికల ప్రచారానికి వచ్చిన ప్రధాని మోడీ ఒక్కమాట కూడా మాట్లాడకపోవడం విచారకరం. ప్రస్తుతం రెండు రిజర్వా యర్ల నుంచి నీటిని వదిలేశారు. వచ్చే ఎండాకాలంలో తాగు, సాగు నీటి సమస్య ఉత్పన్నం కావచ్చు. దీని గురించి పట్టింపు ఏమైనా ఉందా? ప్రజల ప్రాణాలు, ఆస్తులకు బాధ్యత ఎవరిది? ఆర్థిక నష్టాలను నిర్మించిన కంపెనీ నుంచే పూడ్చుకోవాలి. నేషనల్ డ్యామ్‌సేఫ్టీ చట్టం ప్రకారం బాధ్యు లెవరైనా సరే, వారిని శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పచ్చటి చిగురు

బాంబులు
పడుతూనే ఉంటాయి
ఉన్మాదానికి అంతం ఎక్కడ?

పగలో రాత్రో తెలియదు
మట్టి పొరల్లో కదా జీవనం

ఆకలిగొన్నప్పుడే
ఉపరితలంపై పరుగులు
ఆకలికి పసి ఆరాటమే
ప్రాణభయం తెలియదుగా.

చూస్తుండగానే మళ్ళీ బాంబు!
శకలాలుగా మానవ దేహాలు
గుండెలవిసే ఆర్తనాదం
నేలనుబాదుకునే ఆక్రందనం

జాతిని మతాన్ని
తుడిచిపెట్టాలన్నది వాడిదుగ్ధ
అంగీ లాగూలే జాతిమతాలని
వాడి కెవడు చెప్పాలి?

కసిగా రగిలే
స్వాభిమాన ఊపిరే
మట్టిపొరల వేడి.

వాడికేం మిగిలింది
శ్రాద్ధం - పిండాకూడు
బాంబుచోటే వాడిది
పుడమంతా పచ్చదనం

మట్టిలోనా మట్టిపైనా
క్షణక్షణం పరుచుకునే
జీవం

మరుభూమిపైనా మొలిచే
పచ్చటి చిగురు.

- కె. శాంతారావు
9959745723

పశ్చిమ దేశాల లెఫ్ట్ - అమెరికా, చైనాల వైరుధ్యం



ప్రభాత్ పట్నాయక్

పశ్చిమ దేశాలలోని కమ్యూనిస్టేతర వామపక్షాలు అమెరికాకు, చైనాకు నడుమ నెలకొన్న శతృత్వాన్ని రెండు సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యంగా పరిగణిస్తున్నాయి. ఆ విధంగా పరి గణించడం ద్వారా అవి తమ సైద్ధాంతిక దృక్కోణాన్ని మూడు విధాలుగా సమర్థించుకుంటున్నాయి. మొద టిది: అమెరికాకు, చైనాకు నడుమ వైరుధ్యం ఎందుకు పెరుగుతోందో వివరించగలుగుతున్నాయి. రెండవది: అందుకోసం అవి లెనినిస్టు అవగాహనను లెనినిస్టు సిద్ధాంత చట్రంలో ఉపయోగిస్తున్నాయి. మూడవది: చైనా ఒక ఎదుగుతున్న సామ్రాజ్యవాద దేశంగా విమ ర్శించడం ద్వారా చైనాలో ఒక పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ నిర్మాణం జరుగుతోందన్న తమ అతి-వామపక్ష (అల్ట్రా-లెఫ్ట్) విమర్శను సమర్థించుకుంటున్నాయి.

ఈ తరహా విమర్శ ద్వారా ఆ వామపక్ష శక్తులు తెలిసో, తెలియకో చైనాకు వ్యతిరేకంగా అమెరికన్ సామ్రాజ్యవాదం సాగిస్తున్న కుట్రలకు తోడ్పడుతున్నాయి. అమెరికా, చైనాలు రెండూ సామ్రాజ్యవాద దేశాలే గనుక వాటిలో ఒకదానికి వ్యతిరేకంగా రెండో దేశాన్ని బలపరచడంలో అర్థం లేదన్న నిర్ధారణకు వారి వాదనలు దారి తీస్తాయి. ఇంకాస్త దారి తప్పితే ఆ రెండు దేశాల్లోనూ తక్కువ ప్రమాదకారిగా ఉన్న అమెరికాను సమర్థించి చైనాను వ్యతిరేకించడానికి కూడా దారి తీయవచ్చు. ఏ విధంగా చూసినా ఆ వైఖరి చైనా విషయంలో అమెరికా అవలంబిస్తున్న దూకుడును వ్యతిరేకించాల్సింది పోయి, గందరగోళపరుస్తున్నది. ఇప్పుడు ఈ రెండు దేశాలూ అనేక వర్తమాన పరిణామాలపై పరస్పరం తలపడుతున్నాయి. ఆ సందర్భాలలో అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించే వైఖరి తీసుకునే బదులు మౌనం వహించడానికి దారి తీస్తుంది.


పశ్చిమ దేశాల సామ్రాజ్యవాద శక్తులను మామూలుగా వ్యతిరేకించే వామపక్షాలు (పశ్చిమ దేశాలలోనివి) సైతం ఆ సామ్రాజ్యవాదం తీసుకుంటున్న చర్యలను సమర్థిస్తున్న సందర్భాలు ఉన్నాయి. స్లోబోడెన్ మిలోసెవిచ్ సెర్బియాను పరిపాలిస్తున్నప్పుడు ఆ దేశంపై బాంబుల దాడికి సామ్రాజ్యవాదులు పూనుకున్నప్పుడు ఆ విధంగానే సమర్థించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధంలో కూడా ఉక్రెయిన్‌కు నాటో దేశాల మద్దతును సమర్థిస్తున్నారు. దిగ్భ్రమ గొలిపే విధంగా గాజాలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదుల మద్దతుతో కొనసాగిస్తున్న మానవ హననాన్ని వాళ్లు వ్యతిరేకించడం లేదు. చైనా విషయంలో సామ్రాజ్యవాదులు అనుసరిస్తున్న దూకుడు విషయంలో పశ్చిమ దేశాల వామపక్ష శక్తుల వైఖరి పెద్దగా భిన్నంగా లేకపో వడం కూడా ఈ ధోరణిలో అంతర్భాగమే.

> **పెట్టుబడి కేంద్రీకరణ ఉన్నత స్థాయికి చేరి, అంతర్జాతీయ పెట్టుబడి, ముఖ్యంగా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి రూపం తీసు కోవడంతో పరిస్థితి మళ్ళీ సామ్రాజ్య వాదానికి అనుకూలంగా మారింది. దానికి సోవియట్ యూనియన్ పతనం తోడైంది. ఈ సోవియట్ పతనం సైతం అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పాత్ర లేకుండా జరిగినది కాదు. ప్రపంచీకరణ ఉచ్చులోకి దేశాలను లాగి, ప్రపంచ వ్యాప్త ద్రవ్య పెట్టుబడి ప్రవాహాల వేగానికి అవి లోబడేలా చేసింది సామ్రాజ్యవాదం. నయా ఉదారవాద విధానాలను గనుక ఆ దేశాలు అమలు చేయకపోతే ఆ అంతర్జాతీయ పెట్టుబడులు వెనక్కి పోతాయని బెదిరించి ఆ విధానాలు అమలు జరిగేట్టు చేసింది.**

సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో శ్రామికవర్గపు ధోరణులకు, వారి ప్రయోజనాలకు అక్కడి వామపక్ష శక్తులు సామ్రాజ్యవాదం విషయంలో అనుసరిస్తున్న వైఖరి పూర్తి భిన్నంగా ఉంది. అక్కడి కార్మికవర్గం ఉక్రెయిన్‌లో నాటో కొనసాగిస్తున్న పరోక్ష యుద్ధాన్ని చాలా గట్టిగా వ్యతిరేకిస్తోంది. ఉక్రెయిన్‌లో ఉపయోగించడానికి ఉద్దేశించిన ఆయుధాలను ఓడలకెక్కించడానికి యూరోపియన్ కార్మికులు వ్యతిరేకించారు. ఆ వ్యతిరేకత అంత ఆశ్చర్యం కలిగించేది కాదు. ఎందుకంటే, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా యూరప్ లో ద్రవ్యోల్బణం తీవ్రంగా పెరిగి అక్కడి కార్మికులమీద తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. ఆ యుద్ధాన్ని అక్కడి వామపక్షాలు వ్యతిరేకించకపోవడంతో ఆ కార్మికులు చాలామంది ఇప్పుడు మితవాద ప్రతిపక్ష పార్టీల వైపు సానుకూలతను ప్రదర్శిస్తున్నారు. ఈ మితవాద పార్టీలు సామ్రాజ్య వాదానికి వ్యతిరేకమేమీ కాదు. కాని అవి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీని విమర్శిస్తూంటాయి (ఇటలీలో మెలనీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదే మాదిరిగా చేశాడు. అధికారంలోకి రాగానే సామ్రాజ్యవాదాన్ని పూర్తిగా బలపరుస్తున్నాడు.) ఈ పరిస్థితుల్లో పశ్చిమ దేశాల్లో వామ పక్ష శక్తులు సామ్రాజ్యవాదం పట్ల మెత్తగా వ్యవహరించడం వలన అక్కడి రాజకీయ బలాబలాలు మితవాదం వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నాయి.

చైనా ఒక పెట్టుబడిదారీ దేశం అని, అందుచేతనే ప్రపంచ వ్యాప్తంగా తన సామ్రాజ్యవాద కార్యకలాపాలను విస్తరించే క్రమంలో అమెరికాతో వైరం పాటిస్తోందని భావిస్తున్నవారు "పెట్టుబడిదారీ" అంతా "చెడ్డది" అని, "సోషలిస్టు" అంతా "మంచిది" అని కలగా పులగం చేస్తున్నారు. "నా దృష్టిలో సోషలిజం అనేది ఏ విధంగా ఉంటుందో (అది ఒక ఆదర్శప్రాయమైన దృష్టి) ఇప్పుడు కొన్ని విషయాలలో చైనాలో అందుకు భిన్నంగా జరుగుతోంది గనుక చైనా సోషలిస్టు దేశం కాజాలదు. కనుక చైనా పెట్టుబడిదారీ దేశమే" అనే విధంగా వారి అభిప్రాయం ఉంటుంది. "పెట్టుబడిదారీ", "సోషలిస్టు" అనే పదాలకు నిర్దిష్టమైన అర్థాలు ఉన్నాయి. నిర్దిష్టమైన గతి సూత్రాలతో అవి ముడిపడి వున్నాయి. కొన్ని మౌలిక ఆస్తి సంబంధాలలో అవి వేళ్ళూనుకుని ఉన్నాయి. చైనాలో పెట్టుబడిదారీ రంగం గణనీయంగా ఉందన్నమాట నిజం. అంటే అక్కడ కొన్ని పెట్టుబడిదారీ ఆస్తి సంబంధాలు ఉన్నాయి. ఐతే చైనా ఆర్థిక వ్యవస్థలో అత్యధిక భాగం ప్రభుత్వ ఆధీనంలో ఉంది. అదంతా కేంద్రీకృతంగా నిర్దేశించబడుతోంది. అందుచేత "సద్యోజనిత" (స్పాంటేనియస్) స్వభావంతో స్వయంచలితంగా ఉండే పెట్టుబడిదారీ ధోరణిలోకి అది జారిపోకుండా ఉంచుతోంది. చైనా ఆర్థిక వ్యవస్థలో, అక్కడి సమాజంలో జరుగుతున్న వాటిలో చాలా అంశాలను ఎవరైనా విమర్శించవచ్చు. కాని అది మొత్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ అని నిర్ధారించి, అందుచేతనే సామ్రాజ్యవాదులతో సరిసమానంగా తానూ అదే తరహాలో వ్యవహరిస్తోందని చెప్పడం సత్యదూరం ఔతుంది. అది విశ్లేషణపరంగా పొరపాటు మాత్రమే కాదు. ఆచరణలో అటువంటి అవగాహన అటు సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో, ఇటు మూడవ ప్రపంచ దేశాలలో ఉన్న కార్మికవర్గ ప్రయోజనాలకు భిన్నమైన దిశలో కార్యాచరణకు దారి తీస్తుంది.

ఐతే ఇక్కడ ఒక ప్రశ్న వెంటనే ఉత్పన్నమౌతుంది. అమెరికా-చైనాల నడుమ వైరుధ్యం రెండు సామ్రాజ్యవాద దేశాల నడుమ ఉండే వైరుధ్యం కాకపోతే, ఇటీవల కాలంలో అది అంత ప్రముఖంగా ఎందుకు ముందుకొచ్చింది? దీనిని తెలుసుకోవాలంటే మనం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన వెనువెంటనే ఉన్న కాలానికి వెళ్ళాలి. ఆ యుద్ధంలో పెట్టుబడిదారీ వ్యవస్థ బాగా బలహీనపడింది. తన ఉనికే కొనసాగదేమో అన్నంత వాతావరణం ఏర్పడింది. సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లోని కార్మికవర్గం యుద్ధానికి ముందున్న భారీ స్థాయి నిరుద్యోగాన్ని గాని, దారిద్ర్యాన్ని గాని భరించడానికి ఇప్పుడు సిద్ధంగా లేదు. మరోపక్క సోషలిజం ప్రపంచవ్యాప్తంగా ఎంతో పురోగమించింది. వలస, అర్ధవలస పాలనకు వ్యతిరేకంగా మూడో ప్రపంచ దేశాల్లో విముక్తి పోరాటాలు తారాస్థాయికి చేరాయి. తన మనుగడను నిలుపుకోడం కోసం పెట్టుబడిదారీ వ్యవస్థ చాలా రాయితీలు ఇవ్వక తప్ప లేదు.



సార్వత్రిక వయోజన ఓటు హక్కు, ప్రభుత్వ సంక్షేమ చర్యలు, మార్కెట్‌లో కొనుగోలు శక్తిని నిలబెట్టడం కోసం ప్రభుత్వ ప్రత్యక్ష జోక్యం, అన్నింటికీ మించి వలస దేశాల రాజకీయ స్వాతంత్ర్యాన్ని అంగీకరించడం జరిగాయి.

పెట్టుబడి కేంద్రీకరణ ఉన్నత స్థాయికి చేరి, అంతర్జాతీయ పెట్టుబడి, ముఖ్యంగా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి రూపం తీసు కోవడంతో పరిస్థితి మళ్ళీ సామ్రాజ్యవాదానికి అనుకూలంగా మారింది. దానికి సోవియట్ యూనియన్ పతనం తోడైంది. ఈ సోవియట్ పతనం సైతం అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పాత్ర లేకుండా జరిగినది కాదు. ప్రపంచీకరణ ఉచ్చులోకి దేశాలను లాగి, ప్రపంచవ్యాప్త ద్రవ్య పెట్టుబడి ప్రవాహాల వేగానికి అవి లోబడేలా చేసింది సామ్రాజ్యవాదం. నయా ఉదారవాద విధానాలను గనుక ఆ దేశాలు అమలు చేయకపోతే ఆ అంతర్జాతీయ పెట్టుబడులు వెనక్కి పోతాయని బెదిరించి ఆ విధానాలు అమలు జరిగేట్టు చేసింది. దాని ఫలితంగా ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు ప్రభుత్వ నియంత్రణ కింద నడిచే పరిస్థితి లేకుండా పోయింది. మూడవ ప్రపంచ దేశాల వనరుల్లో చాలా భాగం మళ్ళీ సామ్రాజ్యవాదుల ఆధీనంలోకి వచ్చి చేరింది. ఆ మూడో ప్రపంచ దేశాలలో భూమిని ఏ విధంగా వినియోగించాలన్నది సైతం సామ్రాజ్యవాదమే నిర్దేశిస్తున్నది.

> **పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభం ముదురుతున్న కొద్దీ, మూడవ ప్రపంచ దేశాలను అణచివేయడం కూడా పెరుగుతుంది. సామ్రాజ్యవాద ఒత్తిళ్ళకు తలొగ్గి ఈ దేశాలు అమలు చేస్తున్న "పొదుపు చర్యల" ఫలితంగా తాము చెల్లించవలసిన విదేశీ రుణ వాయిదాలను చెల్లించలేని స్థితిలో మూడవ ప్రపంచ దేశాలు పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వాటికి చైనా సహాయం అందిస్తోంది. ఆ తోడ్పాటు అందుకుంటున్న మూడవ ప్రపంచ దేశాలు సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని ప్రతిఘటిస్తున్నాయి. దాంతో అమెరికా- చైనా వైరుధ్యం మరింత తీవ్రం కానుంది. దాంతోపాటు చైనా వ్యతిరేక ప్రచారమూ పశ్చిమ సంపన్న దేశాలలో మరింత ఎక్కువ కానుంది.**

సామ్రాజ్యవాద పెత్తనం మళ్ళీ బలపడిన నేపథ్యంలో మనం అమెరికా-చైనాల నడుమ వైరుధ్యాన్ని చూడాలి. ఉక్రెయిన్ యుద్ధంతో సహా అనేక వర్తమాన పరిణామాలను కూడా ఈ నేపథ్యంలోనే చూడాలి. సామ్రాజ్యవాదం తిరిగి బలపడిన తీరులో రెండు ధోరణులు కనపడతాయి: మొదటిది: చైనా తదితర దేశాల నుండి వచ్చే సరుకులకు సంపన్న దేశాలలో ప్రవేశానికి అవకాశం కల్పించడం, సంపన్న దేశాల నుండి చైనా వంటి దేశాలకు పరిశ్రమలను తరలించడం. ప్రపంచ డిమాండ్‌ను అందుకోడానికి వీలుగా ఆ దేశాలలో చౌకగా లభించే కార్మిక శ్రమశక్తిని వాడుకోవడం దీని ఉద్దేశ్యం. దీని ఫలితంగా చైనా తదితర దేశాల ఆర్థిక పురోగతి వేగం పుంజుకుంది (ఏదేశాలలోకి సంపన్న దేశాల పరిశ్రమలను తరలించారో, ఏ దేశాల నుండి సంపన్న దేశాలు సరుకుల ప్రవేశానికి అనుమతించాయో ఆ దేశాలలో మాత్రమే). చైనాలో ఆర్థిక పురోగతి ఏ స్థాయికి చేరిందంటే ఆఖరికి అమెరికా కూడా చైనా తనకు ప్రమాదకారిగా తయారు కాగలదని భావించసాగింది. రెండవ ధోరణి: అమెరికాలో "హౌసింగ్" బుడగ పేలిపోయి, దాని పర్యవసానాలు అంటువ్యాధి మాదిరిగా మొత్తం నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థనే చుట్టుముట్టి సంక్షోభంలోకి నెట్టింది.

ఈ రెండు కారణాల రీత్యా, ఇప్పుడు అమెరికా తన ఆర్థిక వ్యవస్థను చైనా, తదితర దేశాల నుండి వచ్చిపడే దిగుమతుల నుండి రక్షించుకోవాలని చూస్తోంది. ఇప్పటిదాకా, ఈ దిగుమతుల వెనక ప్రధాన పాత్ర అమెరికన్ పెట్టుబడిదే. ఐనప్పటికీ, అవి అదే మాదిరిగా కొనసాగితే అమెరికాలోని పరిశ్రమలు మూతబడక తప్పదు. మొదట్లో చైనాలో చేపట్టిన "ఆర్థిక సంస్కరణలను" చాలా గొప్పగా శ్లాఘించిన అమెరికా ఇప్పుడు చైనా "తోక కత్తిరించాలని" మాట్లాడుతోంది. ఈ మార్పు వెనుక నయా ఉదారవాద వ్యవస్థ కూరుకు పోయిన సంక్షోభం పాత్ర ఉంది. అందులోంచి బయటపడడానికి మళ్ళీ సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలి. అదొక్కటే దాని ముందున్న దారి. కాని, చైనా, ఆ దేశం ప్రేరణతో మరికొన్ని దేశాలు ఆ ఆధిపత్యాన్ని సవాలు చేస్తున్నాయి. అమెరికా, చైనాల నడుమ వైరుధ్యం పెద్దదవడానికి వెనుక ఇదే కారణం. పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభం ముదురుతున్న కొద్దీ, మూడవ ప్రపంచ దేశాలను అణచివేయడం కూడా పెరుగుతుంది. సామ్రాజ్యవాద ఒత్తిళ్ళకు తలొగ్గి ఈ దేశాలు అమలు చేస్తున్న "పొదుపు చర్యల" ఫలితంగా తాము చెల్లించవలసిన విదేశీ రుణ వాయిదాలను చెల్లించలేని స్థితిలో మూడవ ప్రపంచ దేశాలు పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వాటికి చైనా సహాయం అందిస్తోంది. ఆ తోడ్పాటు అందుకుంటున్న మూడవ ప్రపంచ దేశాలు సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని ప్రతిఘటిస్తున్నాయి. దాంతో అమెరికా- చైనా వైరుధ్యం మరింత తీవ్రం కానుంది. దాంతోపాటు చైనా వ్యతిరేక ప్రచారమూ పశ్చిమ సంపన్న దేశాలలో మరింత ఎక్కువ కానుంది.

(స్వేచ్ఛానుసరణ)

> "ప్రపంచంలో ఎక్కడ ఆపద ఉన్నా స్పందించడానికి సిద్ధంగా ఉండాలి"
> - చే గువేరా
>
> **యుద్ధాలలో విజేతలు ఉండరు, అందరూ పరాజితులే** - ఐక్యరాజ్యసమితి

పాలస్తీనా సమూల విధ్వంసానికి అమెరికా, ఇజ్రాయిల్ కుట్రలు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ గత 25 రోజులుగా అత్యంత దుర్మార్గంగా సాగిస్తున్న మారణ కాండకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఇప్పటికే 10 వేల కు మందికి పైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో మహిళలు, చిన్నారులు అత్యధికం. అనేక మంది జర్నలిస్టులు మరణించారు. వేలాది మంది ఆసుపత్రుల పాలయ్యారు. ఆసుపత్రులు, విద్యాలయాలను సైతం వదిలిపెట్టడం లేదు. విద్యుత్తు, ఆహారం, మంచినీరు, వైద్యం వంటి కనీస అవసరాలకు ప్రజలు దూరమవు తున్నారు. అత్యధిక జనసాంద్రత కల్గిన ప్రాంతం గాజా. దాదాపు 10 లక్షల మంది ప్రజలు తమ ఇళ్ళ నుండి వెళ్ళిపోయారు. సుమారు 23 లక్షల మంది ప్రజలు నివసిస్తున్న గాజా ప్రాంతం బాంబుల దాడులతో అతలాకుతలమైంది. చివరకు తమ ప్రాణాలను కాపాడుకునేందుకు ప్రజలు అల్లాడి పోతుండటం అక్కడ నెలకొన్న భయంకర పరిస్థితులను తేటతెల్లం చేస్తోంది. ప్రపంచ దేశాలతో పాటు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మెజారిటీ తీర్మానం చేసి యుద్ధాన్ని వెంటనే ఆపేయాలని విజ్ఞప్తి చేసినా ఇజ్రాయిల్ ఖాతరు చేయడం లేదు. పాలస్తీనాను ఈ దెబ్బతో తుడిచి పెట్టేయాలని, మొత్తం ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలని నిశ్చయించుకుంది. ఇజ్రాయిల్ కుట్రలకు వంతపాడుతూ అమెరికా అత్యంత కిరాతక పాత్ర పోషిస్తోంది. మానవత్వం, ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి మాట్లాడే నైతిక హక్కును అమెరికా పూర్తిగా కోల్పోయింది.

అక్టోబర్ 7న ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి చేయడం పట్ల మొదట విమర్శలు తలెత్తాయి. అయితే ఈ దాడి ఎందుకు చేయాల్సి వచ్చిందనేది తర్వాత అర్థమైంది అందరికీ. పాలస్తీనా సమస్యను దశా బ్దాలుగా పరిష్కరించేందుకు ముందుకు రాకపోగా అక్కడి ప్రాంతాలను ఆక్రమించుకుంటూ ప్రజలపై హింసకు పాల్పడింది ఇజ్రాయిల్ కాదా? అసలు హమాస్‌ను సృష్టించి, దానికి ప్రాణం పోసింది ఇజ్రాయిల్ కాదా? గాజా స్ట్రిప్, వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలెం ప్రాంతా లను ఏకపక్షంగా గుప్పిటపట్టి పాలస్తీనా స్వతంత్రతను నిరాకరిస్తూ అమెరికా అండదండలతో నిత్యం పాలస్తీనా ప్రజలను అనేక చిత్రహింసలకు గురిచేశారు. వారి సంప దను కొల్లగొట్టారు. ఆ ప్రాంతాన్ని యుద్ధ భూమిగా మార్చింది ఇజ్రాయిల్ దుందుడుకు వైఖరే. 1948లో ఏర్పడిన నాటి నుండి ఇజ్రాయిల్ దేశం పాలస్తీనాలో భూ ఆక్రమణకు పాల్పడుతూనే ఉన్నది. రాజకీయ అస్థిరతను ఎదుర్కొంటున్న ప్రస్తుత ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు పాలస్తీనా అణచివేతకు పాల్పడుతున్నాడు. కాల్పులు విరమణను ఎట్టి పరిస్థితుల్లో పాటించబోమని, అలా చేస్తే హమాస్ తిరిగి పుంజుకుంటుందని, ఉగ్ర వాదం పెరిగిపోతుందని ఇజ్రాయిల్ నేతలు చెప్పడం వారి దురంహకారాన్ని స్పష్టం చేస్తున్నాయి.

1967 నాటికి ముందున్న భూ సరిహద్దులతో పాలస్తీనాను ఏర్పాటు చేయాలని, తూర్పు జెరూసలెం దేశ రాజధానిగా ఉండాలని ఏనాడో ఐక్యరాజ్య సమితి తీర్మానం చేసింది. పాలస్తీనా విమోచనా సంస్థ (పి.ఎల్.ఓ) అధ్యక్షునిగా యాసర్ అరా ఫత్‌కు ఐ.రా.సతో పాటు ప్రపంచ దేశా లు మద్దతుగా నిలిచాయి. పశ్చిమాసియాపై తన పట్టు ను నిలబెట్టుకోవడానికి, ఆ ప్రాంతంలోని చమురు నిల్వలపై కన్నేసిన అమెరికా ప్రతి సందర్భంలోను ఇజ్రాయిల్ అరాచకాలకు బాసటగా నిలిచింది. నిరంతరం యుద్ధ కాంక్షను ప్రేరేపిస్తూ ఘర్షణలకు ఆజ్యం పోస్తోంది. గత 56 ఏండ్లుగా పాలస్తీనా ప్రాంతంలో అణచివేత జరుగుతూనే ఉన్నది.





వి.వి.కే. సురేష్
94403 45850

తక్షణమే కాల్పులు విరమణ పాటించి, శాంతి నెల కొల్పాలని, ప్రజ లకు మానవతా సహాయం అందచే యాలని ఐక్యరాజ్య సమితిలో జోర్డాన్ ప్రవేశపెట్టిన తీర్మా నానికి 120 దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి. 44 దేశాలు గైర్హాజరు కాగా అమెరికాతో సహా 14 దేశాలు తీర్మా నాన్ని వ్యతిరేకించాయి. మరి ప్రపంచంలోనే అతి గొప్ప ప్రజాస్వామ్య దేశాలని చెప్పుకుంటున్న అమెరికా, బ్రిటన్‌లు ప్రజాస్వామ్య పద్ధతులను, విలువలను పైగా మెజారిటీ నిర్ణయాలను గౌరవించాలి కదా! ప్రజా స్వామ్య దేశాలకు భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ తల్లి వంటిదని మన ప్రధాన మంత్రి, విదేశాంగ శాఖా మంత్రి ఘనంగా చెబుతూ ఉంటారు. పాలస్తీనాలో మానవత్వం మంట కలసిపోతుంటే ఐ.రా.సలో మనదేశ ప్రతినిధి గైర్హాజరు కావడం సహేతుకం కాదు. అలీనోద్యమ వ్యవస్థ ఏర్పడటంలో ముఖ్య భూమిక పోషించి ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా ఉన్న చరిత్ర మనది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీ వంటి వారి ఆలోచనలకు భిన్నంగా మన విదేశాంగ విధానం అమెరికాకు అనుకూలంగా మారడం మన దేశ గౌరవ ప్రతిష్టలకు భంగకరం. ఇజ్రా యిల్ జరుపు తున్న అనాలోచిత, అమానుష, అమానవీయ దాడులను మన దేశం అడ్డుకో వాలి. పాలస్తీనా సమస్యపై మన ప్రధాని కొంతమంది విదేశీ నేతలతో మాట్లాడారు. భారత్ తరపున కొంత మేరకు మానవతా సహాయం అందజేయటం జరిగింది. అయితే మనదేశం నిర్వర్తించాల్సిన పాత్ర అత్యంత ముఖ్యమైనది. అమెరికా కనుసన్నల్లో ఇజ్రాయిల్ చేస్తున్న ఊచకోతను గట్టిగా నిలదీయాలి. తీవ్రంగా నిరసించాలి.

పాలస్తీనా ప్రజలకు ప్రపంచ దేశాలలో వ్యక్తమవుతున్న సంఘీభావం అపూర్వం. హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం ఎదుట వేలాది మంది పాలస్తీనీయులకు మద్దతుగా ప్రదర్శన చేశారు. ఇజ్రాయిల్ దాడులను ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు ఐ.రా.సకు చెందిన మొత్తం 11 సంస్థలు నిరసించాయి. లండన్‌లో జరిగిన భారీ ప్రదర్శనలో సుమారు 5 లక్షల మంది పాల్గొన్నారు. తక్షణమే దాడులను విడనాడాలని 22 అరబ్ దేశాలు కోరాయి. అమెరికాలో కూడ పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై యుద్ధోన్మాదాన్ని ఖండించడం చూశాం. జీ7కు చెందిన ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, ఇటలీతో సహా పలు దేశాలు వెంటనే యుద్ధాన్ని విడనాడాలని ఇజ్రాయిల్‌ను కోరాయి. భారత్‌లో కూడ ప్రజలు అనేక ప్రాంతాల్లో ప్రదర్శనలో పాల్గొన్నారు.

పాలస్తీనాపై చేస్తున్న యుద్ధాన్ని తక్షణమే ఇజ్రాయిల్ విరమించేలా ప్రయత్నాలు మరింత తీవ్రతరం కావాలి. పాలస్తీనాను స్వతంత్రదేశంగా ప్రకటించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా అంతర్జాతీయ సమాజం కృషి చేయాలి. దీనికి ఐ.రా.స., మనదేశం గట్టిగా పూనుకోవాలి. పాలస్తీనా ప్రజల జీవితా వసరాలను, వారి హక్కులు కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు మరింత విస్తృతంగా జరగాలి. ప్రపంచ మానవాళి నుండి స్పందన, ఒత్తిడి, సంఘీభావం పెద్దఎత్తున పెరగాలి.

> **పాలస్తీనాపై చేస్తున్న యుద్ధాన్ని తక్షణమే ఇజ్రాయిల్ విరమించేలా ప్రయత్నాలు మరింత తీవ్రతరం కావాలి. పాలస్తీనాను స్వతంత్రదేశంగా ప్రకటించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా అంతర్జాతీయ సమాజం కృషి చేయాలి. దీనికి ఐ.రా.స., మనదేశం గట్టిగా పూనుకోవాలి. పాలస్తీనా ప్రజల జీవితావసరాలను, వారి హక్కులను కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు మరింత విస్తృతంగా జరగాలి. ప్రపంచ మానవాళి నుండి స్పందన, ఒత్తిడి, సంఘీభావం పెద్ద ఎత్తున పెరగాలి.**

'అందరికీ న్యాయం' అందుతుందా?

భారతదేశ రాజ్యాంగంలో పొందుపరిచిన అధికరణం 14, 22ల ద్వారా చట్టం ముందు అందరూ సమానమని, అందరికీ న్యాయం పొందే ప్రాథమిక హక్కు ఉందని స్పష్టం చేసింది. ఆర్థిక అసమానతలు, కులవివక్ష, పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగ సమస్యల కారణంగా పేదలకు న్యాయం సత్వరమే అందడం లేదని చరిత్ర చెబుతున్నది. దీనిని దృష్టిలో ఉంచుకొని అందరికీ న్యాయ సేవలు, సత్వరమే ఉచిత న్యాయం అందించే విధానపరమైన అంశాల్లో సామాన్య ప్రజానీకానికి అవగాహన కల్పించే సదుద్దేశంతో ప్రతియేటా 09 నవంబర్ రోజున "జాతీయ న్యాయ సేవల దినం (నేషనల్ లీగల్ సర్వీసెస్ డే)"పాటిస్తోంది.

1995లో దేశ సుప్రీం కోర్టు ప్రారంభించిన జాతీయ న్యాయ సేవల దినం ద్వారా పేద, బడుగు, నిరక్షరాస్యులకు ఉచితంగా సివిల్, క్రిమినల్, రెవెన్యూ కోర్టులు, ట్రిబ్యునల్స్ ద్వారా న్యాయ సేవలు అందించే సదుపాయాలను ప్రచారం చేస్తోంది. నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలు, న్యాయ సలహాలు, న్యాయ సేవల విస్తరణ, న్యాయసేవల అవగాహన, లోక్‌అదాలత్‌ల నిర్వహణ, దీర్ఘకాలిక సమస్యలకు సత్వర పరిష్కారం, హింసా బాధి తులకు పరిహారం అందించుట వంటి లక్ష్యాలతో న్యాయ సేవల విస్తరణ జరుగుతోంది. ఉచిత న్యాయ సేవలు పొందేందుకు అర్హత కలిగిన వారిలో పేద మహిళలు, పిల్లలు, అంగవైక ల్యంతో బాధ పడేవారు, దళితులు, గిరిజనులు, పారిశ్రా మిక కార్మికులు, కస్టడీలో ఉన్నవారు, ప్రకతి వైపరీత్యాల బాధితులు, కుల వివక్షకు గురైన వారు, భిక్షాటన చేసేవారు, మానవ అక్రమ రవాణా చేసే వారు, వార్షిక ఆదాయం రూ. లక్ష లోపు ఉన్నవారు వస్తారు.

అన్ని వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించే ప్రత్యామ్నాయ వివాద పరిష్కార సంస్థల్లో జాతీయ న్యాయ సేవా సంస్థ (నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ-నల్సా), రాష్ట్ర న్యాయ సేవా సంస్థ (స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ), జిల్లా న్యాయ సేవా సంస్థ (డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ), సబ్‌డివిజనల్ స్థాయి న్యాయ సేవా సంస్థ (సబ్‌డివిజనల్ లెవల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)లు వివిధ స్థాయిల్లో అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటుగా సుప్రీమ్ కోర్టు, హైకోర్ట్ న్యాయ సేవా కమిటీలు తమ విధులను నిర్వహిస్తూ ఉన్నాయి. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం, 1987 ద్వారా చట్టం చేయబడిన తరువాత 1995 నుంచి అమలు అవుతున్నది.

నేషనల్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా దేశవ్యాప్తంగా లోక్ అదాలత్‌ల నిర్వహణ, లీగల్ లిటరసీ క్యాంపులు, మధ్యవర్తిత్వం, ఉచిత న్యాయ సలహాలు అందించే ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆర్థిక, సామాజిక, లింగ వివక్షలు లేకుండా అందరికీ న్యాయం అందించడం రాజ్యాంగం విధించిన భాధ్యతగా నల్సా ఏర్పాటు చేయబడింది. ఖరీదైన న్యాయ వ్యవస్థ దేశ నిరుపేదలకు, నిమ్నజాతులకు, బడుగు వర్గాలకు దూరంగా ఉండ టంతో అందరికీ న్యాయం అందడం లేదని నిరాశ పడే అభాగ్యులకు అండగా ఉంటూ, లీగల్ సర్వీసెస్ అథారిటీ స్వతంత్ర విభాగంగా, పేద ప్రజల ముంగిట్లో విధిగా సత్వర ఉచిత న్యాయాన్ని అందిస్తోంది. అయితే దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసర ముంది. సత్వరమే న్యాయం అందకపోతే న్యాయ సేవాసంస్థల్ని ఆశ్రయించాలి. అందరికీ సమానంగా న్యాయాన్ని అందించే మహత్తర యజ్ఞంలో ప్రజలు కూడా భాగస్వాములవ్వాలి.

(నేడు 'జాతీయ న్యాయ సేవల దినం')

- డా. బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

కరెంట్ కావాలా..? కాంగ్రెస్ కావాలా..?

- సంగారెడ్డి అభివృద్ధి బాధ్యత తీసుకుంటా
- కర్నాటకలో కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది
- మీరేసే ఓటు ప్రభాకర్‌కు కాదు కేసీఆర్‌కు..
- సంగారెడ్డిలో భారీ రోడ్ షో
- విద్యార్థి, యువజన ఆత్మీయ సభలో మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

24 గంటలు వచ్చే కరెంట్ కావాలా.. కాలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు... పేలిపోయే మోటర్లతో ఇబ్బంది పెట్టి కరెంట్ లేకుండా చేసే కాంగ్రెస్ కావాలా.. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటేయాలని ఐటీ శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. బుధవారం సంగారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ గెలుపును ఆకాంక్షిస్తూ పట్టణంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. కంది కింగ్స్ దాబా నుంచి సంగారెడ్డి పాత బస్టాండ్ వరకు వేలాది మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. కేటీఆర్‌కు విద్యార్థి, యుజనులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గంజి మైదానంలో నిర్వహించిన విద్యార్థి, యువజన ఆత్మీయ సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. చింత ప్రభాకర్ గెలుపు కోసం విద్యార్థి, యువజనులు నిర్వహించిన రోడ్ షో చూస్తుంటే జోష్ కాదు.. గెలుపు జులూస్‌లా కనిపించిందన్నారు. సంగారెడ్డి ప్రజలేసే ఓటు చింత ప్రభాకర్‌కు కాదని సీఎం కేసీఆర్‌కు వేసినట్లని తెలిపారు. సంగారెడ్డికి పక్కనే 50 కి.మీ దూరంలో ఉన్న కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అక్కడ కరెంట్ పోయిందన్నారు. రైతులకు ఐదు గంటల కరెంట్ కూడా ఇవ్వట్లేదన్నారు. ఏవేవో కబుర్లు చెబుతూ ఒక్క ఛాన్స్ ఇవ్వమని కాంగ్రెసోళ్లు అడుగుతున్నారని, ఒక్కసారేమీ 11 సార్లు చాన్స్ ఇచ్చినా ప్రజలకు ఏం చేశారో తెల్వదా అని ప్రశ్నించారు. కానీ ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్ఎస్.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో మైనార్టీల అభివృద్ధి కోసం రూ.12 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఖర్చు చేసింది కేసీఆర్ మాత్రమేనన్నారు. దేశంలో బీజేపీకి పాలనకు వ్యతిరేకంగా కేసీఆర్ పోరాడుతుంటే కాంగ్రెసోళ్లు బీజేపీకి బీఆర్ఎస్ బీటీం అంటున్నారంటే అర్థం పర్థంలేదన్నారు. కేసీఆర్ అంటే బీజేపీ, కాంగ్రెస్‌కు భయం పట్టుకుందన్నారు.

ప్రాణమున్నంత కాలం ప్రజలతోనే ఉంటా: చింత ప్రభాకర్

బొందిలో ప్రాణమున్నంత కాలం ప్రజలతోనే ఉంటానని బీఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డిలో 2014లో ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యే అయ్యే అవకాశమిస్తే నియోజవకర్గ అభివృద్ధికి పాటుపడ్డానన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల మధ్యనే ఉంటూ సేవ చేశానన్నారు. నాకు ఆరోగ్యం బాగలేకపోతే ప్రజలు, మహిళలు చేసిన ప్రార్థనలు, ఇచ్చిన దీవనల వల్లనే మీ మధ్యలో ఉండగలుగుతున్నానని ఉద్వేగ భరితంగా చెప్పారు. నియోజకవర్గంలో ఐటీ హబ్, సంగారెడ్డి వరకు మెట్రో లైన్ కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్జీఓ మాజీ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, నియోజకవర్గ సమన్వయ కర్త పట్నం మాణిక్యం, సీడీపీ చైర్మెన్ కాసర్ల బుచ్చిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రవి, వైస్ చైర్‌పర్సన్ లతా విజయేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మాదిగల విశ్వరూప సభను విజయ వంతం చేయండి



- ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ

నవతెలంగాణ బ్యూరో, హైదరాబాద్

ఈనెల11న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగ, ఉపకులాల విశ్వరూప సభను విజయ వంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు నిచ్చారు. బుధవారం హైదరాబాద్, సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా మద్దతు తెలపాలనే డిమాండ్‌తో ఏర్పాటు చేసే ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్నట్టు తెలిపారు. మాదిగ సబ్బండ వర్ణాలు స్వచ్ఛందంగా తరలి వచ్చి ఈ సభను విజయ వంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా అయన విశ్వరూప సభకు సంబంధించిన కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గొవింద్ నరేష్ మాదిగ, నాయకులు, నరేందర్ బాబు మాదిగ, ఇనుముల నరసయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు


- ముదిరాజ్ చైతన్య వేదిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పటాన్‌చెరు నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్‌ను నీలం మధు ముదిరాజ్‌కు కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీకి ముదిరాజ్ చైతన్య వేదిక ధన్యవాదాలు తెలిపింది. బుధవారం హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వేదిక రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్ మాట్లాడుతూ సోనియాగాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్‌ల మద్ధతు కాంగ్రెస్ పార్టీకుంటుందని స్పష్టం చేశారు. నీలం మధుపై రాజకీయంగా ఎదుర్కోలేక అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ నర్సింహా ముదిరాజ్, పుట్టి భాస్కర్ ముదిరాజ్, సురేష్, నవీన్, వెంకటేష్, స్వామి ముదిరాజ్ తదితర రాష్ట్ర , జిల్లా, నియోజక వర్గాల నాయకులు పాల్గొన్నారు.

కాళేశ్వరంపై ఎరక్కపోయి ఇరుక్కున్న కిషన్‌రెడ్డి

- సీబీఐ మాజీ డైరెక్టర్ వ్యాఖ్యలతో సాగునీటి శాఖలో ఆందోళన



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టు కాళేశ్వరం ఎత్తిపోతలపై దేశవ్యాప్తంగా చర్చోపచర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. గత రెండు వారాలుగా ప్రాజెక్టు వైఫల్యానికి మీరంటే మీరే కారణమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపైమరొకరు అరోపణలు, విమర్శలు చేసుకుంటున్న విషయమూ విదితమే. ఈనేపథ్యంలో కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి ఇటీవల తరచుగా రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాస్తే సీబీఐతో విచారణ జరిస్తామంటూ జపంచేస్తున్నారు.

గత వారం రోజుల నుంచి సదరు మంత్రి ఇదే పాట పాడుతున్నారు. కాగా బుధవారం ఢిల్లీలో ఇదే రకమైన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అంగీకరిస్తే రెండు గంటల్లోనే కాళేశ్వరంపై కేంద్రం, సీబీఐ విచారణ జరుపుతుందంటూ' పాత పాటనే మళ్లీ కొనసాగించారు. ఈసారీ స్పందన మాత్రం విభిన్నంగా వచ్చింది. దీనికి ఏకంగా సీబీఐ మాజీ డైరెక్టర్ నాగేశ్వరరావు స్పందిస్తూ ' కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి అవసరం లేదనీ, కేంద్రమే నేరుగా జరపొచ్చని' వ్యాఖ్యానించారు. కేంద్ర జలశక్తి శాఖే సీబీఐ విచారణను కోరవచ్చని నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. కేంద్రానికి చెందిన 10 ఏజెన్సీలే కాళేశ్వరానికి అనుమతులిచ్చాయని గుర్తు చేశారు. ఈనేపథ్యంలో కేంద్రమే సీబీఐని విచారణకు ఆదేశించవచ్చన్నారు. అవినీతి నిరోధక చట్టం 17(ఎ) ప్రచారం కేంద్ర జలశక్తి శాఖ సీబీఐ విచారణను కోరవచ్చన్నారు. దీనికి కేసీఆర్ సర్కారు అనుమతి అవసరం లేదని అభిప్రాయపడ్డారు.సీబీఐ విచారణలో రాష్ట్రప్రభుత్వ అధికారులు నిందితులుగా తేలితే అప్పుడు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 19 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ అనుమతి అవసరం ఉంటుందని గుర్తు చేశారు. దీంతో కిషన్‌రెడ్డి ఎర్కపోయి ఇర్కున్నట్టయిందని బీజేపీ శ్రేణులు చెబుతున్నాయి.కేంద్ర మంత్రి నీళ్లమింగే పరిస్థితులు ఏర్పడ్డాయని అంటున్నారు. నాగేశ్వర్‌రావు కామెంట్లు రాష్ట్ర సాగునీటి శాఖలోనూ ప్రకంపనాలు సృష్టిస్తున్నాయి. నిజంగానే కేంద్ర ప్రభుత్వం ఆదేశిస్తే తమ పరిస్థితి ఎంటనే ఆందోళనలో వారున్నారు. ఏకంగా సీబీఐ మాజీ డైరెక్టరు చేసిన వాఖ్యలతో ఒకింత టెన్షన్‌కు గురవుతున్నట్టు సమాచారం. ఇటు కేంద్ర జలశక్తి శాఖ, సీడబ్ల్యూసీ, ఎన్‌డిఎస్‌ఏ అధికారులే ఆలోచన చేసే అవకాశాలున్నాయి.

సవాళ్లను ఎదుర్కోవాలి

- ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : ఎంజీయూ 3వ స్నాతకోత్సవంలో గవర్నర్ డా.తమిళిసై
- పండుగలా స్నాతకోత్సవం



నవతెలంగాణ - నార్కట్‌పల్లి

సవాళ్లను ఎదుర్కొంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఛాన్స్‌లర్ గవర్నర్ డా.తమిళిసై సౌందరరాజన్ విద్యార్థులకు సూచించారు. బుధవారం నల్లగొండ జిల్లా మహాత్మా గాంధీ యూనివర్సిటీ 3వ స్నాతకోత్సవం నిర్వహించారు. గవర్నర్, ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య ఎస్.రామచంద్రం విద్యార్థులకు పీహెచ్‌డీ డిగ్రీలు, బంగారు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. కలుపుగోలుతనం, సమానత్వం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా.. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం రాణించాలని సూచించారు. మెరుగైన అభ్యాసం, భాగస్వామ్యం కోసం పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్ అయిన ఛాన్స్‌లర్స్ కనెక్ట్‌ను స్వీకరించాలన్నారు. సవాలుతో కూడిన పరిస్థితుల్లోనూ సానుకూలతను కొనసాగించాలని చెప్పారు.

రూ.90 కోట్లతో యూనివర్సిటీ అభివృద్ధి చేశాం : వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య గోపాల్ రెడ్డి

2007లో ప్రారంభమైన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని 90 కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివద్ధి చేసుకున్నామని వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు. స్నాతకోత్సవం కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ.. గత విద్యా సంవత్సరాల్లో విశ్వవిద్యాలయంలో జరిగిన అభివృద్ధి, సాధించిన విజయాలను వివరించారు. 2018 -19, 2019 20, 2020 -21 విద్యా సంవత్సరాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిగ్రీలను అందజేశారు. మొత్తం 17 మంది విద్యార్థులు డాక్టరేట్ పట్టాను, 40 మంది విద్యార్థులు బంగారు పథకాలను అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎస్.రామచంద్రం మాట్లాడుతూ.. నైతిక స్పృహతో కూడిన సమాజాన్ని నిర్మించాలన్నారు.

అంతకు ముందు గవర్నర్‌కు ఆచార్య గోపాల్ రెడ్డి, రిజిస్టర్ అల్వాల రవి, కలెక్టర్ కర్మన్, నల్లగొండ ఎస్పీ కె.అపూర్వరావు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిర్యాల రమేష్, పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య లక్ష్మీకాంత రాథోడ్, ఎంజీయూ పూర్వ రిజిస్ట్రార్లు ఆచార్య కట్ట ముత్యంరెడ్డి, ఆచార్య ఎం.యాదగిరి, ఆచార్య తుమ్మ కృష్ణారావు, ప్రిన్సిపాల్ డా. అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

సొంత జాగా ఉన్నోళ్లకు రూ.10 లక్షల సాయం

- విద్యావైద్యం ఉచితంగా అందిస్తాం
- ఉపాధి హామీ పనిదినాలు 200, వేతనం రూ.600కు పెంపు
- ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ
- పంట పెట్టుబడి సహాయం రూ.20 వేలు
- సీపీఐ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సొంత ఇంటి జాగా ఉన్నోళ్లకు గృహ నిర్మానానికి రూ.10 లక్షలు ఆర్థిక సాయం చేయనున్నట్టు సీపీఐ రాష్ట్ర సమితి ప్రకటించింది. పట్టణ ప్రాంతాల్లో గతంలో మాదిరిగా మధ్య తరగతి ప్రజలకు హౌజింగ్ బోర్డు ద్వారా నెల వాయిదాలతో ఇండ్ల నిర్మాణం చేపడతామని తెలిపింది. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు ఇస్తామని పేర్కొంది. బుధవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో సీపీఐ జాతీయ కార్యదర్శులు కె నారాయణ, సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ కలిసి పోటీ చేస్తున్నాయని ప్రకటించింది. రాబోయే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఎన్నికల ప్రణాళిక అమలుకు కృషి చేస్తామని పేర్కొంది. బీఆర్ఎస్ హయాంలో అణచివేయబడిన ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను తక్షణమే పునరుద్ధరించాలని తెలిపింది. ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా ఉంటూ ఎన్నికల ప్రణాళిక అమలుకు సలహా, సూచనల స్వీకరణకు తెలంగాణ స్టేట్ కన్సల్టేటివ్, అడ్వైజరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలని సూచించింది. ప్రజాస్వామిక ఉద్యమాల అణచివేతలో భాగంగా బనాయించిన అక్రమ కేసులను ఎత్తేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, కలవేణి శంకర్, పశ్యపద్మ, బాలనర్సింహా, హేమంత్‌కుమార్, ఈటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు

- అర్హులైన పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు గృహాలకు ఉచిత కరెంటు
- విద్యుత్ బిల్లుల్లో అవలంబిస్తున్న అశాస్త్రీయమైన నాన్‌టెలిస్కోపిక్ విధానం రద్దు
- రైతుకు పట్ట పెట్టుబడి సహాయం ఎకరాకు రూ.20 వేలు
- విద్యావైద్యం ఉచితంగా అందించుట
- కేరళ తరహాలో రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీ ధరలపై 13 రకాల నిత్యావసర వస్తువుల పంపిణీ
- సెప్టెంబర్ 17ను కర్నాటక, మహారాష్ట్ర తరహాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా ఉత్సవాలు
- ఆర్‌వో చట్టాన్ని సవరించి పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను పరిశీలించి పట్టాలివ్వడం
- అన్యాక్రాంతమైన గిరిజన అసైన్డ్ భూములను తిరిగి ఇప్పించుట
- పోడు సాగు చేస్తున్న అర్హులైన గిరిజనులందరికీ అటవీ హక్కుల చట్టం అమలు, హక్కు పత్రాలు అందజేయుట
- ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంపిణీ
- భూ నిర్వాసితులకు 2013 చట్టం అమలు
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలకు, అవినీతికి బాధ్యులైన వారిపై నిర్ణీత కాలవ్యవధిలో చట్టపరమైన కఠిన చర్యలు
- ప్రభుత్వ రంగాన్ని కాపాడాలి. అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం రూ.26 వేలు ఇవ్వాలి.
- కొత్త ప్రభుత్వం ఏర్పడి ఆర్నెల్లలోగా మెగా డీఎస్సీ నిర్వహించి అవసరమున్న 20 వేల ఉపాధ్యాయుల నియామకం
- విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనేతర ఖాళీల భర్తీ
- ఏటా నిర్దిష్ట కాలవ్యవధిలో ప్రభుత్వ ఖాళీల భర్తీకి ప్రత్యేక ఉద్యోగాల క్యాలెండర్
- పట్టణ ఉపాధి హామీ పథకం ఏర్పాటు
- బీసీ సబ్‌ప్లాన్ రూపొందించుట
- ఒకేసారి రూ.రెండు లక్షల వరకు పంట రుణాలు మాఫీ
- ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించడం
- అటవీ హక్కుల చట్టంలో గిరిజనులతోపాటు ఆ ప్రాంత పేదలకు హక్కులు
- పోడు వ్యవసాయం చేసుకుంటున్న దళితులకు పట్టాలు
- భృతి పథకం ద్వారా నెలకు రూ.5 వేలు అందజేయుట
- రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయింపు
- ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టం
- ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు.

కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు

- తొలగించబడిన 26 బీసీ కులాల పోరాట సమితి

కొత్తగూడెంలో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు పూర్తి మద్దతు ఇస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర తొలగించబడిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ ప్రకటించారు. బుధవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డిని ఆ సంఘం ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన అత్యంత వెనుకబడిన 26 బీసీ కులాలను సీఎం కేసీఆర్ వివక్షపూరితంగా బీసీ జాబితా నుంచి తొలగించి అన్యాయం చేశారని అన్నారు. దీంతో విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో తీవ్రంగా నష్టపోయామని చెప్పారు. బీసీల హక్కులను కాలరాసి దగా చేసిన బీఆర్ఎస్‌ను ఓడిస్తామన్నారు. అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ వెంటనే తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేరుస్తామంటూ హామీ ఇచ్చిందని అన్నారు. అందుకే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించామన్నారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన 26 బీసీ కులాలను తొలగించడం దారుణమన్నారు. తిరిగి చేర్చడానికి ఎన్నికల తర్వాత ఏర్పడే నూతన ప్రభుత్వంపై సీపీఐ ఒత్తిడి తెస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి పివివి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎంఆర్‌కె రెడ్డి, చొల్లంగి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి చిత్తూరు వేణు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు జె వెంకటేశ్వర్ రావు, మురళీధర్, టి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

కులగణనే వద్దన్న ప్రధాని బీసీని సీఎం చేస్తారా?

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన బహిరంగసభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ "బీజేపీని గెలిపిస్తే తెలంగాణకు బీసీని ముఖ్యమంత్రి"గా చేస్తామంటూ ప్రకటించడం ప్రజలను మోసగించడమేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2021లో జరపాల్సిన జనాభా లెక్కల సేకరణను వాయిదా వేయడమే కాకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కులగణనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని పేర్కొన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపైన, మహిళలపైన దాడులు జరగని రోజు లేదని విమర్శించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లో అత్యధికులు వారేనని తెలిపారు. 2014లో ఆకలి సూచీలో 125 దేశాల్లో 104వ దేశంగా ఉన్న భారతదేశం నేడు 111వ స్థానానికి దిగజారిందని పేర్కొన్నారు. దేశంలో పెద్దఎత్తున పేదలు ఆకలికి గురవుతుండగా, వారి సమస్యకు సమూల పరిష్కారం చూపడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని తెలిపారు. తెలంగాణలో వెట్టిచాకిరీ నిర్మూలన కోసం సాగిన సాయుధ పోరాటంతోపాటు, కొమరం భీం ఇచ్చిన 'జల్ జంగల్ జమీన్' నినాదాన్ని అమలు చేస్తామంటూ ఇదే సభలో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ప్రకటించడం ఆశ్చర్యాన్ని కలిగించిందని పేర్కొన్నారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలను వారి ఖాతాలో వేసుకుని ఎన్నికల సందర్భంగా ఓటర్లను మభ్య పెట్టడానికి తప్ప మరొకటి కాదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అధికారాలను కల్పిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తాననే ప్రధాని మోడీ మోసపు ఉపన్యాసాన్ని విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలని కోరారు.

తుమ్మల ఇంటిలో పోలీసుల సోదాలు



నవతెలంగాణ-ఖమ్మంరూరల్

ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఇంట్లో బుధవారం ఉదయం ఖమ్మంరూరల్ పోలీసులు సోదాలు నిర్వహించారు. పోలీసులతో పాటు కొందరు రెవెన్యూ అధికారులు కూడా సోదాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 35 వేల బోగస్ ఓట్లను చేర్పించారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌పై తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. మంత్రి అజయ్ సూచన మేరకు కలెక్టర్, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు బోగస్ ఓట్లను చేర్పించారని ఆయన ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై ఎన్నికల అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆ ఫిర్యాదులో తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తావించారు. ఈ ఫిర్యాదు చేసిన రెండు రోజుల్లోనే తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు బుధవారం ఉదయం తుమ్మల తన నివాసం నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆయన వెళ్లిన తర్వాత పోలీసులు తుమ్మల ఇంట్లోకి వచ్చారు. ఆ సమయంలో ఇంట్లో తుమ్మల భార్యతో పాటు కొందరు అనుచరులు ఉన్నారు. మరోవైపు తుమ్మల నివాసంలో సోదాలపై కాంగ్రెస్ శ్రేణులు మండిపడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ పార్టీ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు.

రాహుల్ తన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలి : బూర

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు బీసీల మనస్సుల్ని గాయపర్చిందనీ, ఆయన తన మాటల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని హోటల్ కత్రియాలో ఆయన మీడియాతో మాట్లాడారు. అరవై ఏండ్లు పాలించిన కాంగ్రెస్‌కు బీసీని సీఎం చేసే దమ్మూ, ధైర్యం చేయలేదని విమర్శించారు. దేవేగౌడ ప్రధాని అయితే పది నెలల్లో పడగొట్టి బీసీ వ్యతిరేక పార్టీ అని కాంగ్రెస్ నిరూపించుకున్నదన్నారు. బీజేపీ అధికార ప్రతినిధి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా ఏర్పడ్డ తెలంగాణలో అది నెరవేరలేదన్నారు. రూ.30 వేల ప్రాజెక్టును లక్షా 30 వేల కోట్ల రూపాయలకు తీసుకుపోయారని విమర్శించారు. రైతులకు నీళ్లిస్తామంటూ లక్ష కోట్ల రూపాయలను మింగేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ చేసిన ఇంజినీర్లపై చర్యలెందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం వరల్డ్ వండర్ కాదు..వరల్డ్ బ్లెండర్ మిస్టేక్ అని విమర్శించారు. కాళేశ్వరం నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ఏ మాత్రం లేదన్నారు.

పెండింగ్ డీఏల విడుదలకు అనుమతివ్వండి



- సీఈవో వికాస్‌రాజ్‌కు టీఎన్జీవో వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెండింగ్‌లో ఉన్న మూడు డీఏల విడుదలకు అనుమతి ఇవ్వాలని ఎన్నికల కమిషన్‌ను టీఎన్జీవో కేంద్ర సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌ను బుధవారం హైదరాబాద్‌లో టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదురుచూస్తున్న మూడు డీఏల విడుదల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ముజీబ్ హుస్సేనీ, కేంద్రసంఘ ప్రతినిధి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

ఇవ్వాళో..రేపో జైలుకు కవిత

- లిక్కర్ స్కామ్, అవినీతిలో కేసీఆర్ సర్కారు
- కేంద్ర మంత్రి అశ్విన్ కుమార్ చౌబే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లిక్కర్ స్కామ్‌లో, అవినీతిలో కేసీఆర్ సర్కారు కూరుకుపోయిందనీ, ఆయన కూతురు కవిత ఇవ్వాళో..రేపో జైలుకెళ్లడం ఖాయమని కేంద్ర మంత్రి అశ్విన్ కుమార్ చౌబే చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేజ్రీవాల్, కేసీఆర్ ఇద్దరూ కలిసి ప్రజల్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. బీసీ సీఎం చేస్తామని ప్రధాని హామీనిచ్చారనీ, బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. గోవా ఎన్నికల్లో కేజ్రీవాల్ రూ.100 కోట్ల అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. తెలంగాణలో మిషన్ భగీరథ పథకంలో పెద్ద కమీషన్లు తీసుకున్నారని విమర్శించారు. తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ ప్రజల్ని ఆగం చేశాడనీ, యువకుల్ని బానిసలుగా మార్చారని అన్నారు. దళిత బంధు, కళ్యాణలక్ష్మి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇలా ప్రతి స్కీమ్‌లోనూ 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని చెప్పారు. విశ్వంలోనే అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. బీఆరెస్ సర్కార్ వెనుకున్నది కాంగ్రెస్ కాదా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం బీఆర్ఎస్ కు అవార్డులివ్వలేదనీ, వారికి జైళ్లు ఇస్తామని చెప్పారు.

కేసీఆర్ అన్ని వర్గాలను మోసం చేశారు

- ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలో కేసీఆర్ అన్ని వర్గాలను మోసం చేశారని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో కొల్లాపూర్‌కు చెందిన బీసీ నేత రామన్న బీజేపీలో చేరారు. ఆయనకు లక్ష్మణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ ప్రజలు ఆశీర్వదించి ఓటువేస్తే బీసీ సీఎం అవుతారని ప్రధాని చెప్పారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కుటుంబ పార్టీలని విమర్శించారు.

Format C-7

(for political parties to publish in the newspapers, social media platforms & website of the party)
Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates.
(As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition (C) no. 2192 of 2018 in WP((A no.536 of 2011)

Name of Political Party : **INDIAN NATIONAL CONGRESS**
Name of the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY**
Name of State/UT : **TELANGANA STATE**

1) Name of the Constituency : **27-CHOPPADANDI**
Name of the candidate : **MEDIPALLY SATYAM**

Sl. No.			
1	Criminal antecedents		
	a. Nature of the offences	1. Offence u/s.188 r/w 34 IPC,Case has been registered for violation of Election Code of Conduct as conducted street corner meeting instead of door-to-door campaign 2. Offence u/s.188, r/w 34 IPC,Disobeyed the Orders promulgated by election commission 3. Offence u/s.448, 353, 188 r/w 34 IPC,The allegation that the accused persons trespassed into auditorium by raising slogans by violating the prohibitory orders 4. Offence u/s.143, 353, 341, 290, 506 r/w 149 IPC,The allegation that the accused held darna in front of police station and prevented the petrol vehicle 5. Offence u/s.143, 341, 447, r/w 511 IPC,The allegation is that the accused persons were wrongfully restrained the public by sitting on the national highway 6. Offence u/s.151 Cr.P.C,Preventive Arrest 7. Offence u/s.151 Cr.P.C.Preventive Arrest 8. Offence u/s.143, 353, 641, 285, r/w 149 IPC,The allegation is that the accused persons formed into unlawful assembly, wrongly restrained the common public and burnt away the effigy of Chief Minister 9. Offence u/s.143, 341, 285, 188, 269, 270, r/w 149 IPC, 3 ED Act,The allegation is that the accused persons formed into unlawful assembly and burnt away the effigy of Chief Minister 10. Offence u/s.188, 341, 285, r/w 34 IPC,The allegation is that the accused persons without maintaining physical and social distance, wrongfully restrained the public by disobeying the order duly promulgated by the public servant 11. Offence u/s.151 Cr.P.C.,Preventive Arrest 12. Offence u/s.143, 341 r/w 149 IPC,The allegation is the accused formed into unlawful assembly and organized rastha rook by raising slogans against the Govt. 13. Offence u/s.341, 143 r/w 149 IPC,Formed into unlawful assembly on N.H. Road without prior permission 14. Offence u/s.341, 143, r/w 149 IPC,The allegation is that the accused wrongly restrained the general public 15. Offence u/s.505 (2) r/w 34 IPC,The allegation is that the accused made allegations against the local MLA 16. Offence u/s.341, 143 r/w 149 IPC,The allegations is that the accused wrongfully restrained the general public 17. Offence u/s.353, 332 IPC,The allegation is that the accused obstructed the duties of the Public Servant 18. Offence u/s.353, 448 r/w 149 IPC,The allegation is that the accused obstructed the duties of the Public Servant	
	b. Case no.	1. FIR No.212 of 2023 2. FIR No.170 of 2023 3. C.C.No.461 of 2023 4. C.C.No.813 of 2022 5. C.C.No.1249 of 2021 6. FIR No.149 of 2021 7. FIR No.36 of 2021 8. FIR No.280 of 2020 9. FIR No.125 of 2020 10. C.C.No.793 of 2020 11. FIR No.201 of 2019 12. FIR No.40 of 2019 13. STC 261 of 2018 14. FIR No.151 of 2018 15. CC No.134 of 2017 16. CC No. 400 of 2017 17. CC No. 1789 of 2016 18. FIR No.332 of 2008	
	c. Name of the Court	3. II MM JMFC, Karimnagar 4. II Addl. JFMC Jagityal 5. II Addl. JFMC Jagityal 10. II Addl. JFMC Jagityal 13. I Addl. JMFCVemulawada 15. II Addl. JMFC Jagityal 16. JMFCVemulawada 17. ADM Court Karimnagar	
	d.	Whether charges have been framed or not (Yes/No)	No
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information required to be given	NIL
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	He is a Doctorate and well-known public figure.
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	As per wishes of the congress workers of the constituency.

2) Name of the Constituency : **42-GAJWEL**
Name of the candidate : **THUMKUNTA NARSA REDDY**

Sl. No.			
1	Criminal antecedents		
	a. Nature of the offences	1. 341, 294-B,232, R/W 34 IPC, Political case 2. 341, 134 IPC, Political case 3. 188,341,353, 143 R/W 149 IPC, Political case 4. 309 IPC, Political case 5. CC.No.433/2020, Judicial Magistrate of First Class at Gajwel.	
	b. Case no.	1. FIR No. 384, 2023, Gajwel Police Station, Siddipet Commissionerate 2. FIR No. 119/2023, Manoharabad Police Station, Medak District. 3. FIR No. 55/2023, Gajwel Police Station, Siddipet Commissionerate. 4. FIR No. 124/2019, Gajwel Police Station, Siddipet Commissionerate. 5. FIR No. 120.2019, Gajwel Police Station, Siddipet Commissionerate.	
	c. Name of the Court	3. CC No.825/2023, Judicial Magistrate of First Class at Gajwel 4. STC 60/2020, Judicial Magistrate of First Class at Gajwel 5. CC.No.433/2020, Judicial Magistrate of First Class at Gajwel.	
	d.	Whether charges have been framed or not (Yes/No)	No
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information required to be given	NIL
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	He is Ex-MLA.
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	As per wishes of the congress workers of the constituency.

3) Name of the Constituency : **50-MAHESWARAM**
Name of the candidate : **KICHANNAGARI LAXMA REDDY**

Sl. No.			
1	Criminal antecedents		
	a. Nature of the offences b. Case no.	3(1)(T) of SCs & STs (POA) ACT, A Complaint has been lodged against me alleging that I have insulted dr. B.R. Ambedkar Statue during a Meeting	
	c. Name of the Court	XV METROPOLITAN MAGISTRATE CYBERABAD AT MEDCHAL	
	d.	Whether charges have been framed or not (Yes/No)	No
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information required to be given	NIL
		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	He is Ex-MLA
		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	As per wishes of the congress workers of the constituency.

4) Name of the Constituency : **53-CHEVELLA**
Name of the candidate : **PAMENA BHEEM BHARAT**

Sl. No.			
1	Criminal antecedents		
	a. Nature of the offences	1. Offences underSections147,148, 427,186ofIPC 2. Offences underSections147,148, 427R/w.34ofIPC, 3. Offences underSections147,148, 324,427R/w.149 4. Offences underSections302,201, 120B,109R/w.34 ofIPC, 5. Offences underSections 302 of theIPC and Arms Actand SC/ST (POA) 6. Offences underSections302,120B, 109R/w.34ofIPC, 7. Offences underSections506,R/w. 34ofIPC 8. Offences underSections506R/w. 34ofIPC 9. Offences underSections506R/w. 34ofIPC 10. Offences undersections148,120B, 307,121A,347, 386,506,107,115, R/W109,114,149 ofIPC 11. Offences undersections 122, 506,and12BofIPC 12. Offences undersections 122, 506,R/w120-BofIPC. 13. Section 34, 427, 447ofIPC	
	b. Case no.	1. Crime No. 43 of 1995,on the file of ShabadPolice Station,CyberabadCommissionerate. 2. Crime No.44 of 1995on the file of Shabad Police Station,CyberabadCommissionerate 3. Crime No. 44 of 1995,on the file of ShabadPolice Station,CyberabadCommissionerate 4. Crime No. 39 of 2001on the CyberabadCommissionerate 5. Crime No. 37 of 2019,on the file of Shabad Police Station,Cyberabad Commissionerate. 6. Crime No. 9 of 2015,of Egalapenta Police Station of MahaboobnagarDistrict. 7. Crime No. 85 of 2016,on the file ofVikarabad PoliceStation. 8. Crime No. 54 of 2019,on the file of ShabadPolice Station,CyberabadCommissionerate. 9. Crime No. 55 of2019,. On the file ofShahbad PoliceStation, CyberabadCommissioner. 10. Crime No. 56 of 2019,on the file of ShahbadPolice Station,CyberabadCommissionerate. 11. Crime No 107 of2010, PS Devan Pally.SCNo229 of2021. 12. Crime No 136 of2017,PS Chinnakodur 13. Crime No 165 of 2021PSShabad,	
	c. Name of the Court	1 to 4 Junior CivilJudgeChevella 5X Addl Districtand sessionsjudge cum Xaddl. Metro politansessions, judge. 6 IInd Addl.District andSession Judgecum SC/STJudge at Nagar Kurnool 7 I Addl theDistrictJudge 8 to 10 Junior CivilJudgeChevella 11 Prl. District andsessions judgeKamareddy. 12 The AssistantSession Judge,Siddipet 13 Junior CivilJudge Chevella	
	d.	Whether charges have been framed or not (Yes/No)	No
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information required to be given	NIL
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	He is a well-known public figure.
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	As per wishes of the congress workers of the constituency.

5) Name of the Constituency : **57-MUSHEERABAD**
Name of the candidate : **ANJAN KUMAR YADAV MANDADI**

Sl. No.		
1	Criminal antecedents	
	a. Nature of the offences	1. U/s 143,145,149 r/w 149, 120(B), 341, 336, 427, 152,153, 353, 506 IPC and sec 3 of PDPP Act.,Unlawful assembly, argued and unwantedly pushed, sat in the middle of the road, obstructed free flow of traffic 2. U/s 341, 353, 427, 21/76, RW 34 CPA.,wrongful restraint, obstruction to the duties of Police, traffic obstruction to the public also for damaging the police patrol vehicle. 3. U/s 341, 290, r/w 34 IPC and 21/76 Hyd. CP Act,Gathered Without permission, Giving Slogans against BRS Party and also obstruct traffic movement 4. U/s 341, 290, r/w 34 IPC, Sec 51 (b) DM Act 2005 and Sec 21/76 of CP Act.,Rally without permission during the oath taking ceremony of Sri A Revanth Reddy, President, TPCC 5. U/s 188, 269 IPC and 51(b) of DM Act., "We want 100 bed Hospital" raising slogans, violating the lockdown orders

	b.	Case no.	1. CC No. 2831/2023 2. FIR No. 443/2023 Saifabad Police Station, Saifabad, Hyderabad,Under Investigation 3. FIR No. 309/ 2023, Chikadpally Police Station, R.T.C X Roads,Hyderabad 4. 348 of 2021 Jubilee Hills Police Station, Jubilee Hills, Hyderabad. 5. FIR No. 96 of 2023, Khairatabad Police Station, Khairatabad, Hyderabad
	c.	Name of the Court	Hon'ble XIV ACMM,Summons Stage
	d.	Whether charges have been framed or not (Yes/No)	No
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information required to be given	NIL
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	He is two terms Ex-MP.
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	As per wishes of the congress workers of the constituency.

6) Name of the Constituency : 60-KHAIRATABAD
Name of the candidate : SMT.P.VIJAYA REDDY

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1. 290,341 r/w 34 IPC and 67-A of CO ACT,For violated MCC rules and created public disturbance by exploding crackers on road While organizing Hath Se Hat Jodo Yarta. 2. 353,332,504,506 r/w34 IPC and sec 3(I)®of SC ST act,Congress leaders for Obstructing GHMC staff from Removal of flexies, banners and hoardings of different parties. 3. 341,290 r/w 34 IPC,By sitting down on main road near A-1 Hotel for obstructing the free flow of traffic creating nuisance. 4. 148,341,506 r/w IPC 149,324 IPC,The dispute that arose for asking the purpose of visiting Necklace road BJP MP Bandi Sanjay and 10 other BJP party members. 5. 341,188,290,171, (H) IPC 21/76,66(gg) OF CP ACT, 127(A) People Representative Act, Organizing a program by setting a stage in public place without taking any permission from police and stopped free flow of traffic by gathering of women and playing (bathukamma).
	b.	Case no.	1. 194/2023 dt 16.10.2023 Police Station KhairatabadStage of the case -UI 2. 811/2023 dt 15.09.2023 Police Station Banjara HillsStage of the case -UI 3. 194/2023 dt 17.03.2023 Police Station PanjaguttaStage of the case-PT 4. 208/2020 dt 30.11.2020Police Station RamgopalpetStage of the case-PT 5. 516/2018 Police Station Saifabad. Dt 18.10.2018 Stage of the case-PT
	c.	Name of the Court	CC No.3065/2023 Hon'ble XIVth ACMM Court Nampally,Hyderabad.Telangana
	d.	Whether charges have been framed or not (Yes/No)	No
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information required to be given	NIL
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	She is sitting Corporator GHMC.
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	As per wishes of the congress workers of the constituency.

7) Name of the Constituency : 74-MAHABUBNAGAR
Name of the candidate : YENNAM SRINIVAS REDDY

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	U/S 188,143,341 R/W 34 IPC, Obstruction to the public on main road without prior permission and violating Sec 30 Police Act.
	b.	Case no.	CC.No:153/2014
	c.	Name of the Court	1- PRL Junior Civil Judge Court, Mahabubnagar transferred toPrl Jr. Civil Judge cum JMFC, Mahabubnagar.
	d.	Whether charges have been framed or not (Yes/No)	No
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information required to be given	NIL
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	He is Ex-MLA
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	As per wishes of the congress workers of the constituency.

8) Name of the Constituency : 75-JADCHERLA
Name of the candidate : J.ANIRUDH REDDY

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1. 353,143,341 r/w 149 IPC 2. 324,504 r/w 34 IPC 3. 151 Cr.P.C 4. 151 Cr.P.C 5. 151 Cr.P.C
	b.	Case no.	1. Cr.No.794/22 Pending in the court. 2. Cr.No.516/23 Pending in the court. 3. Cr.No. 83/20 (Action Droped in the PS) 4. Cr.No. 30/22 (Action Droped in the PS) 5. Cr.No. 23/20 (Action Droped in the PS)
	c.	Name of the Court	1. Addl. Judl. First class magistrate jadcherla 2. Addl. Judl. First class magistrate jadcherla 3. Mandal executive magistrate jadcherla Rajapoor 4. Mandal executive magistrate jadcherla Rajapoor 5. Mandal executive magistrate jadcherla Nawapet
	d.	Whether charges have been framed or not (Yes/No)	No
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information required to be given	NIL
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	He is a well-known Social Worker
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	As per wishes of the congress workers of the constituency.

9) Name of the Constituency : 80-ALAMPUR
Name of the candidate : DR.S.A.SAMPATH KUMAR

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1. Sec. 147,332,341,353,452,504,506 r/w 149 of IPC 2. U/s 341,188, r/w 34 of IPC 3. 171-C r/w-E, 171B(ii), 171B(iii) R/W 171 & 188 IPC & Sec 123 of RP Act
	b.	Case no.	1. CC No.3862/2021 of PS Banjara Hills 2. CC No.74/2018 of PS Ieeja 3. CC No.229/2018 of PS Ieeja
	c.	Name of the Court	Transferred of Nampally Court
	d.	Whether charges have been framed or not (Yes/No)	No
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information required to be given	NIL
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	He is a Doctorate and Ex-MLA.
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	As per wishes of the congress workers of the constituency.

10) Name of the Constituency : 82-ACHAMPET
Name of the candidate : Dr.CHIKKUDU VAMSHI KRISHNA

Sl.No			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1. Sec:143 IPC:-Unlawfully assemble, Sec:188 IPC:-deliberate disobedience of an order that is duly promulgated by a public servant empowered by law to do so, Sec:341 IPC:-wrongful restraint, Sec:149 IPC:-every member of unlawful assemble sharing a common objective 2. Sec:147 IPC:-Rioting, Sec:149 IPC:-every member of unlawful assemble sharing a common objective, Sec:324 IPC:-voluntarily hurt by the use of dangerous weapon, Sec:427 IPC:-mischief and thereby causes loss or damage to the amount of fifty rupees or upwards, Sec:504 IPC:-insulting someone intentionally to provoke them 3. Sec:341 IPC:-Wrongful restraint, Sec:188 IPC:-deliberate disobedience of an order that is duly promulgated by a public servant empowered by law to do so, Sec:149 IPC:-every member of unlawful assemble sharing a common objective 4. Sec:341 IPC:-wrongful restraint, Sec: 188 IPC:-deliberate disobedience of an order that is duly promulgated by a public servant empowered by law to do so, Sec: 34 IPC:- acts done by several persons in furtherance of Common intention.
	b.	Case no.	1. STC No. 726/2022, For furnishing of Sureties 2. CC No. 190/2022, For furnishing of Sureties 3. CC No. 373/2019, For furnishing of Sureties 4. CC No. 125/2019, For evidence of LW1 to 3
	c.	Name of the Court	Judicial Magistrate of First Class at Achampet
	d.	Whether charges have been framed or not (Yes/No)	No
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information required to be given	NIL
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	He is professional Doctor and Ex-MLA.
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	As per wishes of the congress workers of the constituency.

11) Name of the Constituency : 93-MUNUGODE
Name of the candidate : K.RAJGOPAL REDDY

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1. 188IPC&Disobedience 2. 151 Cr.P.C & Cognizable offencetobecommitted 3. 186,290,34,353,427, IPC & Obstructing the public Servant, Public Nuisance, assault, Mischiefcausingdamage during distribution ofRationCards 4. 151Cr.P.C&Prevention of commission of cognizable offences
	b.	Case no.	1. C.C.No.852 of 2016 &Disobedience 2. C.C.No.92of2022& obstructingthepublic Servant, Public Nuisance, assault, Mischief causing damage during distribution of Ration Cards
	c.	Name of the Court	1. Spl.JudicialMagistrate of Second Class Court 2. IVACMM,Hyderabad 3. JuniorCivilJudge Court cum JFCM
	d.	Whether charges have been framed or not (Yes/No)	No
	e.	Date of conviction, if any	No
	f.	Details of punishment undergone, if any	No
	g.	Any other information required to be given	NIL
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	He is Ex-MP, Ex-MLC and Ex-MLA.
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	As per wishes of the congress workers of the constituency.

12) Name of the Constituency : 98-JANGAON
Name of the candidate : KOMMURI PRATAP REDDY

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1. U/s. 143, 147, 353, 341, 225-B r/w 149 IPC and 30 CPA, This case is filed when the Applicant and other were trying to save the Buffer Zone, Full Tank Level of Pedda Cheruvu, Cheriyal at Chunchana Kota X Road, Cheriyal. 2. U/s. 143, 147, 447, 427, 294-B, 506 r/w 149 IPC. This case is filed when the Applicant and other were trying to save the Buffer Zone, Full Tank Level of Pedda Cheruvu, Cheriyal at Chunchana Kota X Road, Cheriyal.
	b.	Case no.	1. CC No. 849 of 2022 in respect of Crime No. 288 of 2020 dated 11-12-2020 of P.S. Cheriyal. 2. CC No. 1376 of 2022 in respect of Crime No. 289 of 2020 dated 11-12-2020 of P.S. Cheriyal.
	c.	Name of the Court	1. Additional Judicial First-Class Magistrate, Siddipet 2. Additional Judicial First-Class Magistrate, Siddipet
d.		Whether charges have been framed or not (Yes/No)	No
e.		Date of conviction, if any	No
f.		Details of punishment undergone, if any	No
g.		Any other information required to be given	NIL
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	He is Ex-MLA and Educationalist.
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	As per wishes of the congress workers of the constituency.

T.KUMAR RAO Sr. Vice President
Authorized Signatory

లీడర్ వర్సెస్ లీడర్

పేలుతున్న మాటల తూటాలు

- తారాస్థాయికి చేరిన వ్యక్తిగత దూషణలు
- బూతు పురాణం అందుకుంటున్న నేతలు

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమరంలో మొదటి అంకమైన నామినేషన్ల పర్వం పూర్తి కాకుండానే ప్రచారహోరు రణ రంగాన్ని తలపిస్తోంది. గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగిన నేతలు అంది వచ్చిన ప్రతి అవకాశాన్నీ వాడుకుంటున్నారు. తాము చేసిన పనులు, చేయాల్సిన పనుల గురించి కాకుండా వ్యక్తిగత విమర్శలకు పదును పెడుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల లీడర్ల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. విమర్శల బాణాలు ఎక్కు పెడుతున్నారు. కొందరు ఏకంగా బూతుపురాణం అందుకుంటున్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఒకరిపై ఒకరు మాటలతో దాడి చేసుకుంటున్నారు. నువ్వెంత అంటే నువ్వెంత అనేలా వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు. రెండు పార్టీలకు చెందిన ప్రధాన నాయకులే పదునైన పరుష పదజాలాన్ని వాడుతుండటంతో ఎమ్మెల్యే అభ్యర్థులు సైతం అదే బాట పడుతున్నారు. "కాంగ్రెస్ సీఎం అభ్యర్థి రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ... అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి మద్యం, డబ్బూ పంచకుండా ప్రమాణం చేద్దాం అంటున్నాడు.. నోట్ల కట్టలతో దొరికిన దొంగకు అధికారం కట్టబెడితే రాష్ట్రాన్ని కోరిలో చారానాకు అమ్మేస్తాడు.. రేవంత్‌రెడ్డి తెలంగాణ పప్పు అయితే, ఆలిండియా ముద్దపప్పు రాహుల్ గాంధీ అని" కేటీఆర్ విమర్శల బాణాలు సంధించారు. రేవంత్ అంతే ధీటుగా సమాధానం ఇస్తూ.. "నేను కందిపప్పు లాంటి వాడిని.. కంది పప్పు తింటే ఆరోగ్యానికి మంచిది.. కేటీఆర్ గన్నేరు పప్పు లాంటివాడు.. అది తింటే చస్తారు" అని కౌంటర్ ఇచ్చారు.

మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఏకంగా బూతు పురాణం మొదలుపెట్టారు. పత్రికలో రాయలేని భాషలో తిట్టుకుంటున్నారు. "మైనంపల్లి హన్మంతరావు ఓ రౌడీ.. గూండా.. భస్మాసురుని లాగా ఆయన నెత్తిమీద ఆయనే చెయ్యి పెట్టుకున్నాడు.. బీఆర్ఎస్ గెంటేస్తే కాంగ్రెస్‌లోకి వెళ్లిన మైనంపల్లి పిచ్చోడయ్యారు" అని మంత్రి మల్లారెడ్డి పరుష పదజాలం ప్రయోగించారు.

అంతే ధీటుగా మైనంపల్లి కౌంటరిస్తూ.. "నన్ను విమర్శిస్తే ఖబర్దార్.. భూకబ్జాలు, ల్యాండ్ సెటిల్‌మెంట్లు, దళిత, గిరిజనుల భూములు లాక్కోవుడే మల్లారెడ్డి పని... అంగుటాచాప్(వేలిముద్రల) మంత్రి మల్లారెడ్డి" అంటూ విమర్శించారు. అయినా వెనక్కి తగ్గని మల్లారెడ్డి మాటల దాడిని ఆపడం లేదు. పదునైన, పరుష పదజాలంతో మాటల తూటాలు పేల్చుతూనే ఉన్నాడు.

ఖమ్మంలో పువ్వాడ అజయ్, తుమ్మల మధ్య వ్యక్తిగత దూషణలు తారాస్థాయికి చేరాయి. "పువ్వాడ అజయ్ మాఫియాను పెంచి పోషిస్తున్నారు.. ప్రజలు అర చేతిలో ప్రాణం పెట్టుకుని బిక్కు బిక్కుమంటూ బతుకుతున్నారు.. దొంగ ఓట్లు నమోదు చేయించి నీచాతినీచానికి పాల్పడుతున్నారు" అని తుమ్మల విమర్శించారు.

అంతే ధీటుగా పువ్వాడ కూడా ఎదురుదాడికి దిగారు. "ఖమ్మం, పాలేరులో ప్రజలు ఇంటికి పంపిస్తే పొర్లు దండాలు పెడుతూ ఓట్లు అడుక్కుంటున్నారు.. తుమ్మలకు బూతులు మాట్లాడటం తప్ప మరేం రాదు.. ఓటమి భయంతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు" అని అజయ్ ఘాటుగా విమర్శలు గుప్పించారు.

తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరికి వారు గెలుపుకోసం పోరాడుతూ.. ఇదే క్రమంలో మాటాల తూటాలు పేల్చుతున్నారు. వ్యక్తిగత దూషణలతో ఎన్నికల వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

కాంగ్రెస్‌లో చేరిన తీన్మార్ మల్లన్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్‌లో చేరారు. బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే సమక్షంలో ఆ పార్టీ నేత మహేష్‌కుమార్‌గౌడ్ ఆయనకు కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి బోసురాజు, సీడబ్ల్యూసీ సభ్యులు గురుదీప్ సిప్పల్, నాయకులు పీసీ విష్ణునాథ్, రోహిత్ చౌదరి,మన్సూర్ అలీఖాన్ తదితరులు ఉన్నారు. అంతకు ముందు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కే. నర్సింహారెడ్డి కాంగ్రెస్‌లో చేరారు.

వెనుదిరిగిన నీలం మధు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఫామ్ కోసం బుధవారం గాంధీభవన్‌కు వచ్చిన పటాన్ చెరు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు...బీఫామ్ అందుకోకుండానే వెనుదిగిరారు. వందలాది మంది కార్యకర్తలతో గాంధీభవన్‌కు వచ్చిన ఆయనకు... బీఫామ్ ఇచ్చేందుకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదని కార్యాలయం వర్గాలు చెప్పాయి. దీంతో ఆయన తమ అనుచరగణంలో గాంధీభవన్ నుంచి అదే సీటు ఆశించి భంగపడ్డ కాట శ్రీనివాసగౌడ్ ఇంటికి బయలుదేరారు.

కాంగ్రెస్ నాయకుని ఆత్మహత్యాయత్నం

- టికెట్ కేటాయించకపోవడంతో మనస్తాపంతో
- పురుగుల మందు తాగిన కాసుల బాల్‌రాజ్

నవతెలంగాణ-నసురుల్లాబాద్



ఏండ్లుగా పార్టీ కోసం పని చేస్తూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తనను కాదని, బయటి వారికి టికెట్ కేటాయించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. బుధవారం బాన్సువాడలో ఆమరణనిరాహార దీక్ష చేపట్టిన ఆయన.. తదనంతరం తీవ్ర మనస్తాపంతో పురుగుల మందు తాగడంతో.. హుటాహుటిన నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. నిరాహారదీక్షలో ఆయన మాట్లాడుతూ.. 2009లో స్థానికేతరులకు బాన్సువాడ టికెట్ ఇవ్వడంతో ఆ అభ్యర్థి ఓడిపోయారన్నారు. దాంతో బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు దిక్కులేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు తాను రథసారథిగా మారి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశానని తెలిపారు.

అలాంటి తనకు కాకుండా వివిధ పార్టీలు మారుస్తూ కొత్తగా వచ్చిన వారికి, స్థానికేతరులకు టికెట్ ఇవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశాడు. పార్టీ మారకుండా 20 ఏండ్లుగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న తనకు ఎందుకు టికెట్ ఇవ్వలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. బాన్సువాడ నియోజకవర్గం టికెట్ కోసం 16 మంది స్థానికులు దరఖాస్తు చేసుకోగా అందులో ఎవ్వరికైనా టికెట్ ఇచ్చిన తామంతా కష్టపడి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. కాగా, బాలరాజు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారనే సమాచారం అందడంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ఆయన అభిమానులు పెద్దఎత్తున నిజామాబాద్‌లోని ప్రయివేటు ఆస్పత్రికి తరలివెళ్లారు.

కాంగ్రెస్ కట్టించిన ఇండ్లు ఇరుకు అన్నారు

ఎంత మందికి బీఆర్ఎస్ ఇండ్లు కట్టించారు : కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్

నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్



కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇండ్లు ఇరుకుగా ఉన్నాయన్న బీఆర్ఎస్...అధికారంలోకి వచ్చాక ఎంత మందికి ఇచ్చారని కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ ప్రశ్నించారు. సామాన్య ప్రజలకు తిండి, మంచి బట్టలు,ఇల్లు అవసరమనీ, కాని తెలంగాణ డబుల్ బెడ్ రూమ్ ఇష్టమని తెలిపారు.తొమ్మిది నెలలోపు ప్రగతిభవన్ కట్టారు కానీ డబుల్‌బెడ్‌రూమ్ నిర్మించలేదని ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్ లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు మహేష్ కుమార్‌గౌడ్, మల్లు రవి, షామా అహ్మద్, గౌతమ్ సేత్, రాములు నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి ఖుర్షీద్ విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలకు ఇండ్లు కట్టేందుకే తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కంటే మంచి ఇండ్లు నిర్మిస్తామన్నారు. ఇల్లు లేని వారికి భూమి ఇచ్చి ఇల్లు కట్టిస్తామన్నారు. రాష్ట్రంలో 65 లక్షల మందికి ఇండ్లు లేవనీ, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 5.72 లక్షల ఇల్లు కట్టిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ఇండ్లు నాణ్యత లేదనీ, ఇండ్లలోకి వర్షపు నీరు వస్తుందన్నారు. ఇది ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమన్నారు. ఇది పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టు కాదనీ, సాధారణ ప్రజలకు సంబంధించిన గృహాలు అని చెప్పారు. ఇండ్ల నిర్మాణానికి రూ. 23,679 కోట్లు కేటాయిస్తామన్నారు. కాని రూ. 380 కోట్లు కేటాయించిందని చెప్పారు. ఇండ్ల పేరుతో ప్రభుత్వం లూటీ చేస్తున్నదని విమర్శించారు. ఇప్పటివరకు ఇండ్లు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సాధారణ ప్రజలంతా ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మల్లు రవి మాట్లాడుతూ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామంటూ 2014, 18 ఎన్నిక మ్యానిఫెస్టోలో పెట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చాక తర్వాత ఇండ్లు నిర్మిస్తామన్నారు. ఇండ్ల స్థలం కూడా ఇస్తామన్నారు.

మోడీ ఎవరికి మేలు చేశారో చెప్పాలి

పవన్ కళ్యాణ్‌కు వీ హెచ్ ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



మోడీ అధికారంలోకి వచ్చాక ఎవరికి మేలు చేశారో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చెప్పాలని మాజీ ఎంపీ వి. హనుమంతరావు ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌కు స్పెషల్ స్టేటస్ ఎందుకు అడగలేదని నిలదీశారు. ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చారనీ, అందులో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని చెప్పారు.

అయినా పవన్ కళ్యాణ్ బీజేపీని ఎందుకు సమర్థిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఆదానీ, అంబానీలకు అప్పగిస్తే ఎందుకు అడగలేదన్నారు. పవన్ కళ్యాణ్‌కు మంచి ఫాన్స్ ఫాలోయింగ్ ఉందనీ, దాన్ని ఉపయోగించుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. మోడీ మూడోసారి పీఎం అవుతారని పవన్ కళ్యాణ్ ఎలా చెబుతారని ప్రశ్నించారు. కులగణన చేయకుండా కేంద్రం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పవన్ కళ్యాణ్ మంచోడే... కానీ అప్పుడప్పుడు తొందర పాటు నిర్ణయం తీసుకోవడం మంచిది కాదని హెచ్చరించారు.

బీజేపీ ప్రకటనను స్వాగతిస్తున్నాం

దాసు సురేష్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే... బీసీని ముఖ్యమంత్రి చేస్తామంటూ ప్రధాని మోడీ ప్రకటించటాన్ని స్వాగతిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ప్రధాని మోడీని కలిసి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీలకు చట్టసభల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరితే పీఎం సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, బీసీ నాయకత్వంపై కొన సాగుతున్న వివక్షను ప్రధానికి వివరించినట్టు చెప్పారు.

బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు, బీసీలకు ప్రత్యేకమైన బడ్జెట్ (సబ్ ప్లాన్) , ప్రభుత్వ బీసీ ఉద్యోగుల క్రీమీలేయర్‌ను రూ.8 లక్షల నుండి 15 లక్షలకు పెంపు, బీసీలకు ప్రత్యేకమైన పారిశ్రామిక విధానం, ప్రత్యేక మంత్రిత్వ శాఖ, బీసీల కులగణన చేపట్టడం తదితర డిమాండ్లతో కూడిన నివేదికను సమర్పించినట్టు తెలిపారు.

బీఎస్పీలో చేరనున్న ప్రసన్న కుమార్

నవతెలంగాణ బ్యూరో, హైదరాబాద్

బీఎస్పీ తెలంగాణ చీఫ్ డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ తమ్ముడు ప్రసన్న కుమార్ గురువారం బీఎస్పీలో చేరనున్నారు. బుధవారం ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసిన ఆయన అన్న బాటలో పయనించేందుకు సిద్ధమయ్యారు. బీఎస్పీలో చేరి అలంపూర్ నుంచి పోటీ చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. అలంపూర్ నుంచి 2009 లో తెదేపా అభ్యర్థిగా పోటీ చేసిన ప్రసన్న కుమార్ 1,183 ఓట్ల స్వల్ప మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి వీహెచ్. అబ్రహం చేతిలో ఓడి పోయారు.

తెలంగాణను నాశనం చేసిన కాంగ్రెస్

మంత్రి జగదీష్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



కాంగ్రెస్ పార్టీ తెలంగాణను నాశనం చేసిందని మంత్రి జి.జగదీశ్ రెడ్డి విమర్శించారు. బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి ,చిరుమర్తి లింగయ్యతో కలిసి ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొన్ని పార్టీలకు చెప్పుకోవడానికి ఏమి లేక ఇష్టానుసారం అబద్దాలు, బూతు పదాలు వాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌పై రేవంత్ వాడిన భాష అభ్యంతరకరంగా, నీచంగా, దిగజారుడుతనంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పీసీసీ చీఫ్ టికెట్లను అమ్ముకున్నారనీ, దళిత నాయకులను కూడా వదిలిపెట్టలేదన్నారు. కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరనీ, నోటికొచ్చిన అబద్ధాలను ప్రచారం చేస్తూ ఆ పార్టీ యువతను మోసం చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా లేదని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందు తీగలను ముట్టుకోవాలనీ,అప్పుడు కూడా వారు బతికుంటే తర్వాత తాను పట్టుకుంటానని సవాల్ చేశారు. ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్న వ్యక్తి రాష్ట్రానికి సీఎం అయితే రాష్ట్రాన్నే అమ్ముకుంటారని విమర్శించారు. బీజేపీకి ఒక్క సీటు కూడా వచ్చేపరిస్థితి లేదని జగదీష్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు..

సోషల్ మీడియాను మేనేజ్ చేయవచ్చు... ప్రజలను చేయలేరు

బీఆర్ఎస్ నేతలకు సినీ నిర్మాత బండ్ల గణేష్ హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ సోషల్ మీడియాను మేనేజ్ చేయవచ్చు కానీ ప్రజలను మేనేజ్ లేదని సినీ నిర్మాత బండ్ల గణేష్ హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని చెప్పారు. షాద్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన జనమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజలు ఈనెల 30 కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. దేశం కోసం గాంధీ ఫ్యామిలీ త్యాగాలు చేసిందన్నారు. కురుక్షేత్ర మహా సంగ్రామంలో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తోందని ధీమా వ్యక్తం చేశారు.

బిల్డర్లు సహకరించాలి

- రెరా చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధి, క్రమబద్ధీకరణ, కొనుగోలుదారుల నమ్మకం కోసం నిర్దేశించిన రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) చట్టం అమలుకు బిల్డర్లు సహకరించాలని ఆ సంస్థ చైర్మెన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ అన్నారు. భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులు, బిల్డర్లతో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

'రెరా' మరింత బలోపేతానికి నారెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు మరింత చొరవ చూపి, ప్రజల్లో అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ చట్టం అమలు వల్ల రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ రంగంలో అనేక మార్పులు సంభవించాయనీ, అనుమతి లేకుండా ప్రకటనలు జారీ చేయడం, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం గణనీయంగా తగ్గిందని తెలిపారు. 48 గంటల్లోనే ఏజెంట్ల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌ను ఆన్‌లైన్‌లో జారీ చేస్తున్నామన్నారు. బిల్డర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఏడు రోజుల్లోనే పూర్తి చేస్తున్నామని వివరించారు. బిల్డర్లు, ప్రమోటర్లు మౌలిక సౌకర్యాలతో కూడిన నిర్మాణాలకు ప్రాధ్యాన్యత ఇవ్వాలని సూచించారు.

రియల్ ఎస్టేట్ రంగం ప్రజల జీవితాలతో ప్రత్యక్షంగా మమేకమై ఉంటుందనే విషయాన్ని విస్మరించొద్దని అన్నారు. దేశ ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పనలో ఈ రంగం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నరెడ్కో) అధ్యక్షులు సునీల్ చంద్రారెడ్డి మాట్లాడుతూ 'రెరా' చట్టం అమలుతో ప్రీలాంచ్ వెంచర్లు తగ్గుముఖం పట్టాయన్నారు. ఎప్పటికప్పుడు నోటీసులు జారీ చేస్తూ తక్షణ చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) తెలంగాణ శాఖ చైర్మెన్ సీ శేఖర్‌రెడ్డి, కన్వీనర్ గౌతంరెడ్డి, క్రెడాయ్ ప్రెసిడెంట్ వీ రాజశేఖర్ రెడ్డి, సురభిత్యాగి, నరెడ్కో జనరల్ సెక్రటరీ విజయసాయి, రెరా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్తయ్య పాల్గొన్నారు.

బరిలో తాజా, మాజీ మంత్రులు

వృద్ధాప్యంలోనూ పోటీలో సీనియర్లు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గట్టి పోటీ



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో తాజా, మాజీ మంత్రులు ఎన్నికల బరిలో నిలిచారు. వయస్సు మీద పడినా లెక్క చేయకుండా సీనియర్లు రంగంలో నిలుస్తుండటం గమనార్హం. జూనియర్లను ఢీకొట్టేందుకు సిద్ధమవుతున్నారు. అక్కడక్కడా సీనియర్లే ప్రత్యర్థులుగా ఉన్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో పోటీ తీవ్రంగానే ఉంటుందని చెప్పొచ్చు. గెలిచేందుకు అందరూ శ్రమటోడ్చుతున్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో బ్యాంకు ఉద్యోగిగా చేసిని జూపల్లి కృష్ణారావు 1999లో ఉద్యోగానికి రాజీనామా చేసి ఎన్నికల బరిలో నిలిచారు. ఆయన 1999లో, 2004, 2009, 2012, 2014లో వరుసగా గెలుపొందారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఆయన మంత్రిగా పనిచేశారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. ఆ తరువాత బీరం బీఆర్ఎస్‌లో చేరగా.. జూపల్లి కాంగ్రెస్‌లో చేరారు. 2023లో కాంగ్రెస్ నుంచి టికెట్ దక్కించుకొని జూపల్లి మరోసారి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే, బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీరం హర్షవర్ధన్ రెడ్డిపై ఏ మేరకు నెట్టుకొస్తారనేది చర్చ జరుగుతోంది.

ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసిన డాక్టర్ లక్ష్మారెడ్డి 2023లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిపై 45,802 ఓట్ల తేడాతో గెలిచారు. లక్ష్మారెడ్డికి 94,598 కోట్లు రాగా, మల్లు రవికి 49,516 కోట్లు వచ్చాయి. ప్రస్తుతం కాంగ్రెస్ నుంచి అనిరుద్‌రెడ్డి రంగంలో ఉన్నారు. గట్టి పోటీ ఇస్తున్నారు. బీజేపీ తరపున చిత్తరంజన్ దాస్ ఉన్నారు. ఆయన గతంలో ఎన్టీఆర్‌పై గెలిచి చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి కూడా లభించింది. ప్రస్తుతం బీజేపీ తరపున పోటీ చేస్తున్నారు.

నాగర్ కర్నూల్ నియోజకవర్గం నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాగం జనార్దన్ రెడ్డి.. టీడీపీ అభ్యర్థిగా 1985లోకాంగ్రెస్ ఐ అభ్యర్థి వీఎన్ గౌడ్‌పై 1467 ఓట్లతో గెలిచారు. 1994లో 1999, 2004, 2009, 2012లో జరిగిన ఉప ఎన్నికలలో సైతం నాగం జనార్దన్ రెడ్డి గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగం జనార్దన్‌రెడ్డి 2023లో పోటీ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. కానీ, కాంగ్రెస్ అధిష్టానం టికెట్ నిరాకరించింది. దాంతో బీఆర్ఎస్‌లో చేరిపోయారు.

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్‌తో కలిసి పని చేశారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో వనపర్తిలో బీఆర్ఎస్ తరపున పోటీ చేసి మాజీ మంత్రి చిన్నారెడ్డి చేతిలో ఓడిపోయారు.

2018 ఎన్నికల్లో అదే చిన్నారెడ్డిపై గెలుపొందారు. ఇప్పుడు వ్యవసాయ శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. 2023 ఎన్నికల్లోనూ వీరిద్దరి మధ్యనే పోటీ నెలకొంది.


మహబూబాబ్‌గర్ గెలిచిన మంత్రి విసరునూళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అంతకుముందు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌గా హైదరాబాద్‌లో పని చేశారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచారు. 2018 ఎన్నికల్లోనూ విజయం సాధించారు. ఇప్పుడు 2023 ఎన్నికల్లోనూ బరిలో నిలిచారు. ఆయనపై కాంగ్రెస్ తరపున మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తలపడుతున్నారు.


ఆయా పార్టీల అభ్యర్థుల వివరాలు

నాగర్ కర్నూల్	:	మర్రి జనార్దన్ రెడ్డి (బీఆర్ఎస్), కె.రాజేష్ రెడ్డి (కాంగ్రెస్), కె.కుమార్ (బీఎస్పీ)
అచ్చంపేట	:	గువ్వల బాలరాజు (బీఆర్ఎస్), వంశీకృష్ణ (కాంగ్రెస్), సతీష్ మాదిగ (బీజేపీ)
కల్వకుర్తి	:	కసిరెడ్డి నారాయణరెడ్డి (కాంగ్రెస్), జైపాల్ యాదవ్ (బీఆర్ఎస్), కొమ్ము శ్రీనివాస్ యాదవ్ (బీఎస్పీ)
కొల్లాపూర్	:	బీరం హర్షవర్ధన్‌రెడ్డి (బీఆర్ఎస్), జూపల్లి కృష్ణారావు (కాంగ్రెస్), ఎల్లెని సుధాకర్ రావు (బీజేపీ)
వనపర్తి	:	సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి (బీఆర్ఎస్), చిన్నారెడ్డి (కాంగ్రెస్)
అలంపూర్	:	విజయుడు (బీఆర్ఎస్), సంపత్ కుమార్ (కాంగ్రెస్)
గద్వాల	:	బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (బీఆర్ఎస్), సరిత (కాంగ్రెస్)
జడ్చర్ల	:	లక్ష్మారెడ్డి (బీఆర్ఎస్), అనిరుద్ రెడ్డి (కాంగ్రెస్), చిత్తరంజన్‌దాస్(బీజేపీ)
మహబూబ్‌నగర్	:	శ్రీనివాస్‌గౌడ్ (బీఆర్ఎస్), యెన్నం శ్రీనివాసరెడ్డి(కాంగ్రెస్), మిథున్ రెడ్డి (బీజేపీ)
దేవరకద్ర	:	ఆల వెంకటేశ్వర్ రెడ్డి(బీఆర్ఎస్), మధుసూదన్‌రెడ్డి (కాంగ్రెస్)
మక్తల్	:	చిట్టెం రామ్మోహన్ రెడ్డి (బీఆర్ఎస్), వాకిట శ్రీహరి (కాంగ్రెస్)
నారాయణపేట	:	రాజేందర్ రెడ్డి (బీఆర్ఎస్), చిట్టెం పర్ణిక రెడ్డి (కాంగ్రెస్)

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815

గల్లా పెట్టెలో ఎంతుంది..?







- మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్,రాజస్థాన్ ఖజానా పరిస్థితిపై విశ్లేషణ

గణాం

ఈ మూడు రాష్ట్రాల్లోని సర్కారు ఖజానా పరిస్థితేంటీ..? ఆదాయ, వ్యయాల సంగతేంటీ..?ఎన్నికల హామీలు, ఆరోపణలు ప్రత్యారోపణల పర్వం మధ్య గల్లాపెట్టెలో ఎంతుందో తెలుసుకుందాం.

న్యూఢిల్లీ. మధ్యప్రదేశ్ , ఛత్తీస్‌గఢ్ , రాజస్థాన్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సమాయత్తమైంది. రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే...మధ్యప్రదేశ్‌లో బీజేపీ సర్కార్ కొనసాగుతోంది. మరోసారి గద్దెనెక్కటానికి ఓటర్లను ఆకర్షించే పథకాలను తాయిలాలుగా ప్రకటిస్తున్నాయి.ఎన్నికల్లో కీలకమైన ఛత్తీస్‌గఢ్‌లో ప్రస్తుతం పరిస్థితి బాగానే ఉన్నట్టు

ఛత్తీస్‌గఢ్ ఎంత నష్టం?

ఛత్తీస్‌గఢ్ ఆర్థిక వ్యవస్థ విలువ రూ.5.09 లక్షల కోట్లు. 2022-23 డేటా ప్రకారం, రాష్ట్ర ఆర్థిక లోటు 3.2 శాతం అంటే రూ. 5.09 లక్షల కోట్లలో 3.2శాతం ప్రభుత్వ లోటు.

ఛత్తీస్‌గఢ్‌కు ఎంత ఆదాయం

2023-24లో రాష్ట్రం రూ.1.06 లక్షల కోట్లు ఆర్జించింది, ఇందులో ప్రభుత్వం తీసుకున్న రుణం కూడా లేదు.2023-24లో రాష్ట్రం రూ.1.21 లక్షల కోట్లు ఖర్చు చేసింది.ఎఫ్ఆర్‌బీఎం చట్టం ప్రకారం, ప్రభుత్వం దాని లోటును 3.5 శాతం లోపల నిర్వహించాలని కఠినమైన ఆదేశాలు ఇవ్వబడింది. ఈ పరిమితి గతంలో 3 శాతంగా ఉంది.

రాష్ట్రం యొక్క లోటు 3.5% కంటే ఎక్కువగా ఉంటే, రాష్ట్రం అప్పుల భారం పడుతుందని, దాని లోటును నిర్వహించడంలో ప్రభుత్వం విజయవంతం కాదని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తారు. ఛత్తీస్‌గఢ్ సర్కారు ఖజానాకు వచ్చే ఆదాయంలో 42 శాతం జీతం, పెన్షన్, రుణాలపై వడ్డీ చెల్లించడం కోసం ఖర్చు చేస్తుంది. ఆ తర్వాత మిగిలిన డబ్బును అభివృద్ధి పనులకు వినియోగిస్తోంది.

మధ్యప్రదేశ్

ఎంత నష్టం?

మధ్యప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ విలువ రూ.13.87 లక్షల కోట్లు. 2022-23 డేటా ప్రకారం, రాష్ట్ర ఆర్థిక లోటు 3.6 శాతం

అంటే రూ. 13.87 లక్షల కోట్లలో 3.6 శాతం ప్రభుత్వ లోటు, ఇది ఎఫ్ఆర్‌బీఎం పరిమితి కంటే కొంచెం ఎక్కువ.

రాజస్థాన్

రాజస్థాన్‌కు ఎంత నష్టం?

రాజస్థాన్ ఆర్థిక వ్యవస్థ విలువ రూ.15.7 లక్షల కోట్లు. 2022-23 డేటా ప్రకారం, రాష్ట్ర ఆర్థిక లోటు 4.3 శాతం అంటే రూ. 15.7 లక్షల కోట్లలో 4.3 శాతం ప్రభుత్వ లోటు, ఇది ఎఫ్ఆర్‌బీఎం పరిమితి కంటే ఎక్కువ.

రాజస్థాన్‌కు ఎంత ఆదాయం

2023-24లో రాష్ట్రం రూ.2.34 లక్షల కోట్లు ఆర్జించిందని, ఇందులో ప్రభుత్వం తీసుకున్న రుణం కూడా లేకుండా పోయింది.

ఎంత ఖర్చు ?

2023-24లో రాష్ట్రం రూ.2.97 లక్షల కోట్లు ఖర్చు చేసింది. రాజస్థాన్ ఖజానాకు చేరే సంపాదనలో 56 శాతం జీతం, పెన్షన్, రుణాలపై వడ్డీ చెల్లించడానికి ఖర్చు చేస్తోంది. మిగిలిన డబ్బును అభివృద్ధి పనులకు వాడుతున్నది. అయితే రాజస్థాన్ అభివృద్ధికి ఖర్చు చేసే సామర్థ్యం పరిమితం అని చెప్పవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు

మధ్యప్రదేశ్‌కు ఎంత ఆదాయం?

202324లోరాష్ట్రంరూ. 2. 25లక్షలకోట్లు ఆర్జించింది.ఇందులోప్రభుత్వంతీసుకున్న రుణం కూడా లేకుండాపోయింది.

ఎంత ఖర్చు చేశారు?

2023-24లో రాష్ట్రం రూ.2.81 లక్షల కోట్లు ఖర్చు చేసింది. మధ్యప్రదేశ్ సర్కారుకు వచ్చే సంపాదనలో 46 శాతం జీతం, పెన్షన్, రుణాలపై వడ్డీ చెల్లించడానికి సరిపోతోంది. ఆ తర్వాత మిగిలిన డబ్బును అభివృద్ధి పనులకు వినియోగిస్తోంది.

కాలు చూపుతున్నాయి..మనం చెబుతున్న లోటును సాంకేతిక భాషలో ఆర్థిక లోటు అంటారు. రాష్ట్రం సంపాదించే దానికంటే ఎక్కువ ఖర్చు చేస్తున్నారంటే ప్రభుత్వం నష్టపోతున్నదని అర్థం. అయితే, అధిక వ్యయం కూడా అధిక వృద్ధికి దారితీస్తుందని ఆర్థిక నిపుణులు కూడా భావిస్తున్నారు. కొంతమేర లోటు వచ్చినా ఫర్వాలేదు, లోటు పెరిగితే ద్రవ్యోల్బణాన్ని ఆహ్వానిస్తుంది. ఇతర కరెన్సీలతో పోలిస్తే రూపాయి బలహీనపడుతుంది.రాష్ట్రాలు తమ జీడీపీలో అంటే ఆర్థిక వ్యవస్థ పరిమాణంలో 3.5 శాతం లోటును నిర్వహించగలవని ఆర్థిక విశ్లేషకులు చెబుతున్నారు.

జీడీపీ లేదా ఆర్థిక వ్యవస్థ అంటే ఆ రాష్ట్రం యొక్క మొత్తం వస్తువులు, సేవలు. సాధారణ భాషలో చెప్పాలంటే ఇది నిర్దిష్ట వ్యవధిలో ఆ రాష్ట్రంలో ఉత్పత్తి చేయబడిన అన్ని తుది వస్తువులు, సేవల విలువ అని అర్థం.సాధారణంగా ఏప్రభుత్వమైన తమ లోటును రుణం తీసుకోవడం ద్వారా భర్తీ చేస్తుంది..అధికారంలో వచ్చే వరకు ఓటర్లకు తాయిలాలు ఇస్తామంటూ ఊరడించి, ఎన్నికైన నేతలు ఐదేండ్ల వరకు ముఖం చాటేయటం సాధారణమైపోయింది. అందువల్ల ఈ సారి ఎన్నికల్లో పార్టీలు,నేతల గుణగణాలను పరిశీలించి ఓటు వేయకపోతే..నష్టం మనకే.

యువతరం చేతిలో తీర్పు

- రాజస్థాన్‌లో తొలిసారిగా ఓటు వేయనున్న 22.71 లక్షల మంది
- కాంగ్రెస్ 'గ్యారంటీ యాత్ర' షురూ...



జైపూర్ :రాజస్థాన్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య ఐదు కోట్లా 29 లక్షలకుపైగా ఉండగా, వారిలో 22 లక్షలా 71 వేల మందికి పైగా కొత్త ఓటర్లు తొలిసారిగా ఓటు వేయనున్నారు. ఈ మేరకు ఎన్నికల ప్రధాన అధికారి ప్రవీణ్ గుప్తా వివరాలను వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో పురుషుల ఓటర్లు 2 కోట్లా 74 లక్షలా 74 వేలా 849 మంది, మహిళా ఓటర్లు 2 కోట్లా 53 లక్షలా 13 వేల 458 మంది ఉన్నారని గుప్తా తెలిపారు. ఈ ఎన్నికల్లో 18 నుండి 19 ఏండ్లలోపు 22 లక్షలా 71 వేలా 647 మంది కొత్త ఓటర్లు తొలిసారిగా ఓటు వేయనున్నారని చెప్పారు. అలాగే 624 మంది థర్డ్ జెండర్ ఓటర్లుగా నమోదయ్యారని తెలిపారు. అక్టోబర్ 4న ఫొటో ఓటరు జాబితా తుది ప్రచురణ అనంతరం అక్టోబర్ 27 వరకు వచ్చిన ఫారం 6, ఫారం 8 దరఖాస్తులను పరిష్కరించి ఇంటిగ్రేటెడ్ ఓటరు జాబితాను ప్రచురించామని, అందులో 100 శాతం ఓటర్ల ఫొటోలు ముద్రించామని గుప్తా తెలిపారు.

నామినేషన్ రద్దుతో టవర్ ఎక్కి...

దౌసా జిల్లాలో ఓ అభ్యర్థి టవర్ ఎక్కాడు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా దౌసా జిల్లా బాస్-గుఢ్లియా గ్రామంలో వినోద్ సైనీ అనే అభ్యర్థి నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి రద్దు చేశారు. దీంతో ఆయన టవర్ ఎక్కాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అతడికి వివరించి, అరెస్టు చేసి ఎన్‌రోల్‌మెంట్ కార్యాలయానికి తరలించారు.

గెహ్లాట్ నామినేషన్ రద్దు చేయాలి..

- నేర చరిత్రను దాచిపెట్టారంటూ బీజేపీ ఫిర్యాదు



జైపూర్ :రాజస్థాన్‌లో రెండోసారి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. మరోవైపు బీజేపీ గెహ్లాట్‌ను ఇరకాటంలో పెట్టే చర్యలను తెరపైకి తెచ్చింది. ఇందులో భాగంగానే అశోక్ గెహ్లాట్ నామినేషన్‌లో తప్పుందని, నేర వాస్తవాలను దాచి పెట్టారంటూ ఫిర్యాదు చేసింది. దీంతో అక్కడ రాజకీయం హీట్ పుట్టిస్తోంది.

ఏం జరిగిందంటే...

రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ నామినేషన్‌లో క్రిమినల్ కేసులను దాచిపెట్టిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించి, ముఖ్యమంత్రి తరపున వాస్తవాలను దాచిపెట్టినందుకు సర్దార్‌పురా రిటర్నింగ్ అధికారి సంజయ్ కుమార్ బసుకి బీజేపీ కార్యకర్తలు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి సమాచారం కోరారు. ఈ ఫిర్యాదు తర్వాత ముఖ్యమంత్రి గెహ్లాట్ నామినేషన్ రద్దు చేయవచ్చా అనే ప్రశ్న తలెత్తుతోంది. అయితే మంగళవారం నామినేషన్ పత్రాల పరిశీలన సందర్భంగా రిటర్నింగ్ అధికారి దానిని తిరస్కరించలేదు.

సీఎం గెహ్లాట్ నాలుగు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు, తద్వారా ఏదైనా పొరపాటు జరిగితే, రెండవ పేపర్‌ను పరిశీలించవచ్చు.

గెహ్లాట్‌పై కోర్టులో ఐదు కేసులు నడుస్తున్నాయి. కానీ గెహ్లాట్ అన్ని కేసులను ప్రస్తావించలేదు. ఢిల్లీలోని రెండు కేసుల ప్రస్తావనా లేదు. కానీ తన అఫిడవిట్‌లో ఐదు కేసులకు బదులు మూడు కేసులను ప్రస్తావించారు. వీటిలో ఒకటి ఢిల్లీకి చెందినది. మరో రెండు జైపూర్‌కు చెందిన కేసులని తెలుస్తోంది. ఈ విషయమై ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు గుప్తా తెలిపారు. ఈ అంశంపై తర్వాత విచారణ చేపడతారు.

రెండు కేసుల్లో దాగి ఉన్న వాస్తవాలు

మొదటి క్రిమినల్ కేసు సెప్టెంబర్ 8, 2015 నాటిదని ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు. జైపూర్‌లోని గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదైంది. లేఖలో ఎఫ్ఐఆర్ సంఖ్య 409/2015గా పేర్కొనబడింది. సెక్షన్ 166, 409, 420, 467, 471, 120బి కింద కేసు నమోదు చేశారు. గెహ్లాట్ తన నామినేషన్‌లో దీని గురించి సమాచారం ఇవ్వలేదు. ఈ కేసు ఇంకా కోర్టులో పెండింగ్‌లో ఉంది. దీని తదుపరి విచారణ 24 నవంబర్ 2023న షెడ్యూల్ చేయబడింది. రెండో కేసు 31 మార్చి 2022 నాటిదిగా నివేదించబడింది. ఇందులో ఫిర్యాదుదారుడి ప్రకారం, అశోక్ గెహ్లాట్ , ఇతరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోర్టు నుంచి ఆదేశాలు వచ్చాయి. రాజస్థాన్ హైకోర్టులో ఫిర్యాదులో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించారు


రాజస్థాన్ నాగౌర్ జిల్లాలోని లద్నూ అసెంబ్లీ స్థానం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థి భగీరథ్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు.

ఛత్తీస్‌గఢ్‌లో మహిళా ఓటర్లే గేమ్ ఛేంజర్

- తొలి దశలో 16 స్థానాల్లో ఆధిపత్యం



ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లు గేమ్ ఛేంజర్ అని నిరూపించుకుంటున్నారు. ఇక్కడ తొలి దశ అసెంబ్లీ ఎన్నికల్లో 20 నియోజకవర్గాల్లో 16 స్థానాల్లో మహిళలే నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నారు. ఈ స్థానాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ. 90 మంది సభ్యులున్న రాష్ట్ర అసెంబ్లీకి నవంబర్ 7, 17 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. తొలి దశలో 20 స్థానాలకు పోలింగ్ జరగగా, రెండో దశలో 70 స్థానాలకు పోలింగ్ జరగనుంది.

మొదటి దశలో 20 స్థానాల్లో 19,93,937 మంది పురుష ఓటర్లు, 20,84,675 మంది మహిళా ఓటర్లు, 69 మంది థర్డ్ జెండర్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటి దశలో మొత్తం 40,78,681 మంది ఓటర్లున్నారు. 20 నియోజకవర్గాల్లో 16 నియోజకవర్గాలు మోహ్లా-మన్‌పూర్, భానుప్రతాపూర్, కంకేర్, కేష్‌కల్, కొండగావ్, నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్, కొంటా, రాజ్‌నంద్‌గావ్, ఖుజ్జీ, పండరియా, కవార్ధా, బస్తర్, జగదల్‌పూర్, చిత్రకోటేపూర్‌లు ఉన్నాయి.

భారతదేశంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువ.వీటిలో అత్యధికంగా మహిళా ఓటర్లు కవార్ధా సీటులో ఉన్నారని అధికారులు తెలిపారు. కవార్ధాలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,31,615. వీరిలో 1,66,843 మంది మహిళలు, 1,64,770 మంది పురుషులు ఉన్నారు. కాగా థర్డ్ జెండర్ ఇద్దరు ఓటర్లు ఉన్నారు. తొలి విడతలో మిగిలిన నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలైన అంతఘర్, డొంగర్‌ఘర్, ఖైరాఘర్, డొంగర్‌గావ్‌లలో మహిళా ఓటర్ల కంటే పురుష ఓటర్లే ఎక్కువగా ఉన్నారని చెప్పారు.

25 మంది మహిళలు పోటీ

తొలి దశలో 25 మంది మహిళలు సహా 223 మంది అభ్యర్థులు బరిలో దిగారు. తొలి విడతగా 5,304 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా.. వీటిలో 200 పోలింగ్ కేంద్రాలు 'సంగ్వారీ' పోలింగ్ కేంద్రాలను మహిళా సిబ్బంది నిర్వహించటం గమనార్హం.మొదటి దశలో, థర్డ్ జెండర్ 69 మంది ఓటర్లలో, గరిష్టంగా 29 మంది ఓటర్లు జగదల్‌పూర్, అంతగఢ్ , బీజాపూర్‌లలో ఎనిమిది మంది, డొంగర్‌ఘర్ , నారాయణపూర్‌లలో నలుగురు, కేష్‌కల్, కవార్ధా, రాజ్‌నంద్‌గావ్, కాంకేర్, కొండగావ్ , బస్తర్‌లో ఇద్దరు, చిత్రకోట్, దంతెవాడ, కొంటలో ఒక్కొక్కరు చొప్పున ఓటర్లు తమ ఓట్లను వేశారు. కాంకేర్ జిల్లాలోని అంతఘర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని మొత్తం 8 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ప్రత్యేకంగా సిద్ధం చేసిన 'రెయిన్‌బో' మోడల్ పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేసుకునే అవకాశం కల్పించారు.

ముగ్గురిలో ఇద్దరే...

ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పటి వరకు ఐదేండ్లు పనిచేసిన సీఎంలు



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఏర్పడి 2 దశాబ్దాలకు పైగా గడిచింది. 2000 సంవత్సరంలో మధ్యప్రదేశ్‌లోని 16 జిల్లాలను విడదీసి కొత్త రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి 23 సంవత్సరాలు. అయితే, ఈ కాలంలో రాష్ట్రంలో ఇప్పటివరకు ముగ్గురు ముఖ్యమంత్రులు మాత్రమే చేశారు - అజిత్ జోగి, రమణ్ సింగ్ , భూపేష్ బఘేల్. దివంగత అజిత్ జోగి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి. నవంబర్ 2000 నుంచి డిసెంబర్ 2003 వరకు సీఎం పదవిలో ఉన్నారు. ఆ తర్వాత బీజేపీకి చెందిన రమణ్ సింగ్ బాధ్యతలు చేపట్టారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిగా తన పదవీకాలాన్ని పూర్తి చేసిన మొదటి ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా, ఆ రాష్ట్రానికి ఎక్కువ కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా కూడా ఆయన నిలిచారు. 2003 నుంచి 2018 వరకు వరుసగా మూడు పర్యాయాలు ఈ పదవిలో కొనసాగారు.రమణ్ సింగ్ 1976 -77లో బీజేపీలో యువ సభ్యునిగా చేరారు 1990, 1993లో మధ్యప్రదేశ్ అసెంబ్లీకి చేరుకున్నారు. ఛత్తీస్‌గఢ్ ఏర్పడగానే పార్టీ ఆయనను రాష్ట్ర అధ్యక్షుడిగా చేసింది. ఆయన నాయకత్వంలో 2003 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించి ముఖ్యమంత్రిని చేశారు. దాదాపు 15 ఏండ్ల తర్వాత 2018లో జరిగిన ఎన్నికల్లో రమణ్ సింగ్ నేతృత్వంలోని బీజేపీని ఓడించి కాంగ్రెస్ విజయం సాధించింది. నవంబర్ 7, మంగళవారం ఛత్తీస్‌గఢ్ ఎన్నికల మొదటి దశ ఓటింగ్ జరుగుతున్న హై ప్రొఫైల్ సీట్లలో రమణ్ సింగ్ స్థానం ఒకటి.

ఛత్తీస్‌గఢ్‌లో మూడో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన భూపేష్ బఘేల్ ఈ ఎన్నికలతో రాష్ట్రంలో తన తొలి పదవీకాలం పూర్తి చేసుకోనున్నారు. ముఖ్యమంత్రి కాకముందు ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నారు. వరుసగా మూడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ, 2014 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఓడిపోయిన కాంగ్రెస్ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త వ్యూహంతో పార్టీలో బఘెల్ వంటి నేతలకు ప్రాధాన్యం ఇచ్చింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 68 స్థానాలతో చరిత్రాత్మక మెజారిటీ సాధించింది. అయితే బీజేపీ కేవలం 15 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది.రాజీవ్ గాంధీ కిసాన్ న్యాయ్ యోజన వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించినందుకు బఘేల్ ప్రసిద్ధి చెందారు. ఈ పథకం కింద మొక్కజొన్న, కోడో, కుట్కీ, సోయాబీన్, అర్హర్, చెరకు పండించే రైతులకు ఎకరాకు రూ.9,000 అందజేస్తారు. బఘేల్ తన పటాన్ స్థానం నుంచి మళ్లీ పోటీ చేస్తున్నారు. ఆయన స్థానిక పండుగలు, క్రీడలు, కళ , సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారు.ప్రస్తుత ఎన్నికల్లో బఘేల్ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఆధారంగా తిరిగి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ భావిస్తోంది. అయితే బీజేపీ మాత్రం కాంగ్రెస్‌ను అవినీతి ఆరోపణలతో కార్నర్ చేస్తోంది. మహదేవ్ బుక్ బెట్టింగ్ యాప్ కేసులో నిందితుడు శుభమ్ సోనీకి సంబంధించిన వీడియోను పార్టీ ఇటీవల విడుదల చేసింది. వీడియో ప్రకారం, బఘేల్‌కు దాదాపు రూ. 508 కోట్లు చెల్లించినట్లు తమ వద్ద 'రుజువు' ఉందని సోనీ ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్ సిండికేట్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ జరుపుతోంది.

ముగిసిన తొలిదశ పోలింగ్

- మిజోరంలో పోలింగ్ పూర్తి
- ఛత్తీస్‌గఢ్‌లో 71.11 శాతం ఓటింగ్

దేశంలోని రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మంగళవారం జరిగింది. మొదటి దశలో ఛత్తీస్‌గఢ్‌లోని 20 స్థానాలకు ఓటింగ్ జరగగా, మిజోరంలో మొత్తం 40 స్థానాలకు ఓటింగ్ జరిగింది. 5 గంటల వరకు ఉన్న సమాచారం ప్రకారం ఛత్తీస్‌గఢ్‌లో 71.11 శాతం మంది ఓటు వేయగా, మిజోరంలో 77.39 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో రెండు రాష్ట్రాల్లో పోటీ చేస్తున్న 397 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. ఇక డిసెంబర్ 3న జనాలు ఎవరిని ఎన్నుకున్నారో తెలుస్తుంది. రెండు రాష్ట్రాల ఓటింగ్ గణాంకాలను వివరంగా తెలుసుకుందాం...

ఛత్తీస్‌గఢ్ గణాంకాలు ...

ఛత్తీస్‌గఢ్‌లో తొలి దశలో ఓటింగ్ జరిగిన 20 స్థానాల్లో పోలింగ్ రోజు సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం ప్రకారం.. భానుప్రతాపూర్ స్థానంలో అత్యధికంగా 79.1 శాతం పోలింగ్ నమోదైంది. దీని తర్వాత, డోంగర్‌ఘర్ స్థానంలో 77.4 శాతం ఓటింగ్ జరగగా, దొంగగావ్ స్థానంలో 76.8 శాతం ఓటింగ్ జరిగింది. బీజాపూర్‌లో అత్యల్ప ఓటింగ్ నమోదైంది. ఇక్కడ 40.98 శాతం ఓటింగ్ జరిగింది. ఆ తర్వాత కొంటా సీటులో 50.12 శాతం ఓటింగ్ జరగ్గా, దంతెవాడలో 62.55 శాతం ఓటింగ్ జరిగింది.2018లో ఇదే స్థానాల్లో మొత్తం 77.23 శాతం ఓటింగ్ జరిగింది. 2018లో బీజాపూర్ సీటులో అత్యల్పంగా 48.9 శాతం పోలింగ్ నమోదైంది. అదే సమయంలో డొంగర్‌గావ్ అసెంబ్లీ స్థానంలో అత్యధికంగా 85.43 శాతం ఓటింగ్ జరిగింది. మొత్తం రాష్ట్రం గురించి మాట్లాడితే 2018లో ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 76.45 శాతం మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు.

మంత్రుల సీట్లపై ఎంత ఓటింగ్ జరిగింది?

ఈ ఎన్నికలు జరిగిన స్థానాల్లో చాలా ప్రముఖ స్థానాలున్నాయి. రాజ్‌నంద్‌గావ్ నుంచి మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత రమణ్‌సింగ్ బరిలో ఉన్నారు. ఈ స్థానంలో 75.1 శాతం ఓట్లు పోలయ్యాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే స్థానంపై 63.18 శాతం ఓటింగ్ జరిగింది. అంటే గతేడాదితో పోలిస్తే ఇక్కడ దాదాపు 12 శాతం ఓటింగ్ ఎక్కువగా నమోదైంది.ఇది కాక ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ నలుగురు మంత్రుల స్థానాలపై కూడా ఓటింగ్ జరిగింది. కవాసి 50.12% ఓట్లు మాత్రమే పోలైన లఖ్మా కొంటా స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. మంత్రి దీపక్ బైజ్ చిత్రకోట్ నుంచి పోటీ చేయగా ఇక్కడ 70.36% ఓటింగ్ జరిగింది. 72.89% మంది ప్రజలు తమ ఓటును వినియోగించుకున్నారు. కవార్ధా నుంచి మహమ్మద్ అక్బర్ పోటీలో ఉన్నారు. కొండగావ్ నుంచి మోహన్ లాల్ మార్కం పోటీ చేయగా ఇక్కడ 76.29 శాతం ఓటింగ్ నమోదైంది.



2018లో ఓటింగ్ ఎలా జరిగింది?

గత ఎన్నికల్లో డొంగర్‌గావ్‌లో అత్యధికంగా 85.43 శాతం ఓట్లు పోలయ్యాయి. రెండో స్థానంలో, ఖుజ్జీకి 84.76% ఓటింగ్, మూడో స్థానంలో ఖైరాఘర్‌లో 84.51% ఓటింగ్ జరిగింది. అదేవిధంగా దంతెవాడ (ఎస్టీ)లో అత్యల్పంగా 60.64% పోలింగ్ నమోదైంది. దీని తర్వాత, కొంటా (ఎస్టీ) స్థానంలో 55.3% ఓట్లు, బీజాపూర్ (ఎస్టీ) స్థానంలో 48.9% ఓట్లు పోలయ్యాయి.

ముగిసిన మిజోరం ఓటింగ్

ఈశాన్య రాష్ట్రం మిజోరంలో ఓటింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్రంలో మొత్తం 77.39% ఓటింగ్ నమోదైంది. గతసారి రాష్ట్రంలో మొత్తం 80.03% ఓటింగ్ నమోదైంది.

ప్రధాన సీటులో ఏం జరిగింది?

ప్రముఖ స్థానాలలో ఐజ్వాల్ ఈస్ట్-ఎల్ ఒకటి. ఇక్కడి నుంచి ముఖ్యమంత్రి జోరంతంగా రంగంలో ఉన్నారు. ఈ స్థానంలో 65.97% ఓట్లు పోలయ్యాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థానంపై 80.3 శాతం ఓటింగ్ జరిగింది.

ఏయే స్థానాల్లో ఓటింగ్ ఎలా?

5 గంటల వరకు ఉన్న సమాచారం ప్రకారం ఈసారి సెర్చిప్ సీటులో అత్యధికంగా 83.73% పోలింగ్ నమోదైంది. టుయికుమ్ స్థానంలో 83.07% ఓటింగ్ జరగగా, సెర్లాయి స్థానంలో 83.03% ఓటింగ్ జరిగింది.

ఐజ్వాల్ ఈస్ట్-ఎల్ సీటులో అత్యల్పంగా 65.97% ఓటింగ్ జరిగింది. దీని తర్వాత, ఐజ్వాల్ ఈస్ట్-ఎల్ సీటులో 68.77% ఓటింగ్ జరగగా, ఐజ్వాల్ నార్త్-ఎల్ సీటులో 70.51% ఓటింగ్ జరిగింది.

2018లో ఓటింగ్ ఇలా..

గత ఎన్నికల్లో తుయికం సీటులో అత్యధికంగా 87.65% పోలింగ్ నమోదైంది. దీని తరువాత, లుంగ్లీ నార్త్ సీటులో 87.5% ఓటింగ్ , ఐజ్వాల్ సౌత్-3లో 87.28% ఓటింగ్ జరిగింది.

2018లో, లాంగ్‌తలై ఈస్ట్ సీటులో అత్యల్ప ఓటింగ్ శాతం 75.95% ఉంది. దీని తరువాత, ఐజ్వాల్ నార్త్-3వ స్థానంలో 77.38% ఓట్లు , ఐజ్వాల్ నార్త్-1 స్థానంలో 76.5% ఓట్లు పోలయ్యాయి.



ప్రపంచకప్‌లో నేడు
న్యూజిలాండ్ x శ్రీలంక
వేదిక : బెంగళూరు
సమయం : మ. 2.00
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..



న్యూజిలాండ్‌కు కీలకం

- నేడు శ్రీలంకతో చివరి లీగ్ మ్యాచ్
- పొంచివున్న వర్షం ముప్పు
- మ.2.00గం॥ల నుంచి

బెంగళూరు: ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో న్యూజిలాండ్, శ్రీలంకజట్లు తమ చివరి లీగ్ మ్యాచ్‌ను ఆడనున్నాయి. శ్రీలంక జట్టు సెమీస్ రేసునుంచి ఇప్పటికే నిష్క్రమించగా.. న్యూజిలాండ్ జట్టు శ్రీలంకపై నెగ్గితేనే సెమీస్ రేసులో నిలవనుంది. కివీస్ జట్టు టోర్నీ ప్రారంభంలో వరుసగా నాలుగు విజయాలతో సునాయాసంగా సెమీస్‌కు చేరుతుందని భావించినా.. ఆ తర్వాత జరిగిన నాలుగు మ్యాచుల్లో వరుసగా ఓడి సెమీస్ ఆశలను సంక్లిష్టం చేసుకుంది. ఈ క్రమంలో బెంగళూరులోని ఎం చిదంబరం స్టేడియంలో గురువారం శ్రీలంక జరిగే ఆఖరి మ్యాచ్‌లో గెలుపొందడంతోపాటు రన్‌రేట్‌నూ మరింత పెంచుకోవాల్సిన పరిస్థితి. ఎందుకంటే సెమీస్ రేసులో ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ జట్లు కూడా న్యూజిలాండ్‌తో పోటీగా నిలవడమే ఇందుకు కారణం. ఈ మూడు జట్లకు 8మ్యాచ్‌లు ముగిసేసరికి 8పాయింట్లు మాత్రమే ఉన్నాయి. మెరుగైన రన్‌రేట్ కారణంగా న్యూజిలాండ్ 4వ స్థానంలో, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ 5, 6 స్థానాలోల ఉన్నాయి. ఒకవేళ న్యూజిలాండ్ జట్టు శ్రీలంక చేతిలో ఓడితే సెమీస్‌కు సంక్లిష్టంగా మారనుంది. ఇక మంగళవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై సంచలన విజయాన్ని సాధించిన ఆస్ట్రేలియా జట్టు 12పాయింట్లతో మూడో స్థానంలో నిలిచి ఇప్పటికే సెమీస్‌కు చేరింది. దీంతో సెమీస్‌కు చేరిన జట్ల సంఖ్య 3కు చేరింది. ఇక మిగిలిన ఒక్క బెర్త్ కోసం న్యూజిలాండ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు పోటీపడుతున్నాయి. మరోవైపు భారత్(16పాయింట్లు), దక్షిణాఫ్రికా(12పాయింట్లు) జట్లు ఇప్పటికే సెమీస్‌కు చేరాయి. ఇక న్యూజిలాండ్ జట్టు పేసర్ లూకీ ఫెర్గ్యూసన్ గాయం నుంచి కోలుకొన్నాడు. దీంతో అతడు ఇష్ సోఢీ స్థానంలో జట్టులోకి వచ్చి చేరనున్నాడు.

పొంచివున్న వర్షం ముప్పు...

బెంగళూరులో న్యూజిలాండ్-శ్రీలంక జట్ల మధ్య జరిగే మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి వున్నట్లు ఇక్కడి వాతావరణ శాఖ బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయిన పక్షంలో ఇరుజట్లకు ఒక్కో పాయింట్ దక్కనుంది. అదే జరిగితే పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లకు దారి సుగమం కానుంది.

జట్లు(అంచనా)..

న్యూజిలాండ్: కాన్వే, రవీంద్ర, కేన్ విలియమ్సన్(కెప్టెన్), మిఛెల్, లాథమ్(వికెట్ కీపర్), ఫిలిప్స్, సాంట్నర్, ట్రెంట్ బౌల్ట్, ఫెర్గ్యుసన్, నీషమ్, యంగ్.

శ్రీలంక: నిస్సంక, కుశాల్ పెరీరా, కుశాల్ మెండీస్(వికెట్ కీపర్), సమరవిక్రమ, అసలంక, మాథ్యూస్, ధనుంజయ(కెప్టెన్), తీక్షణ, ఛమీర, రజిత, మధుశంక, కరుణరత్నే,

ఇంగ్లండ్‌కు ఊరట

- వరుసగా ఐదు ఓటముల తర్వాత ఓ గెలుపు
- స్టోక్స్ సెంచరీ
- నెదర్లాండ్స్‌పై 160పరుగుల తేడాతో ఘన విజయం



పూణే: ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ జట్టుకు ఊరట లభించింది. వరుస ఐదు ఓటములకు ఫుల్‌స్టాఫ్ పెట్టింది. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో నెదర్లాండ్స్‌పై 160పరుగుల భారీ తేడాతో గెలిచింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 339పరుగులు చేయగా.. అనంతరం నెదర్లాండ్స్‌ను 37.2ఓవర్లలో 179పరుగులకు ఆలౌట్ చేసింది. దీంతో ఈ టోర్నమెంట్‌లో ఇంగ్లండ్ జట్టు రెండో విజయాన్ని నమోదు చేసుకుంది. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్.. ఏడో ఓవర్లో ఓపెనర్ జానీ బెయిర్ స్టో(15) వికెట్‌ను కోల్పోయింది. కానీ మరో ఓపెనర్ మలన్ మాత్రం ఫోర్లతో విరుచుకుపడ్డాడు. వాన్ బీక్ వేసిన రెండో ఓవర్లోనే హ్యాట్రిక్ ఫోర్లు కొట్టిన మలన్.. ఆర్యన్ దత్ వేసిన మూడో ఓవర్లో కూడా రెండు బౌండరీలు సాధించాడు. వాన్ బీక్ వేసిన 8వ ఓవర్లో మూడు బౌండరీలు బాదాడు. 36బంతుల్లోనే అర్థ సెంచరీ పూర్తిచేసిన మలన్.. రెండో వికెట్‌కు జో రూట్(28)తో కలిసి 85 పరుగులు జోడించాడు. దీంతో ఇంగ్లండ్ జట్టు 20 ఓవర్లు పూర్తయ్యే సరికి 2వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసింది. వాన్ బీక్ వేసిన 21వ ఓవర్లో తన ట్రేడ్ మార్క్ షాట్ వేసిన బంతినిరివర్స్ స్వీప్ ఆడబోయిన రూట్.. క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఓపెనర్ డేవిడ్ మలన్ (87; 74 బంతుల్లో 10 ఫోర్లు, 2సిక్సర్లు)తో మెరిసినా.. హ్యారీ బ్రూక్(11), కెప్టెన్ జోస్ బట్లర్(5), మొయిన్ అలీ(4) తక్కువ స్కోర్లకే పెవీలియన్‌కు చేరారు. 192 పరుగులకు ఆరు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను బెన్‌స్టోక్స్ సెంచరీతో ఆదుకున్నాడు. బెన్ స్టోక్స్(108; 84 బంతుల్లో, 6ఫోర్లు, 6సిక్సర్లు)కి తోడు ఏడో స్థానంలో వచ్చిన క్రిస్ వోక్స్‌తో కలిసి ఏడో వికెట్‌కు 81బంతుల్లో 129 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 58బంతుల్లో అర్థ సెంచరీ పూర్తిచేసిన స్టోక్స్.. ఆర్యన్ దత్ వేసిన 45వ ఓవర్లో 4, 6, 6, 6తో 80లలోకి వచ్చాడు. బస్ డే లీడె వేసిన 47వ ఓవర్లో 4, 6 కొట్టి 90లలోకి వచ్చిన స్టోక్స్.. మరుసటి ఓవర్లో బౌండరీ కొట్టి ఈసారి ప్రపంచకప్‌లో తన తొలి సెంచరీని సాధించాడు. 58 బంతుల్లో అర్థ సెంచరీ చేసిన స్టోక్స్.. తర్వాత 50 పరుగులు చేయడానికి 20 బంతులే తీసుకున్నాడు. వోక్స్ కూడా లీడె వేసిన 49వ ఓవర్లో 6, 4 కొట్టి 44 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తిచేశాడు. వోక్స్(51; 45బంతుల్లో 5ఫోర్లు, సిక్సర్) అర్థసెంచరీ చేశాడు. నెదర్లాండ్స్ బౌలర్లలో లీడెకు మూడు, వాన్ బీక్, ఆర్యన్ దత్‌లు తలా రెండేసి వికెట్లు పడగొట్టారు.

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్‌ను ఓపెనర్ విస్లే (37) రాణించినా.. ఓవర్డ్స్(5), అకెర్మన్(0) నిరాశపరిచారు. ఆ తర్వాత సైబ్రాడ్(33), ఎడ్వర్డ్స్(38), తేజ నిడమానూరు(41నాటౌట్) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ఆదిల్ రషీద్, మొయిన్ అలీకి మూడేసి, విస్లేకు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బెన్ స్టోక్స్‌కు లభించింది.

స్కోర్‌బోర్డు...

ఇంగ్లండ్ ఇన్నింగ్స్: బెయిర్‌స్టో (సి)మీకెరన్ (బి)ఆర్యన్ దత్ 15, మలన్ (రనౌట్) వాన్‌బీక్/ఎడ్వర్డ్స్ 87, రూట్ (బి)వాన్ బీక్ 28, స్టోక్స్ (సి)సైబ్రాండ్ (బి)వాన్ బీక్ 108, హారీ బ్రూక్ (సి)మీకెర్మన్ (బి)డీ-లీడే 11, బట్లర్ (సి)తేజ నిడమానూరు (బి)వాన్ మీకెరన్ 5, మొయిన్ (సి)లీడే (బి)ఆర్యన్ దత్ 4, వోక్స్ (సి)ఎడ్వర్డ్స్ (బి)డీ-లీడే 51, విల్లీ (సి)సైబ్రాండ్ (బి)డీ-లీడే 6, అట్కిన్సన్ (నాటౌట్) 2, ఆదిల్ రషీద్ (నాటౌట్) 1, అదనం 21. (50 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 339పరుగులు.

వికెట్ల పతనం: 1/48, 2/133, 3/139, 4/164, 5/178, 6/192, 7/321, 8/327, 9/334

బౌలింగ్: ఆర్యన్ దత్ 10-0-67-2, వాన్ బీక్ 10-0-88-2, మీకెర్మన్ 10-0-57-1, డీ-లీడే 10-0-74-3, వాన్-డెర్-మెర్వ్ 3-0-22-0, అకెర్మన్ 7-0-31-0

నెదర్లాండ్స్ ఇన్నింగ్స్: వెస్లీ బరేసీ (రనౌట్) క్రిస్ వోక్స్/మొయిన్ 37, ఓవార్డ్ (సి)మొయిన్ (బి)వోక్స్ 5, అకెర్మన్ (సి)బట్లర్ (బి)విల్లీ 0, సైబ్రాండ్ (సి)వోక్స్ (బి)విల్లీ 33, ఎడ్వర్డ్స్ (సి)మలన్ (బి)మొయిన్ 38, లీడే (బి)ఆదిల్ రషీద్ 10, తేజ నిడమానూరు (నాటౌట్) 41, వాన్ బీక్ (సి)మలన్ (బి)ఆదిల్ రషీద్ 2, వాన్-డెర్వ్-మెర్వ్ (సి)రషీద్ (బి)మొయిన్ 0, ఆర్యన్ దత్ (బి)రషీద్ ఖాన్ 1, వాన్-మీకెర్మన్ (స్టంప్)బట్లర్ (బి)మొయిన్ 4, అదనం 8. (37.2ఓవర్లలో ఆలౌట్) 179పరుగులు.

వికెట్ల పతనం: 1/12, 2/13, 3/68, 4/90, 5/104, 6/163, 7/166, 8/167, 9/174, 10/179

బౌలింగ్: వోక్స్ 7-0-19-1, విల్లీ 7-2-19-2, అట్కిన్సన్ 7-0-41-0, మొయిన్ అలీ 8.2-0-42-3, ఆదిల్ రషీద్ 8-0-54-3.



టీమిండియాకు టాప్ ర్యాంక్

- ఐసిసి వన్డే ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్ : అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా వన్డే ర్యాంకింగ్స్‌లోనూ టీమిండియా సత్తా చాటింది. వన్డే ప్రపంచకప్‌లో వరుసగా 8మ్యాచుల్లో నెగ్గిన భారత్.. ఐసిసి బుధవారం వెల్లడించిన ర్యాంకింగులలోనూ దుమ్మురేపింది. భారత్ 121 రేటింగ్‌పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. ఆస్ట్రేలియా(114పాయింట్లు), దక్షిణాఫ్రికా(111పాయింట్లు) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. టీ20ల్లో టీమిండియా 265 పాయింట్లతో, టెస్టుల్లో 118రేటింగ్ పాయింట్లతో ఇప్పటికే తొలి స్థానంలో ఉన్న టీమిండియా.. తాజాగా వన్డేల్లోనూ టాప్ ర్యాంక్‌కు ఎగబాకడంతో మూడు ఫార్మాట్‌లలో చాలాకాలం తర్వాత తొలిసారి అగ్రస్థానంలో నిలిచింది. ఇక వన్డే బ్యాటర్ల జాబితాలో యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్.. పాకిస్తాన్ సారథి బాబర్ ఆజమ్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరుకోగా... బౌలర్లలో మహ్మద్ సిరాజ్ నెంబర్‌వన్ స్థానంలో ఉన్నాడు. శుభ్‌మన్ గిల్ వన్డే ర్యాంకింగ్స్‌లో 830పాయింట్లతో నెంబర్ వన్ బ్యాటర్‌గా ఉండగా.. రన్ మెషిన్ విరాట్ కోహ్లి 770పాయింట్లతో నాలుగో స్థానంలో, రోహిత్ శర్మ 739పాయింట్లతో ఆరో స్థానంలో నిలిచారు. ఇక బౌలర్లలో జాబితాలో హైదరాబాద్ పేసర్ మహ్మద్ సిరాజ్ 709పాయింట్లతో తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా... 661 పాయింట్లతో కుల్దీప్ యాదవ్, 654 పాయింట్లతో జస్ప్రీత్ బుమ్రా 8వ స్థానంలో, 635 పాయింట్లతో మహ్మద్ షమీ పదో స్థానంలో నిలిచారు. ఇక టి20ల్లో టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్.. 863 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టుల్లో టాప్-10 బ్యాటర్లలో రోహిత్ శర్మ పదో స్థానంలో ఉండగా బౌలర్ల జాబితాలో రవిచంద్రన్ అశ్విన్ ప్రథమ స్థానంలో, రవీంద్ర జడేజా మూడో స్థానంలో కొనసాగుతున్నారు. టెస్టు ఆల్ రౌండర్ల జాబితాలో జడేజా నెంబర్ వన్ స్థానంలో ఉండగా రెండో స్థానంలో అశ్విన్, ఐదో స్థానంలో అక్షర్ పటేల్ ఉన్నారు.

నవచిత్రం

దీపావళికి అదిరిపోయే సర్‌ప్రైజ్..

రామ్ చరణ్, డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్. 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ మూవీ తర్వాత రామ్ చరణ్ చేస్తున్న సినిమా కావటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటికి దీటుగా సినిమాను రూపొందిస్తున్నారు మేకర్స్. దీపావళి సందర్భంగా 'గేమ్ చేంజర్' నుంచి తొలి సాంగ్‌గా 'జరగండి..' అనే పాటను విడుదల చేస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు. ప్రముఖ ఆడియో కంపెనీ సారేగమ ఈ సినిమా ఆడియో రైట్స్‌ను ఫ్యాన్సీ ప్రైజ్‌కి దక్కించుకుంది. ఎన్నో ఎక్స్‌పెక్టేషన్స్‌తో ఎదురు చూస్తున్న అభిమానులు, ఆడియెన్స్‌కి ఈ పాట మంచి కిక్ ఇచ్చేలా ఉంటుందంటున్నారు మేకర్స్.

డైరెక్టర్ శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన సినిమాలను మించేలా 'గేమ్ ఛేంజర్'ను ఆయన రూపొందిస్తున్నారు. పవర్‌ఫుల్ రోల్‌లో చరణ్‌ను ఆయన ప్రెజెంట్ చేస్తున్నారు.



రామ్‌చరణ్

చంద్రబోస్ సాహిత్యం అత్యద్భుతం

దినేష్ తేజ్, హెబ్బా పటేల్, పాయల్ రాధాకృష్ణలు ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన ఫీల్ గుడ్ ప్రేమ కథా చిత్రం 'అలా నిన్ను చేరి'. ఈ చిత్రానికి సుభాష్ ఆనంద్ సంగీతాన్ని అందించారు. ఈ మూవీని విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పిస్తున్నారు. మారేష్ శివన్ దర్శకుడు. కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మాత. ఆస్కార్ గ్రహీత చంద్రబోస్ పాటలు రాయగా, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. ఈనెల 10న ఈ చిత్రం విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ,'కర్ణాటిక్, వెస్టర్న్ మ్యూజిక్ నేర్చుకున్నాను. ఇది వరకు నేను చాలా సినిమాలు చేశాను. కానీ సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తున్నాను. ఈ సినిమాతో మరింత చేరువవుతానని భావిస్తున్నాను. నన్ను నమ్మి అవకాశం ఇచ్చినందుకు మా నిర్మాతకు థ్యాంక్స్. చంద్రబోస్ లాంటి లెజెండరీ వ్యక్తితో పని చేయడం ఆనందంగా ఉంది. ఆయన అందించిన సాహిత్యం అద్భుతం. డైరెక్టర్ మంచి కథను రాసుకున్నారు. ఫీల్ గుడ్ లవ్ స్టోరీ కోసం నేను ఎదురు చూస్తున్న టైమ్‌లోనే ఇలాంటి కథ రావడం ఆనందంగా అనిపించింది. ఇందులోని ప్రతీ పాట అద్భుతంగా ఉంటుంది. ఒక్కో పాటను ఒక్కో స్టైల్లో కంపోజ్ చేసే ఛాన్స్ దొరికింది. నవరసాలను చూపించేలా పాటలుంటాయి. సాహిత్యం అద్భుతంగా ఉంటుంది. జావెద్ అలీ, మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహెరా, సింహ, ఇంద్రావతి చౌహాన్ తదితరులు పాటలను అద్భుతంగా పాడారు. ఈ మూవీతో నా కెరీర్ టర్న్ అవుతుంది. ఈ చిత్రంతో మంచి పేరు వస్తుంది. సాహిత్య విలువలు, మంచి పాటలను అందించాలని నేను కోరుకుంటాను. ఇళయారాజా, దేవీ శ్రీ ప్రసాద్, హారీస్ జయరాజ్ నాకు స్ఫూర్తి. ఇళయారాజా పాటల్లో లిరిక్స్ ఎక్కువగా కనిపిస్తాయి. వినిపిస్తాయి. అలాంటి సంగీతాన్ని ఇవ్వాలని భావిస్తున్నాను. ఏ జోనర్‌లో అయినా సరే మంచి మ్యూజిక్ ఇస్తాను' అని తెలిపారు.



సుభాష్ ఆనంద్

భిన్న కాన్సెప్ట్‌తో హల్లో మీమ్స్ వాలా సాంగ్



వెంకట్, మోహన సిద్ధిఖి

విభిన్నమైన టైటిల్‌తో, వినసొంపైన పాటలతో ఇటు ఇండస్ట్రీలో, అటు ప్రేక్షకుల్లో అంచనాలు రేకెత్తిస్తున్న చిత్రం 'రౌద్ర రూపాయనమః'. 'బాహుబలి' ప్రభాకర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని రావుల రమేష్ క్రియేషన్స్ పతాకంపై పాలిక్ దర్శకత్వంలో రావుల రమేష్ నిర్మిస్తున్నారు.

ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. తాజాగా ఈ చిత్రం నుండి పబ్ సాంగ్‌ను మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ లాంచ్ చేశారు. 'హల్లో హల్లో మీమ్స్ వాలా...ఫుల్‌గా ఫోకస్ ఆన్ మీ రో..' అంటూ సాగే ఈ పబ్ సాంగ్‌ను సురేష్ గంగుల రచించగా, జాన్ భూషణ్ స్వరపరిచారు. మ్యాంగో మ్యూజిక్ ద్వారా ఈ చిత్ర ఆడియో మార్కెట్‌లోకి విడుదలైంది.

ఈ సందర్భంగా నిర్మాత రావుల రమేష్ మాట్లాడుతూ, 'తలసాని చేతుల మీదుగా మా చిత్రంలోని పంబ్ సాంగ్ లాంచ్ కావడం ఎంతో ఆనందంగా ఉంది. ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు మంచి స్పందన వస్తోంది. దర్శకుడు చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. త్వరలో సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని అన్నారు.

'ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ పాట రాయించి, పిక్చరైజ్ చేశాం. క్రేజీ లిరిక్స్‌తో పాటు ట్రెండీ మ్యూజిక్‌తో ఈ పాట ఉంటుంది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసే సినిమా ఇది' అని దర్శకుడు పాలిక్ చెప్పారు.

'ఓ మంచి సినిమాలో నటించే అవకాశం రావడం ఆనందంగా ఉంది' అని నాయకానాయికలు వెంకట్, మోహన సిద్ధిఖి చెప్పారు.

పటాన్‌చెరులో పట్టుబిగిస్తున్న సీపీఐ(ఎం)

- చాపకింది నీరులా ఓటర్ల వేట
- కార్మిక వర్గంలో బలమైన పునాది
- కార్మికులు, పేదల సమస్యలపై పోరాటాలు
- ప్రధాన పార్టీల్లో మొదలైన ఆందోళన
- నేడు మల్లికార్జున్ నామినేషన్.. భారీ ర్యాలీ





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరు మినీ ఇండియాగా మారింది. ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) రాష్ట్రంలో ఒంటరిగానే పోటీ చేస్తూ ఓటర్ల వద్దకెళ్లేందుకు కార్యాచరణలోకి దిగింది. సంగారెడ్డి జిల్లాలోనే అత్యధిక ఓటర్లు కల్గిన పటాన్‌చెరు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పోటీ చేస్తుండటంతో ప్రధాన పార్టీల్లో ఆందోళన మొదలైంది. పటాన్‌చెరు ఏరియాలో సీపీఐ(ఎం) అన్ని వర్గాల సమస్యలపై కేంద్రీకరించి పని చేసింది. ముఖ్యంగా కార్మికులు, ఉద్యోగులు, పట్టణ పేదలు, మధ్యతరగతి ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై స్పందించి పోరాడి పరిష్కారానికి కృషి చేసింది. దాంతో సీపీఐ(ఎం) అభ్యర్థి పట్ల సానుకూలత కనిపిస్తోంది. గురువారం సీపీఐ(ఎం) అభ్యర్థి జొన్నల గడ్డ మల్లికార్జున్ నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, ఎర్రజెండా అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు.

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రధాన పార్టీలన్నీ పోటీ చేస్తున్నాయి. జిల్లాలో పటాన్‌చెరులో అత్యధికంగా 3,80,948 మంది ఓటర్లున్నారు. మినీ ఇండియా పిలువపడే ఈ నియోజకవర్గం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందడంతో దేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన వాళ్లు స్థిరపడ్డారు. అత్యధికంగా కార్మికులు, ఉద్యోగులున్నారు. బీహెచ్‌ఈఎల్ లాంటి ప్రభుత్వ పరిశ్రమతో పాటు అతిపెద్ద ప్రయివేట్ పరిశ్రమలున్నాయి. కిరిబి, తోషిబా, పెన్నార్, సెనర్జీ, మధ్యతరహా పరిశ్రమలైన శాండ్విక్ ఇండియా వంటి పరిశ్రమలున్నాయి. పటాన్‌చెరు, రామచంద్రాపురం, ఐడీఏ బొల్లారం, పాశమైలారం వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో సీపీఐ(ఎం)కు బలమైన పట్టుంది. అనేక పరిశ్రమల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల వేతనాల పెంపు, పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) అనుబంధ సంస్థలు పోరాటాలు చేశాయి. అనేక కంపెనీల్లో యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ గెలుస్తోంది. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై కూడా పోరాటాలు చేసింది. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలెదుర్కొంటున్న కాలుష్యం, రోడ్లు, మంచినీటి సమస్యలపై కేంద్రీకరించి పనిచేసింది. అమీన్‌పూర్, తెల్లాపూర్, బొల్లారం మున్సిపాలిటీలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న నాలుగు కార్పొరేషన్ డివిజన్లలో నివసించే ప్రజల పక్షాన పనిచేసింది. పట్టణ పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలని కొట్లాడి ఇప్పించింది.

కార్యాచరణతో ఓటర్ల వద్దకు..

చాపకింది నీరులా ఓటర్ల వద్దకెళ్లేందుకు పార్టీ ఎన్నికల కార్యచరణతో ముందుకెళ్తోంది. నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ బూత్‌ల వారీగా కమిటీలు వేసి ప్రత్యేక బాధ్యతల్ని క్యాడర్‌కు అప్పజెప్పింది. ప్రతి ఓటరునూ కలిసేలా ఎన్నికల ప్రచార కార్యక్రమాల్ని రూపొందించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని సీపీఐ(ఎం) కార్యకర్తలు, నాయకులంతా కూడా అభ్యర్థి గెలుపు కోసం పనిచేసేందుకు రంగంలోకి దిగారు. సీపీఐ(ఎం) ప్రకటించిన ఎన్నికల మ్యానిపెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయా రంగాల వారీగా ప్రచారం సాగించేలా ప్లాన్ చేశారు. మహిళలు, యువకులు, ఉద్యోగులు, కార్మికులు, పట్టణ పేదలు, మధ్యతరగతి ప్రజల్లో సీపీఐ(ఎం) పట్ల మంచి ఆదరణ ఉంది. సమస్యలపై పోరాడే సందర్భంగా ఆ పార్టీని బలపర్చడమే కాకుండా ఎన్నికల పోరాటంలోనూ ఆ పార్టీని ఆదరించి బలపర్చాలని పలువురు ఉద్యోగులు, కార్మికులు స్వచ్ఛందంగా ప్రచారం చేసేందుకు ముందుకొస్తున్నారు.

ప్రధాన పార్టీల్లో సీపీఐ(ఎం)పై చర్చ

పటాన్‌చెరులో సీపీఐ(ఎం) పోటీ చేయడంతో ప్రధాన పార్టీల్లో ఆందోళన మొదలైంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందని ఆ పార్టీల అభ్యర్థులు భావించారు. తీరా సీపీఐ(ఎం) అభ్యర్థిని ప్రకటించడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కంగుతిన్నాయి. రాష్ట్ర స్థాయిలో సీపీఐ(ఎం)తో పొత్తు ఉంటుందని ఆ రెండు పార్టీలు మొదట్లో ఆశపడ్డాయి. సీపీఐ(ఎం)కు కార్మిక, ఉద్యోగ, పేద వర్గాల్లో పట్టున్నందున ఆ ఓట్లు కలిసొస్తాయని ఆశపడ్డారు. తీరా సీపీఐ(ఎం) రాష్ట్రంలో ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ చేస్తుండడంతో పటాన్‌చెరులోనూ అభ్యర్థిని పోటీకి పెట్టారు. దీంతో సీపీఐ(ఎం)కు ఉన్న బలమైన ఓటు బ్యాంకు తమకు కలిసిరాకపోవడమే కాకుండా పోటీ ఇవ్వనుండటంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం) మధ్య త్రిముఖ పోటీ జరగనుంది.

సీపీఐ(ఎం) అభ్యర్థిగా కార్మికోద్యమ నేత జే.మల్లికార్జున్

సీపీఐ(ఎం) ప్రకటించిన పటాన్‌చెరు అభ్యర్థి జొన్నలగడ్డ మల్లికార్జున్ కార్మిక నాయకుడుగా నియోజకవర్గ ప్రజలకు సుపరితులుగా ఉన్నారు. నియోజకవర్గంలోని అనేక పరిశ్రమల్లో ఆయన కార్మికునిగా పనిచేశారు. కార్మిక సంఘం నాయకులుగా అనేక కంపెనీల్లో గుర్తింపు యూనియన్ అధ్యక్షులుగా గెలిచారు. పారిశ్రామిక కార్మికుల సమస్యలపై కేంద్రీకరించి పనిచేసి మంచి గుర్తింపు పొందారు. మెదక్ ఉమ్మడి జిల్లా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శిగా పనిచేసిన ఆయన రాష్ట్ర కార్మికోద్యమ నేతగా ఉన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి వామపక్ష భావాల వైపు మళ్లిన ఆయన సీపీఐ(ఎం)లో పూర్తికాలం కార్యకర్తగా కార్మిక ఉద్యమ బాధ్యతలు చూస్తున్నారు.

నేటు సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్ నామినేషన్

పటాన్‌చెరు సీపీఐ(ఎం) అభ్యర్థి జొన్నలగడ్డ మల్లికార్జున్ గురువారం నామినేషన్ వేయనున్నారు. ఇప్పటికే ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మల్లికార్జున్‌కు పార్టీ బీఫామ్ అందజేశారు. గురువారం పటాన్‌చెరు తహసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల అధికారి వద్ద నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ కార్యక్రమం సందర్భంగా సీపీఐ(ఎం) భారీ ర్యాలీ నిర్వహించనుంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో పాటు కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు హాజరుకానున్నారు.

దీపావళి... అంటే అందమైన రంగవల్లికలు, పూల తోరణాలు, వాటితో పోటీపడే దీపకాంతులు, విరిసే టపాసుల వెలుగులు అందరి కళ్లలో కాంతులు విరిసేలా చేస్తాయి. ఆ ఆనందంలో తియ్యతియ్యని మిఠాయిలూ నోరూరించేస్తుంటాయి. మరి ఈ దీపావళికి కొన్ని మిఠాయిలను వెరైటీగా ట్రై చేద్దామా..!

తియ్యని వేడుక!





దియా ఔర్ బాతి

కావాల్సిన పదార్థాలు : కొబ్బరిపొడి - కప్పు, చెక్కెర - అర కప్పు, కోవా - ఒకటిన్నర కప్పు, కకోవా పొడి - మూడు చెంచాలు, బాదం - ఎనిమిది, లెమన్ కలర్ - మూడు చుక్కలు, రోజ్ వాటర్ - అరటీస్పూను, పాలు - కొద్దిగా

తయారుచేసే విధానం : కడాయిలో కప్పు కోవా వేసి రెండు నిమిషాలు ఉడికించాలి. కొబ్బరిపొడి, చెక్కెర వేసి కలిపి దించాలి. ఇప్పుడు కకోవా పొడి వేసి కలపాలి. మిశ్రమం మరీ పొడిపొడిగా ఉంటే, అది కాస్త ముద్దలా కలిసేవరకూ కాసిని గోరువెచ్చని పాలతో కలపాలి. మిగిలిన కోవాలో లెమన్ కలర్, రోజ్ వాటర్ వేసి కలపాలి. కకోవా కలిపిన కోవా మిశ్రమాన్ని దీపాల్లా చేయాలి. మధ్యలో లెమన్ కలర్ కలిపిన కోవా మిశ్రమాన్ని పెట్టి అందులో ఓ జీడిపప్పు లేదా బాదం ను ఒత్తిలా అమర్చితే సరి.

బొప్పాయి హల్వా

కావాల్సిన పదార్థాలు : దోర బొప్పాయి పండు ముక్కలు - నాలుగు కప్పులు, నెయ్యి - మూడు చెంచాలు, చెక్కెర - రెండు కప్పులు, యాలకులు - మూడు, బాదంపొడి - రెండు చెంచాలు, జీడిపప్పు - పదిహేను

తయారుచేసే విధానం : కడాయిలో నెయ్యి వేసి సిమ్‌లో పెట్టి బొప్పాయి ముక్కలు వేసి, పదిహేను నిమిషాలు వేయించాలి. ముక్కల్లో నుంచి రసం బయటకు వస్తుంది. ఇప్పుడు చెక్కెర కూడా వేసి కలపాలి. ఇరవై నిమిషాల తర్వాత పాకం నుంచి నెయ్యి బయటకు వస్తుంది. ఇప్పుడు బాదంపొడి వేసి ఐదారు నిమిషాలు ఉడికించాలి. తర్వాత జీడిపప్పు కూడా వేసి రెండు నిమిషాలు ఉడికించి దించి వేడిగా లేదా చల్లగా వడ్డించాలి.



డ్రైఫ్రూట్ లడ్డు

కావాల్సిన పదార్థాలు : ఖర్జూరాల తురుము - కప్పు, బాదం పలుకులు - రెండు చెంచాలు, ఎండుద్రాక్ష (కిస్‌మిస్‌లు) - రెండు చెంచాలు, జీడిపప్పు - రెండు చెంచాలు, అంజీర్ (ఎండువి) - పది, డెసికేటెడ్ (తురిమి డ్రైగా చేసినది) కొబ్బరి - రెండు చెంచాలు, యాలకులు: రెండు

తయారుచేసే విధానం : బాదం వేయించి పెట్టుకోవాలి. అంజీర్ సన్నగా తరగాలి. మిక్సీ జార్‌లో యాలకులు వేసి పొడి చేయాలి. తర్వాత ఖర్జూరం, అంజీర్, జీడిపప్పు, బాదం, ఎండుకొబ్బరి అన్నీ వేసి కచ్చా పచ్చాగా మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని గిన్నెలో వేసి కావాల్సిన సైజులో ఉండలుగా చేసుకోవాలి. అంతే డ్రై ఫ్రూట్ లడ్డూలు రెడీ.

ఫైవ్ స్టార్ బర్ఫీ

కావాల్సిన పదార్థాలు : మైదా - రెండు కప్పులు, పాలు - రెండు కప్పులు, శెనగపిండి - రెండు కప్పులు, చెక్కెర - రెండు కప్పులు, కొబ్బరి తురుము - రెండు కప్పులు, నెయ్యి - కప్పు



తయారుచేసే విధానం : పాన్‌లో నెయ్యి వేసి, శెనగపిండి, మైదా వేసి సన్న మంట మీద వేయించాలి. మాడకుండా కలుపుకుంటూ మంచి వాసన వచ్చే వరకు వేయించాలి. ఇందులో ఉండలు కట్టకుండా పాలు పోసి కలపాలి. చెక్కెర, కొబ్బరి తురుము కూడా వేసి మధ్యస్తంగా ఉండే మంట మీద సుమారు అరగంటసేపు కలుపుతూ ఉడికించాలి. మిశ్రమం దగ్గరగా ఉడికి, అంచులనుంచి వేరవుతుండగా నెయ్యి రాసిన ప్లేటులో వేసి సమంగా సర్ది, ఆరాక ముక్కలుగా కోసి, డ్రైఫ్రూట్ ముక్కలు చల్లితే సరి.

నిప్పట్లు

కావాల్సిన పదార్థాలు : బియ్యప్పిండి - అరకప్పు, మైదా - కప్పు, వేయించిన శెనగపప్పు - కప్పు, పల్లీలు - పావు కప్పు, నువ్వులు - రెండు చెంచాలు, కారం - చెంచా, ఉప్పు - తగినంత, నూనె - వేయించడానికి సరిపడా



తయారుచేసే విధానం : పల్లీలు పచ్చివాసన పోయే వరకు సన్న మంట మీద వేయించాలి. తర్వాత శెనగపప్పును కూడా వేయించుకోవాలి. రెండింటినీ కచ్చాపచ్చాగా పొడి చేయాలి. బియ్యప్పిండి, మైదా, నువ్వులు, పల్లీలు, వేయించిన శెనగపప్పు, పల్లీల మిశ్రమం, ఉప్పు, కారం అన్నీ కలపాలి. తర్వాత రెండు చెంచాల కాగిన నూనె వేసి కలపాలి. ఈ మిశ్రమంలో కొద్దిగా నీళ్ల పోసి కలిపి చిన్న చిన్న ఉండలుగా చేసుకోవాలి. వీటిని ప్లాస్టిక్ కాగితం మీద చెక్కల మాదిరిగా కొంచెం మందంగా వత్తి, మీడియం మంట మీద కాగిన నూనెలో వేయించి తీయాలి.



'ఎంత కష్టపడ్డా లాభం లేదు. ఎంత సంపాదించినా వృథానే. సంపాదించినదంతా ఖర్చయిపోతుంది. ఒక్క రూపాయి కూడా మిగలట్లేదు. జీతం అకౌంట్‌లో పడగానే వారం రోజులు కూడా ఉండట్లేదు' చాలామంది నోటి నుండి ఇలాంటి మాటలే వింటుంటాం. మీరూ ఇలాగే తరచూ బాధపడుతుం టారా? అయితే మీ ఫైనాన్షియల్ ప్లానింగ్ సరిగ్గా లేనట్టే...

ప్రణాళికతో పొదుపు...

డబ్బు సంపాదించడమే కాదు... సంపాదించిన డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేయడం, పొదుపు చేయడం కూడా ఓ కళే. ఇక యువత అయితే క్రెడిట్ కార్డులు విచ్చల విడిగా వాడేస్తుంటారు. ఆన్‌లైన్ షాపింగ్‌ను వ్యసనంగా మార్చుకొని పర్సు ఖాళీ చేసుకుంటారు. ఇక పొదుపు చేయడానికి డబ్బులేం మిగులుతాయి. కానీ డబ్బు ఎంత ఆదా చేస్తే అంత మంచిది. భవిష్యత్‌లో ఇలాంటి విపత్కర పరిస్థి తులు వచ్చినా ఇప్పుడు ఆదా చేసిన డబ్బే ఆదు కుంటుంది అన్న విష యం మర్చిపోవద్దు. అందుకే డబ్బు ఆదా చేయడానికి కొన్ని టిప్స్ ఫాలో అవ్వండి.

ఖర్చుల విశ్లేషణ

మీరు డబ్బు పొదుపు చేయడానికి రెండు మార్గాలు. ఒకటి ఎక్కువ సంపాదించడం. రెండు తక్కువ ఖర్చు చేయడం. ఇప్పుడు సంపాదిస్తున్న దాని కన్నా ఇంకా ఎక్కువ సంపాదించడం అంత సులువైన విషయమేమీ కాదు. అందుకే ఖర్చులు తగ్గించుకునే మార్గాలు చూడాలి. దీని కోసం ముందు గత ఆరు నెలల్లో మీ ఖర్చులను విశ్లేషించాలి. క్రెడిట్, డెబిట్ కార్డులతో ఎక్కువగా ఖర్చులు చేసేవారికి ఈ టెక్నిక్ బాగా ఉపయోగపడుతుంది. ఆరు నెలల స్టేట్‌మెంట్స్ తీసి విశ్లేషించొచ్చు. వృథాగా ఏమేం ఖర్చులు చేశారో ఓ లిస్ట్ రాసుకోవాలి. ఇకపై మళ్లీ అలాంటి అనవసర ఖర్చులు చేయాల్సి వచ్చినప్పుడు మీ విశ్లేషణ ఉపయోగపడుతుంది. మనం చేసే ఖర్చు అవసరమా? లేదా? అని ఆలోచించుకోవచ్చు. అనవసరం అనిపిస్తే ఖర్చు చేయకపోవడం చాలా మంచిది. ఉదాహరణకు... మీరు ఓ రెండు కిలోమీటర్ల దూరం కోసం క్యాబ్ బుక్ చేసి ఉంటారు. ఇంకోసారి అదే పరిస్థితి వస్తే... ఆ రెండు కిలోమీటర్లు నడిచి డబ్బు ఆదా చేయొచ్చు. నడక ఆరోగ్యానికి మంచిదేగా. ఇలాంటి చిన్నచిన్న పొదుపు చిట్కాలే డబ్బును ఆదా చేస్తాయి. ప్రతీ రూపాయి ముఖ్యమే. మీరు వంద రూపాయలు ఖర్చు చేయకుండా పొదుపు చేశారంటే ఆ డబ్బు సంపాదనతో సమానం అని గుర్తుపెట్టుకోండి.

ఎవరికి వారే టాక్స్ ఫిక్స్ చేసుకోవాలి

మీ జీతంపై మీరే పర్సనల్ ట్యాక్స్ ఫిక్స్ చేయండి. డబ్బు పొదుపు చేయడానికి ఇది కూడా ఓ మార్గం. ఐదు లేదా పది శాతం ట్యాక్స్ ఫిక్స్ చేయండి. ఉదాహరణకు మీ జీతం ఇరవైఐదు వేలు అయితే అందులో పది శాతం అంటే రూ.2,500. ఆ డబ్బును రికరింగ్ డిపాజిట్ లేదా మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయండి. దాంతో మీకు కనీసం 6-8 శాతం రిటర్న్స్ ఖాయం. డబ్బును అకౌంట్లో భద్రపరిస్తే మీకేం రాదు. దాని కన్నా ఇన్వెస్ట్ చేయడమే మంచిది.

ఆటో డెబిట్ ఆప్షన్...

ఏదైనా లోన్ తీసుకున్నా, సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లో ఇన్వెస్ట్ చేసినా ఆటో డెబిట్ ఆప్షన్ ఉంటుంది. అందుకే మీరు చేసే ఇన్వెస్ట్‌మెంట్లలో ఈ ఆప్షన్ తప్పకుండా ఎంచుకోవాలి. ఇలా చేయడం వల్ల తర్వాత కట్టొచ్చు అనే ఆలోచన ఉండదు. ఆన్ టైమ్‌లో కట్ అవుతాయి. నెలవారీ బడ్జెట్‌కి ఒక లెక్క క్లియర్‌గా ఉంటుంది.

అదనపు ఆదాయం...

ఉద్యోగం చేస్తుంటే జీతం వస్తుంది. వ్యాపారం చేస్తే లాభం వస్తుంది. కానీ ఒకే ఆదాయంపై ఆధార పడటం మంచిది కాదు. ఎందుకంటే ఉద్యోగంలో ఇబ్బందులు రావొచ్చు. వ్యాపారంలో నష్టాలు రావొచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో మిమ్మల్ని ఆదుకునేది మీ అదనపు ఆదాయమే. అందుకే మీరు ఎంత మంచి ఉద్యోగంలో, వ్యాపారంలో స్థిరపడ్డా సరే రెండో ఆదాయాన్ని ప్లాన్ చేసుకోవాల్సిందే. తక్కువ ఆదాయం అయినా సరే రెండో ఇన్‌కమ్ ప్లాన్ చేయాలి. వారంలో కొన్ని గంటలు పనిచేస్తే ఎంతో కొంత అందించే చిన్నచిన్న ఉద్యోగాలు చాలానే ఉంటాయి.

సేవ్ విత్ షేర్...

అవును షేర్ చేయడం ద్వారా సేవ్ చేయొచ్చు. ఉదాహరణకు మీ దగ్గర అమెజాన్ ప్రైమ్ అకౌంట్ ఉంటుంది. మీ కజిన్ దగ్గర నెట్‌ఫ్లిక్స్ అకౌంట్ ఉంటుంది. సో... మీరు నెట్‌ఫ్లిక్స్ తీసుకోవాల్సిన అవసరం లేదు. మీ కజిన్‌కు అమెజాన్ ప్రైమ్ అవసరం లేదు. ఒకటి అకౌంట్ మరొకరు షేర్ చేసుకుంటే చాలు. ఇదే కాదు.. మీరు ఇంట్లో ఎప్పుడో వాడే వస్తువులను కొనాల్సిన అవసరం లేదు. మీ స్నేహితులో, బంధువుల దగ్గరో ఉంటే తెచ్చుకోవచ్చు. మీ దగ్గర ఉన్న వస్తువులు వారికి అవసరమైనప్పుడు ఇవ్వొచ్చు. ఇక ఏదైనా సందర్భం వస్తే మీ కొలీగ్స్ లేదా స్నేహితులకు పార్టీ ఇవ్వాలా? హోటల్‌కు వెళ్తే వేలకు వేలు ఖర్చవుతుంది. స్నేహితులకైతే మీ ఇంట్లోనే పార్టీ అరేంజ్ చేయండి. ఇల్లంతా సెలబ్రేషన్ వాతావరణం కనిపిస్తుంది. కొలీగ్స్‌కు అయితే ఇంట్లోనే వంట చేసుకొని ఆఫీస్‌కు తీసుకెళ్లండి. ఇక క్యాబ్ బుక్ చేయాలనుకుంటే షేరింగ్ ఫీచర్ వాడుకోవచ్చు.

ఇవే కాదు... మీకు డబ్బు ఆదా చేయాలని బలంగా ఉండాలే కాని చాలా మార్గాలు ఉంటాయి. ఖర్చులు తగ్గించుకొని పొదుపు చేయాలన్న ఆలోచన మీలో ఉంటే చాలు. ప్రతీ చోటా పొదుపు చేయొచ్చు.

భావ ప్రకటనా స్వేచ్ఛకు ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

వారే స్వీయ నిర్బంధాన్ని విధించుకున్నారు. ప్రశ్నించడమే మరిచారు. సహచరుడి అరెస్టును నిరసించాల్సింది పోయి పాత్రికేయులు సానుకూల వార్తలనే ప్రచురిస్తున్నారని, లంచం తీసుకోవడం ఇష్టంలేని జర్నలిస్టు మాత్రం జైలులోనే కాలం గడుపుతున్నారని జలాం సింగ్ భార్య సుమన్ కిరణ్ వాపోయారు. మధ్యప్రదేశ్‌లో కోవిడ్ సమయంలో అనేక పత్రికలు ప్రచురణను నిలిపివేయడంతో పాత్రికేయులు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు. తెలంగాణలో లాక్‌డౌన్ నిబంధనల ఉల్లంఘనపై వార్త రాసిన ఓ పాత్రికేయుడి ఇంటిని బుల్‌డోజర్‌తో దాడిచేశారు. ఛత్తీస్‌గఢ్‌లో ఇసుక అక్రమ తవ్వకం, అవినీతిపై వార్తలు రాసినందుకు పాత్రికేయులపై అనేక అభియోగాలు మోపారు. పరిశోధనాత్మక వార్తలు అందించిన పాత్రికేయులపై లెక్కలేనన్ని కేసులు పెట్టి విచారణ జరుపుతున్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నప్పటికీ ఇంటర్నెట్ సదుపాయాన్ని నిలిపేయడం సర్వసాధారణమై పోయింది. రాజస్థాన్‌లో నిరసనలు జరుగుతుండగా 72 సార్లు ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఆపేశారు. మిజోరంలోని సరిహద్దు ప్రాంతాల్లో సమాచార సేకరణపై ఆంక్షలు విధించారు. ఆర్‌టీఐ కార్యకర్తల భావ ప్రకటనా స్వేచ్ఛపైనా దాడి జరిగింది. కొందరు కార్యకర్తలపై హింసకు తెగబడి దాడులు చేశారు. ఓ భూ వివాదంలో జరిగిన అవకతవకలను బయటపెట్టిన 70 సంవత్సరాల ఆర్‌టీఐ కార్యకర్త నల్లా రామకృష్ణయ్యను తెలంగాణలో హత్య చేశారు. ఓ వైపు విద్వేషపూరిత ప్రసంగాలు, మతపరమైన ఉద్రిక్తతలు పెరుగుతుంటే మరోవైపు భావ ప్రకటనా స్వేచ్ఛపై ఆంక్షలు మితిమీరాయి. ఇది మీడియాకే పరిమితం కాలేదు. సామాజిక మాధ్యమాలు, బహిరంగ వేదికలపై తమ అభిప్రాయాలను విన్పించే కళాకారులు, విద్యావేత్తలు, కమెడియన్లు, రచయితలపై కూడా నిర్బంధాలు సాగుతున్నాయి.

మరింత సంక్షోభంలోకి నెట్టేస్తున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

సబ్సిడీ కుదింపుతో పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారే అవకాశం వుంది. ఎరువుల సబ్సిడీ కుదింపుపై అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఎరువులు ముఖ్యంగా ఫాస్పేట్, పొటాష్ సబ్సిడీలు దారుణంగా తగ్గించారనీ, దీనివల్ల రైతుల పరిస్థితి మరింత దిగజారుతుందని పేర్కొంది. అంతర్జాతీయంగా ఈ కీలకమైన ఎరువుల ధరలు పెరిగిన సమయంలో ఈ చర్య తీసుకున్నారని విమర్శించింది.

మారకం రేటు యొక్క తరుగుదలను పరిగణనలోకి తీసుకుని లెక్కించేటపుడు, 2020 జూన్‌లోని సబ్సిడీ రేటుతో పోల్చుకుంటే ఈ ఏడాది అక్టోబరులో ఫాస్పేట్లపై సబ్సిడీ కేవలం 9శాతమే అధికంగా వుందని డేటా వెల్లడిస్తోంది. కానీ 2002 జూన్‌తో పోలిస్తే రాక్ ఫాస్పేట్ అంతర్జాతీయ ధరలు మాత్రం దాదాపు 4.6 రెట్లు పెరిగాయి. పొటాష్ పరిస్థితి మరీ దారుణంగా వుంది. సబ్సిడీని సంక్షోభానికి ముందు స్థాయిలో కేవలం 23శాతానికి కుదించారు. లేదా మారకపు రేటు తరుగుదలను పరిగణిస్తే దాదాపు 80శాతంగా వుంది. 2020 జూన్‌తో పోలిస్తే పొటాషియం క్లోరైడ్ అంతర్జాతీయ ధరలు 1.75రెట్లు ఎక్కువగా వున్న తరుణంలో ఈ పరిస్థితి నెలకొందని ఏఐకేఎస్ విమర్శించింది. సబ్సిడీని ఇంత దారుణంగా కుదించడం వల్ల భారత్‌లో ఎరువుల ధరలు తీవ్రంగా పెరగడానికి దారి తీసే అవకాశం వుందని హెచ్చరించింది. ఎరువుల సంక్షోభాన్ని పరిష్కరించడంలో భారత ప్రభుత్వం తాత్కాలిక రీతిలో, జాప్యందారీ విధానాలతో, ప్రమాదకరమైన పద్ధతుల్లో వ్యవహరించడం పట్ల ఎఐకెఎస్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇప్పటికే అనేక రకాల సవాళ్ళను ఎదుర్కొంటున్న భారత రైతాంగం భవిష్యత్తు తాజా నిర్ణయంతో మరింత అయోమయంగా మారుతోందని పేర్కొంది. తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఏఐకేఎస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రైతుల ఆందోళనలను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరింది. దేశ ఆహార భద్రతను పరిరక్షించేందుకు, రైతుల జీవనోపాధులను నిలకడగా కొనసాగించేందుకు అవసరమైన మద్దతు, సబ్సిడీలను అందించాలని కోరింది.

ఈ అడవికి కాపలా ఎర్రజెండా

(మొదటిపేజీ తరువాయి)



అడ్డుకుంటూ 'ఎవడివిరా నువ్వు... అడవికి కాపలా కాసింది ఎర్ర జెండా' అంటూ పోడు భూములకు పట్టాలు ఇప్పించిన చరిత్ర కమ్యూనిస్టులదని తెలిపారు. మతతత్వ బీజేపీని ఓడించేందుకు బీఆర్‌ఎస్ పార్టీకి మునుగోడు ఎన్నికల్లో మద్దతు ఇచ్చామన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్ర జెండాలు తన పక్కనే ఉండాలని, బీజేపీని దేశ వ్యాప్తంగా ఓడించేందుకే బీఆర్‌ఎస్ పార్టీ పెడుతున్నానని చెప్పి నాలుక తిప్పాడన్నారు. ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీతో సీట్ల సర్దుబాటులో భాగంగా 40 ఏండ్ల పాటు తాము ప్రాతినిధ్యం వహించిన భద్రాచలం అసెంబ్లీ స్థానాన్ని కోరామన్నారు. దీనికి కాంగ్రెస్ పార్టీలోని ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి అహంకార పూరితంగా ఎమ్మెల్సీ పదవితో పాటు సోనియమ్మ, ఖర్గేతో మాట్లాడి మంత్రి పదవి ఇస్తామని తెలపడంతో సీపీఐ(ఎం) ఒంటరి పోరుకు సిద్ధం అయిందన్నారు. భద్రాచలం మర్చిపోండి అన్న కాంగ్రెస్సోళ్లకు భద్రాచలంలో ఓటమి తప్పదన్నారు. తాను ఎంపీగా పని చేసిన సమయంలో అన్ని పార్టీలు కలిసి సీపీఐ(ఎం) నేత జ్యోతిబసుకు ప్రధానమంత్రి పదవిని ఇస్తామని అంటే తిరస్కరించడం జరిగిందని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) నిత్యం ప్రజల్లో ఉండేందుకు, ప్రజావాణిని చట్ట సభల్లో వినిపించేందుకు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేస్తుందని అన్నారు. భద్రాచలం అసెంబ్లీ స్థానంలో పోటీలో ఉన్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన అభ్యర్థులకు ఘాటైన, దీటైన అభ్యర్థి కారం పుల్లయ్య మాత్రమేనని, ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభలో మాజీ ఎంపీ మిడియం బాబురావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూడి కృష్ణారెడ్డి, ఏజే రమేష్, డీసీసీబీ మాజీ చైర్మెన్ యలమంచి రవికుమార్, నాయకులు గడ్డం స్వామి, జి శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మాయలో పడొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఓటేయాలని సూచించారు. పీసీసీ అధ్యక్షులు టికెట్లు అమ్ముకున్నారని కాంగ్రెస్ పార్టీ నేతలే లొల్లి పెడుతున్నారని, అలాంటి వారికి రాష్ట్రాన్ని అప్పగిస్తే రేపటి పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలన్నారు.

ఒక్కో విద్యార్థిపై రూ.1.25 లక్షల ఖర్చు

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని కేసీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 1019 గురుకులాలు ఏర్పాటు చేసి, ఒక్కో విద్యార్థిపై ఏడాదికి రూ.1.25లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. మైనార్టీల అభివృద్ధికి కూడా అధిక మొత్తంలో నిధులు వెచ్చిస్తున్నామని తెలిపారు. గడిచిన పదేండ్లలో రూ.12వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్రంలో 93లక్షల తెల్ల రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యంతో పాటు త్వరలో బీమా సదుపాయం కల్పించనున్నట్టు తెలిపారు. గతంలో వానాకాలం వచ్చిందంటే మంచం పట్టిన మన్యం అని పత్రికల్లో వచ్చేదని, ఇప్పుడు ఆసిఫాబాద్‌లో మెడికల్ కాలేజీ, వంద పడకలతో ఆస్పత్రి వచ్చాయని తెలిపారు. జల్, జంగల్, జమీన్ నినాదంతో పోరాడిన కుమురం భీం జిల్లాకు పెట్టుకున్నామని తెలిపారు. చెన్నూరులో చెల్లని రూపాయి, బెల్లంపల్లిలో చెల్లుతుందా అని కాంగ్రెస్ అభ్యర్థిపై వ్యంగాస్త్రాలు సంధించారు.

మొరాయించిన హెలికాప్టర్.. బస్సులో ఆసిఫాబాద్‌కు..

కాగజ్‌నగర్ సభ అనంతరం సీఎం కేసీఆర్ ఆసిఫాబాద్‌కు బయలుదేరేందుకు హెలికాప్టర్ మొరాయించింది. సీఎం కూర్చున్న తర్వాత హెలిక్యాప్టర్ మొరాయించడంతో దిగి రోడ్డు మార్గంలో బస్సులో ఆసిఫాబాద్‌కు బయల్దేరి వెళ్లారు. సాంకేతికలోపాన్ని సవరించిన అనంతరం హెలికాప్టర్ ఆసిఫాబాద్‌కు బయల్దేరింది. బహిరంగ సభల్లో ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు, దుర్గం చిన్నయ్య, ఆసిఫాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఆదిలాబాద్ జడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్, మాజీ ఎంపీ గొడం నగేష్ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని దోచుకున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఆదిలాబాద్ జిల్లాలోని తుమ్మిడిహేటీ వద్ద ప్రాణహితపై ప్రాజెక్టు నిర్మించి ఈ జిల్లాలో 1.60లక్షల ఎకరాలకు సాగునీరందించాలని ఉమ్మడి రాష్ట్ర సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భావించారని గుర్తుచేశారు. కానీ సీఎం కేసీఆర్ ప్రాజెక్టు ఇక్కడ కాదని.. కాళేశ్వరంకు తరలించారని తెలిపారు. ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ ఏం చేసిందని మంత్రి హరీశ్‌రావు అంటున్నారని ఆయన్ను ఎమ్మెల్యే కాకముందే మంత్రిని చేసిన విషయం గుర్తించుకోవాలని హితవు పలికారు. తెలంగాణలోని నిధులు, నీళ్ల, నియామకాలు ఈ ప్రాంతానికే దక్కాలని సోనియాగాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్లు అమ్ముకుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కోట్ల రూపాయలు ఉన్నోళ్లకే బీఆర్‌ఎస్ టికెట్లు ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్‌లో ఆశావహులు ఎక్కువగా ఉండటంతో అందరికీ అవకాశం ఇవ్వలేం కదా అని తెలిపారు.

కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారు..!

ధరణి తీసేస్తే రైతుబంధు రాదని.. ఉచిత కరెంటు మూడు గంటలే ఇస్తామని తాను అన్నట్టు కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. 2018లో రైతుబంధు అమలైతే 2020లో ధరణి పోర్టల్ వచ్చిందని, మధ్యలో రెండేండ్ల పాటు రైతుబంధు ఆగిందా అని ప్రశ్నించారు. ప్రస్తుతం 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామని సీఎం చెబుతున్నారని, సబ్‌స్టేషన్లకు వెళ్లి లాగ్‌బుక్‌లు పరిశీలిద్దామని.. 24గంటలు ఇస్తున్నట్టయితే నాతో పాటు అభ్యర్థి కూడా నామినేషన్లు వేయబోమని సవాల్ విసిరారు. ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని..

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి కంటే మెరుగైన పోర్టల్ తీసుకొస్తామని, రైతుభరోసా కింద ఎకరానికి రూ.15వేల చొప్పున రైతులు, కౌలు రైతులకు అందజేస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ రూపొందించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, హస్తం పార్టీని ఆదరించాలని కోరారు. ఆదిలాబాద్, ఉట్నూర్ అభ్యర్థులు కంది శ్రీనివాస్‌రెడ్డి, వెడ్మ బొజ్జుపటేల్‌లను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్, కర్నాటక ఎమ్మెల్సీ ప్రకాష్‌రాథోడ్, నాయకులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, గిమ్మ సంతోష్, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆందోళనకరం

(మొదటిపేజీ తరువాయి)

చర్యలకు పాల్పడ్డ వ్యక్తిని చట్టం నుంచి తప్పించుకోవడానికి అనుమతించకూడదు. అతడికి తగిన శిక్ష పడకపోయినా, తక్కువ శిక్షతో తప్పించుకున్నా.. బాధితురాలికి తీవ్ర అవమానం జరిగినట్టే' అని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. లైంగిక వేధింపులు అనేవి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమాజాలను పీడిస్తున్న ఒక విస్తృతమైన, లోతుగా పాతుకుపోయిన సమస్య. భారతదేశంలో, ఇది తీవ్రమైన ఆందోళన కలిగించే అంశం' అని ధర్మాసనం పేర్కొంది. అసోంలోని రంగియాలో సర్వీస్ సెలక్షన్ బోర్డు (ఎస్ఎస్‌బీ) సంస్థలో ఏరియా ఆర్గనైజర్‌గా పనిచేసిన దిలీప్ పాల్ అనే అధికారి తనపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఓ మహిళా ఉద్యోగి ఆరోపించింది. దీనిపై ఉన్నతస్థాయిలో విచారణ జరిగింది. నిందితుడికి నెలనెలా వచ్చే పెన్షన్‌లో 50శాతం కోత విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్ చేస్తూ దిలీప్.. గువహతి హైకోర్టును ఆశ్రయించాడు. పెన్షన్‌లో కోత పెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కొట్టేస్తూ హైకోర్టు 2019లో తీర్పునిచ్చింది. దీనిపై సుప్రీంకోర్టులో కేంద్రం అపీలు చేసింది.

కేరళ మరో పిటిషన్

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొంటూ.. జీవేష్ పిటిషన్‌ను హైకోర్టు 2022 నవంబర్‌లో కోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలపై కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్లు వీలైనంత త్వరగా బిల్లులపై నిర్ణయం తీసుకోవాలంటూ ప్రత్యేక అనుమతి పిటిషన్‌లో రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అసెంబ్లీ ఆమోదించిన ఎనిమిది ముఖ్యమైన బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో ఉంచారు. గవర్నర్ పరిశీలనకు పంపిన వాటిలో మూడు బిల్లులు ఇప్పటికే రెండేండ్లు పూర్తయ్యాయి. మరో మూడు బిల్లులపై ఏడాదికి పైగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

తెలంగాణ గవర్నర్‌పై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు, ఆర్టికల్ 200లోని ప్రస్తావించింది. 'సాధ్యమైనంత త్వరగా' అనేది రాజ్యాంగపరంగా చాలా ముఖ్యమైనదనీ, రాజ్యాంగబద్ధంగా ఉన్నవారు ఆ విషయాన్ని మరచిపోకూడదని సుప్రీంకోర్టు పేర్కొన్న విషయం తెలిసిందే. బిల్లులపై నిర్ణయం తీసుకోవడంలో గవర్నర్ ఉద్దేశ్యపూర్వకంగా జాప్యం చేయడం వల్ల శాసనసభకు, ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. రాజ్యాంగంలోని నిబంధనలను ఉల్లంఘించి, రాజ్యాంగాన్ని ఉల్లంఘించే విధంగా వ్యవహరించే గవర్నర్లకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 361 రక్షణకు అర్హత లేదని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. కాగా, కేరళ తరపున మాజీ అటార్నీ జనరల్, రాజ్యాంగ నిపుణుడు కేకే వేణుగోపాల్ సహా సీనియర్ న్యాయవాదులు హాజరుకానున్నారు.


కొడంగల్ దంగల్..!

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం. రేవంత్‌రెడ్డి ఓడించడమే టార్గెట్‌గా స్వయంగా నియోజకవర్గ రాజకీయ సమీకరణలపై సీఎం కేసీఆర్ ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. క్షేత్ర స్థాయిలో ఉన్న రిపోర్టును వారం వారం తెప్పించుకుంటూ ప్రజానాడీకి అనుగుణంగా లోకల్ ఎజెండాను ప్రజల ముందుకు తీసుకుపోయేందుకు బీఆర్‌ఎస్ వ్యూహం పన్నుతున్నట్టు సమాచారం. సీఎం అభ్యర్థిగా సైతం రేవంత్ పేరు వినిపిస్తుండటంతో ఈ ఎన్నికలు రేవంత్‌కు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

రేవంత్‌కు అండగా గురునాథ్..

బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గురునాథ్‌రెడ్డి హస్తం గూటికి చేరడంతో కొడంగల్‌లో కాంగ్రెస్‌కు తిరుగులేదని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. గురునాథ్ అండ ఉన్న అభ్యర్థి ఓటమి చెందిన చరిత్ర లేదని గత ఫలితాలు చెబుతున్నాయి. గత ఎన్నికల్లో గురునాథ్‌రెడ్డి బీఆర్‌ఎస్ అభ్యర్థి కోసం పనిచేయడంతో పట్నం నరేందర్‌రెడ్డి విజయం సాధించారు. ప్రస్తుతం పోటీలో ఉన్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్ శ్రేణులు ఇద్దరూ నాన్ లోకల్. గురునాథ్ రెడ్డి మాత్రం స్థానికుడు. ఈ ప్రాంతంలో గురునాథ్ రెడ్డి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కొడంగల్ నియోజకవర్గంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. ఇక్కడ అభ్యర్థుల గెలుపోటముల్లో గురునాథ్‌రెడ్డి కీలకం కానున్నారు. దాంతో విజయంపై కాంగ్రెస్ ధీమాగా ఉంది. అయితే స్థానిక ప్రజలు ఎటువైపు ఉంటారో తెలియాలి అంటే వేచి చూడాల్సిందే.



మెతుకు సీమలో ఉద్దండులు

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉద్దండులు ఈ ఎన్నికల పోరులో తలబడుతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ఉప ముఖ్యమంత్రి, కీలకమైన మంత్రి పదవుల్లో కొనసాగే అరడజన్‌కు పైగా ముఖ్య నేతలు పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), బీజేపీ ఎన్నికల యుద్ధ రంగంలో దూకాయి. ప్రజల ఆశీర్వాదం కోసం అందరూ నువ్వా నేనా అన్నట్టుగా పోరాడుతున్నారు. వీరిలో ఓటమెరగని నేతలున్నారు. ప్రధానంగా మూడు పార్టీల నుంచి ముఖ్య నేతలు పోటీ చేస్తుండటంతో ఉమ్మడి మెదక్ జిల్లా ఎన్నికల వార్ వన్‌సైడ్ అవుతుందా..? నువ్వా నేనా అన్నట్టు సాగుతుందా..? అన్న ఆసక్తి నెలకొంది.

గజ్వేల్ నుంచి సీఎం కేసీఆర్, ఈటల..

సిద్దిపేట నుంచి హరీశ్‌రావు
అందోల్‌లో దామోదర..
హుస్నాబాద్ నుంచి పొన్నం
సంగారెడ్డిలో జగ్గారెడ్డి

పటాన్‌చెరులో సీపీఐ(ఎం) అభ్యర్థిగా కార్మికనేత మల్లికార్జున్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ అధినేత, సీఎం కె.చంద్రశేఖర్‌రావు గజ్వేల్ నుంచి మూడోసారి పోటీ చేస్తుండగా.. సీనియర్ కీలక మంత్రి తన్నీరు హరీశ్‌రావు సిద్దిపేట నుంచి ఏడోసారి తలపడుతున్నారు. కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంతోపాటు కామారెడ్డి నుంచి కూడా పోటీ చేయనున్నారు. 2014లో గజ్వేల్ నుంచి పోటీ చేసి గెలిచిన ఆయన మూడోసారి బరిలో దిగారు. నియోజకవర్గంలో ఆయన నేరుగా ఎన్నికల ప్రచారం చేయకపోయినా ముఖ్య నాయకులే కేసీఆర్ గెలుపు బాధ్యతను భుజాన వేసుకున్నారు. గజ్వేల్‌లో కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని బీఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తుండగా.. ఆయన్ను ఓడించి తీరుతామంటూ బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు సవాల్ విసురుతున్నారు. తన్నీరు హరీశ్‌రావుకు సిద్దిపేటలో ధీటైన అభ్యర్థి లేకపోవడంతో లక్షకు పైగా మెజార్టీ వచ్చే అవకాశముందని బీఆర్ఎస్ వాళ్లంటున్నారు. తాను గెలవడమే కాదు ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని స్థానాల్ని గెలిపించడం బాధ్యతగా భావిస్తున్న హరీశ్‌రావు ఏ మేరకు సక్సెస్ అవుతారో అన్న చర్చ నడుస్తోంది. మెదక్ నుంచి పద్మాదేవేందర్‌రెడ్డి, నారాయణఖేడ్ నుంచి మహారెడ్డి భూపాల్‌రెడ్డి, పటాన్‌చెరు నుంచి గూడెం మహిపాల్‌రెడ్డి హ్యాట్రిక్ విజయాల కోసం ప్రయత్నిస్తున్నారు. నర్సాపూర్‌లో మాజీ మంత్రి సునీతాలక్ష్మారెడ్డి ఈసారి బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్నారు.

పటాన్‌చెరులో సీపీఐ(ఎం)

పారిశ్రామికవాడ పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) పోటీ చేస్తోంది. రాష్ట్రంలో 19 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తున్న ఆ పార్టీ పటాన్‌చెరు నుంచి కార్మికోద్యమ నాయకులు జొన్నలగడ్డ మల్లికార్జున్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. బీఫామ్ అందుకున్న ఆయన ఎన్నికల ప్రచారంలోకి దిగారు. సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తూ ప్రచార రంగాన్ని సిద్ధం చేశారు. పారిశ్రామిక వాడగా ఉన్న బొల్లారం, పాశమైలారం, పటాన్‌చెరు, రామచంద్రాపురం ప్రాంతాల్లో ఉద్యోగ, కార్మికవర్గ పోరాటాలు నడిపిన సీపీఐ(ఎం) ఎన్నికల పోరాటంలోనూ ఫలితం సాధించేందుకు ముందుకు సాగుతోంది.

కాంగ్రెస్‌లో దామోదర.. జగ్గారెడ్డి.. పొన్నం..

కాంగ్రెస్ నుంచి కూడా పెద్ద నాయకులు ఎన్నికల బరిలో ఉన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏఐసీసీ సభ్యులు దామోదర రాజనర్సింహ అందోల్ నుంచి పోటీ చేస్తున్నారు. మూడుసార్లు గెలిచిన ఆయన వైఎస్సార్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా పనిచేశారు. గత రెండు ఎన్నికల్లో ఓటమి పాలైన ఆయన ఈసారి గెలిచి తీరాలన్నట్టు పనిచేస్తున్నారు. సంచలన ప్రకటనలకు కేంద్ర బిందువైన సంగారెడ్డి ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి తన నియోజకవర్గంలో వార్ వన్ సైడే అంటున్నారు.

సీఎంతో తలపడుతున్న ఈటల

సీఎం కేసీఆర్‌ను ఓడించి తీరుతానన్న పంతంతో ఉన్న బీజేపీ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గజ్వేల్‌లో తలపడుతున్నారు. కేసీఆర్‌ను ఓడించేందుకే హుజూరాబాద్‌తోపాటు గజ్వేల్‌లో పోటీ చేస్తున్నట్టు చెబుతున్నారు. బీజేపీలో కీలక నేతగా ఉన్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు రెండోసారి గెలుపు కోసం పోటీ చేస్తున్నారు. అందోల్ నుంచి మాజీ మంత్రి బాబుమోహన్ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

హుస్నాబాద్ నుంచి మాజీ ఎంపీ, బీసీ నేత పొన్నం ప్రభాకర్ పోటీ చేస్తున్నారు. మాజీ ఎంపీ సురేష్ షెట్కర్ నారాయణఖేడ్ నుంచి, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ జహీరాబాద్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి కొడుకు మైనంపల్లి రోహిత్ మెదక్ నుంచి పోటీ చేస్తున్నారు.



మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డి



సత్తుపల్లిలో సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి

భారీగా నామినేషన్లు

- ముఖ్య నేతలు, కూనంనేని, సీపీఐ(ఎం) అభ్యర్థుల నామినేషన్ల దాఖలు

నవతెలంగాణ- విలేకరులు

నామినేషన్ల ప్రక్రియలో భాగంగా బుధవారం భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్లు వేశారు. మంత్రి మల్లారెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క, సీపీఐ(ఎం) అభ్యర్థులు కారం పుల్లయ్య, మాచర్ల భారతి తదితరులు నామినేషన్లు వేశారు.

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం బీఎస్ఆర్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి, మధిరలో కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్క తరపున పార్టీ సీనియర్ నాయకులు నాగభూషణం నామినేషన్ దాఖలు చేశారు. సత్తుపల్లిలో సీపీఐ(ఎం) నుంచి మాచర్ల భారతి, కాంగ్రెస్ నుంచి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నామినేషన్లు వేశారు. కొత్తగూడెం నుంచి ఎర్రా కామేశ్వర్(బీఎస్‌పీ), కూనంనేని సాంబశివరావు (సీపీఐ), భద్రాచలం నియోజకవర్గం కుంజా ధర్మారావు (బీజేపీ), కారం పుల్లయ్య సీపీఐ(ఎం) నామినేషన్లు దాఖలు చేశారు. అశారావుపేటలో కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణ నామినేషన్ వేశారు.

భూపాలపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు, బీజేపీ అభ్యర్థి కీర్తిరెడ్డి, వరంగల్ తూర్పులో బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్, వర్ధన్నపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు, బీజేపీ తరపున కొండేటి శ్రీధర్ నామినేషన్ వేశారు. ములుగులో కాంగ్రెస్ అభ్యర్థి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ తరపున శంకర్‌నాయక్, కాంగ్రెస్ తరపున భూక్య మురళినాయక్, నర్సంపేటలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, డోర్నకల్‌లో బీఆర్ఎస్ నుంచి రెడ్యానాయక్ నామినేషన్లు దాఖలయ్యాయి.

సూర్యాపేట జిల్లా కోదాడలో బీఆర్ఎస్ నుంచి బొల్లం మల్లయ్య యాదవ్ రెండు సెట్లు, సూర్యాపేటలో బీఎస్పీ నుంచి వట్టే జానయ్య నామినేషన్ వేశారు. భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, బీజేపీ నుంచి గూడూరు నారాయణరెడ్డి, ఆలేరులో బీర్ల ఐలయ్య (కాంగ్రెస్), గొంగిడి సునీత (బీఆర్ఎస్) నామినేషన్ వేశారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ నుంచి శేరిలింగంపల్లి అభ్యర్థి అరికెపూడి గాంధీ, పరిగి అభ్యర్థి మహేశ్‌రెడ్డి, వికారాబాద్ అభ్యర్థి ఆనంద్, తాండూర్ నుంచి రోహిత్‌రెడ్డి నామినేషన్ వేశారు. కాంగ్రెస్ నుంచి మహే శ్వరం అభ్యర్థి కేఎల్ఆర్, పరిగి రామ్మోహన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, రాజేంద్రనగర్ నుంచి కస్తూరి నరేందర్, షాద్‌నగర్ నుంచి వీర్లపల్లి శంకర్ నామినేషన్ వేశారు. చేవెళ్ల నుంచి కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థిగా నియోజకవర్గ సీనియర్ నాయకులు సన్నపు వసంతం నామినేషన్ వేశారు.

బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి మల్లారెడ్డి కీసర ఆర్డీఓ కార్యాల యంలో నామినేషన్ దాఖలు చేశారు. డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావుగౌడ్, కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్ నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ రెండు సెట్ల నామినేషన్లను వేశారు. బీజేపీ నుంచి సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి మర్రి శశిధర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.

కామారెడ్డి నియోజకవర్గం నుంచి రేవంత్‌రెడ్డి నామినేషన్‌ను మాజీ మంత్రి షబ్బీర్‌అలీ దాఖలు చేశారు. నిజామాబాద్ జిల్లా బాన్సువాడలో స్పీకర్ పోచారం నామినేషన్ వేశారు.



ఒక్క క్షణం నిర్లక్ష్యం చేయడం వల్ల కోల్పోయిన అవకాశం.. మరో క్షణం నుంచే నీ జీవిత నాశనానికి పునాది అవుతుంది. కాబట్టి ఆలోచించి ఓటు వెయ్యి! మంచి నాయకుడ్ని ఎన్నుకో!!

పంచ్ తంత్రం!



రాజకీయ పార్టీ(నేత)లు ఎన్నికల్లో వేస్తున్న
ఎత్తులు, జిత్తులన్నీ అధికారం చేపట్టడానికో..
ఉన్న అధికారం నిలుపుకోవడానికో..
ఎన్నికలు దగ్గర పడుతాంటే?
వగల మారి ప్రేమ వెలకబోత్తాండ్లు..
అవినీతి మీది అంటే? కాదు మీదని రాజకీయ
బురద చల్లుకుంటాండ్లు..
ఆల్ ఫ్రీ హామీలు గుప్పిస్తాండ్లు..
అందరూ వంతుల వారీగా దోచుకునేటోళ్లే..
అభివృద్ధి జరిగింది నాయకుల వరకే?
ప్రజల బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే!
ఎన్నికలు రాంగనే ఓట్లు దండుకునే ఫక్తు
దగాకోరు మాటలే..
ఇక్కడే.. జనమంతా సీరియస్‌గా ఆలోచించి..
ప్రజాస్వామ్యబద్ధంగా
వజ్రాయుధం లాంటి వేటు వేయాలి ..

\- మేదాజీ

ఆదర్శ కమ్యూనిస్టు దంపతులు

భూస్వాములు, జమీందార్లకు వ్యతిరేకంగా పోరాడిన యోధులు.. కేవల్ కిషన్, ఆనందదేవి

పాటలు, పేర్ల రూపంలో కిషన్ చరిత్ర సజీవం
రామాయంపేట ఎమ్మెల్యేగా గెలిచిన కేవల్ ఆనందదేవి
పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం రాజీనామా

అజేయులు..



చందంపేట - పోలంపల్లి చౌరస్తావద్ద కేవల్ కిషన్, ఆనందబాయి గుడి (ఇన్‌సెట్లో) కేవల్ కిషన్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఊరూరా తలిచే పేరు... కొలిచే పేరు కేవల్ కిషన్. జనం ఏటేటా జాతర జరుపుకుని స్మరించుకునే గొప్ప స్ఫూర్తి ప్రదాత. పోరాట యోధుడు కేవల్ కిషన్ పేరు చిరస్మరణీయంగా ఉండాలని తలంచే జనం.. పిల్లలకు ఆయన పేరు పెట్టుకున్నారు. ప్రజల కోసం ప్రాణాలిచ్చిన త్యాగమూర్తి. ఆయన పోరాట వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న సతీమణి కేవల్ ఆనందదేవి సైతం ప్రజలే దైవంగా నమ్మారు. కేవల్ కిషన్ అందించిన పోరుబాటను ఆమె కొనసాగించారు. ఆమె రామాయంపేట నియోజకవర్గం నుంచి సీపీఐ నుంచి ఎమ్మెల్యేగా సేవలందించారు. అందుకే కేవల్ కిషన్, కేవల్ ఆనంద దేవి ఆదర్శ కమ్యూనిస్టు దంపతులయ్యారు.

మెదక్ జిల్లా రామాయంపేట పాత నియోజకవర్గం పరిధిలోని చిన్నశంకరంపేట మండలం తుర్కల మందాపూర్ గ్రామానికి చెందిన నారాయణ, మున్నాబాయి దంపతులకు 1922 మే 10న కేవల్ కిషన్ జన్మించారు. మెదక్‌లో విద్యాభ్యాసం చేశారు. హైదరాబాద్‌లో బీఏ చదివారు. తోటి విద్యార్థుల్లో చురుకైన వాడిగా ఉన్న కేవల్ కిషన్ డిగ్రీలో టాపర్‌గా నిలిచారు. ఆ రోజుల్లో మెదక్ జిల్లా భూస్వాములు, జమీందార్ల ఆగడాలకు అడ్డూ అదుపులేకుండేది. వీరి ఆగడాలతో మెదక్ ప్రాంత ప్రజలు విసిగిపోయారు. నిరంకుశ నిజాం ప్రభువు, స్థానిక భూస్వామ్య, జమీందార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ప్రజల్ని ఐక్యం చేసి పోరాటాలకు సన్నద్ధం చేస్తున్న తరుణంలో నాయ కులతో కేవల్ కిషన్‌కు పరిచయాలేర్ప డ్డాయి. తన మార్గాన్ని ప్రజా ఉద్యమాల వైపు మళ్లించారు. నిజాంకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రజల్ని సమీకరించి పోరాడారు.

స్వాతంత్ర్యం వచ్చాక కూడా ఆయన పోరాట పంథాను మార్చుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతూనే.. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించారు. ప్రజానాయకునిగా గుర్తింపు పొందారు. దున్నే వాడికే భూమి దక్కాలనే నినాదంతో పేదలకు భూములు పంచిపెట్టారు. కార్మికుల కోసం కూడా పోరాడారు.

కిషన్ పోరాట వారసత్వాన్ని నిలిపిన ఆనందదేవి

కేవల్ కిషన్ పోరాట వారసత్వాన్ని ఆయన భార్య కేవల్ ఆనందదేవి కొనసాగించారు. ప్రజల కోసం కమ్యూనిస్టు ఉద్యమంలో ముఖ్యమైన నాయకురాలిగా పనిచేసిన ఆమె రామాయంపేట నియోజకవర్గానికి 1962లో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ తరపున పోటీ చేసి సమీప కాంగ్రెస్ అభ్యర్థి ఎస్‌కే రెడ్డిపై విజయం సాధించారు. ఎమ్మెల్యేగా ఉన్న ఆనందదేవి విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం సాగిన పోరాటంలో పాల్గొన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం ఆమె ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు.

ప్రజల కోసం పోరాడుతూనే ప్రాణాలిచ్చారు

నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన కేవల్ కిషన్ ఊరూరా తిరుగుతూ కమ్యూనిస్టు పార్టీని నిర్మించారు. ఆ క్రమంలోనే పాలకులకు కొరకరాని కొయ్యగా మారారు. ప్రజల్ని చైతన్యపరుస్తూ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడటం ఓర్వలేని శక్తులు ఆయన్ను భౌతికంగా లేకుండా చేయాలనే కుట్రలు చేశారు. 1960 డిసెంబర్ 26న మాసాయిపేటలో కార్యకర్తల సమావేశం అనంతరం తన సహచరుడైన లక్ష్మయ్యతో కలిసి సైకిల్‌మోటర్‌పై మెదక్ వస్తుండగా లారీతో ఢీకొట్టి కిషన్‌ను అడ్డు తొలగించుకున్నారని ఆయనను ఇష్టపడే జనం చెబుతుంటారు. ఈ ప్రాంత ప్రజలు ఆయన్ను ఓ దేవునిలా భావిస్తారు.

ప్రతి ఏటా జాతర

కేవల్ కిషన్ తుది శ్వాస విడిచిన మెదక్-చేగుంట ప్రధాన రహదారి పొలంపల్లి చౌరస్తాలో ప్రజలు సమాధి కట్టారు. ఆయన పేరిట ప్రతి ఏటా డిసెంబర్ 26న జాతర నిర్వహిస్తున్నారు. ఆ ప్రాంత ప్రజలు భారీగా హాజరై నివాళులర్పించి తమ ఇష్టమైన నాయకుడిని స్మరించుకుంటారు. నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాములు, పెత్తందార్ల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన కేవల్ కిషన్ చరిత్రను ప్రజలు పాటల రూపంలో పాడుకుంటారు. అప్పట్లో ఊరూరా తమ పిల్లలకు కిషన్, కిషనమ్మ అంటూ పేర్లు పెట్టుకునేవారు.



కొత్తగూడెంలో కూనంనేని నామినేషన్

రాక్షస పాలనను అంతం చేద్దాం

సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి నారాయణ

నవతెలంగాణ-కొత్తగూడెం

రాక్షస పాలనను అంతం చేద్దామని సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. కొత్తగూడెంలో ప్రజాపాలన కోసం కంకి కొడవలి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం నామినేషన్ వేసిన సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డులో జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితి లేదని, అధికార యంత్రాంగం చట్టబద్ధంగా పనిచేసే పరిస్థితి లేదని, ఇందుకు కారణం వనమా కుటుంబమే అని విమర్శించారు. ఇక్కడ వనమా కుటుంబం, అక్కడ కల్వకుంట్ల కుటుంబం ప్రజలను దోచుకుతింటు న్నాయని ఆరోపించారు. తెలంగాణ సాధన కోసం సీపీఐ బహుముఖ పోరాటాలు నిర్వహించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు బాగం హేమంతరావు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)కు కృతజ్ఞతలు

దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి

నవతెలంగాణ బ్యూరో: దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పనపై సానుకూలంగా స్పందించి మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినందుకు సీపీఐ(ఎం)కు దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి కృతజ్ఞతలు తెలిపింది. ఈ మేరకు బుధవారం సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాగళ్ల పోచయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. మిగిలిన రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోల్లో స్పష్టమైన హామీ ఇవ్వాలని, దళితుల హక్కులను కాపాడాలని పేర్కొన్నారు.

మైనంపల్లి డబ్బు మైనాన్ని ఓట్లతో కరిగించండి

మల్కాజిగిరి హైదరాబాద్‌కు గుండెకాయ: మంత్రి హరీశ్‌రావు ● నేరెడ్‌మెట్, మల్కాపూర్‌లో పర్యటన

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌కు మల్కాజిగిరి సెగ్మెంట్ గుండెకాయ వంటిదని, మైనంపల్లి డబ్బు మైనాన్ని ఓట్లతో కరిగించాలని మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. హైదరాబాద్ నేరెడ్‌మెట్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ప్రచార సభలో మంత్రి పాల్గొని మాట్లాడారు. మైనంపల్లి లాగ తాను దిగజారి మాట్లాడలేనన్నారు. బీఆర్ఎస్‌లో మైనంపల్లి గొడవ అందిరికీ తెలిసిందేనని తెలిపారు. హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని ప్రముఖులు ప్రశంసిస్తున్నారని చెప్పారు.

ఓటుతో ప్రజలే మైనంపల్లికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రాజశేఖర్‌రెడ్డి కోరితే మల్కాజిగిరిని తాను దత్తత తీసుకుంటానని చెప్పారు. మర్రి రాజశేఖర్‌రెడ్డి చేతిలో మైనంపల్లి ఓడిపోవడం ఖాయమన్నారు. కాలుష్యం తక్కువున్న నగరంగా హైదరాబాద్‌కు గ్లోబల్ అవార్డులు వస్తున్నాయని చెప్పారు.

అక్కడ అవార్డులు.. ఇక్కడ అసత్య ప్రచారం..

ఢిల్లీలో ప్రధాని మోడీ రాష్ట్రానికి అవార్డులు ఇస్తారని, హైదరాబాద్‌కు వచ్చి అసత్య ప్రచారాలు చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు.



రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంచి నీటి సమస్యను తీర్చామన్నారు. హైదరాబాద్‌లోని మల్లాపూర్‌లో నిర్వహించిన మహిళా సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.

మిషన్ భగీరథకు కేంద్ర ప్రభుత్వం అవార్డుల మీద అవార్డులు ఇచ్చిందని, ప్రధాని మోడీ ఇక్కడికి వచ్చి అబద్దాలు చెప్పారన్నారు. అవార్డులు ఇవ్వడం.. ఇక్కడ అసత్య ప్రచారం చేయడం కేవలం మోడీకే సాధ్యమైందని విమర్శించారు. రాష్ట్ర మిషన్ భగీరథ పథకాన్ని కేంద్రంలో ఉన్న బీజేపీ కాపీ కొట్టిందన్నారు.

కాంగ్రెస్ హయాంలో గల్లీకో పేకాట క్లబ్బులు ఉండేవని తెలిపారు. ఈ పేకాట క్లబ్బుల నుంచి డబ్బులు కాంగ్రెస్ నాయకుల జేబుల్లోకి వెళ్లేవన్నారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే పేకాట క్లబ్బులు వస్తాయన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక పేకాట క్లబ్బులను ఉక్కుపాదంతో తొక్కేశారని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815